

RNI NO:TELTEL/ 2023/89546

సూర్య రేఖ

తెలుగు దినపత్రిక

## విలేకరులు కావలెను

సమాజంలో మీ కోసం.. మీరు ప్రశ్నించాలని అనుకుంటున్నారా.. అన్యాయాలను అక్రమాలను వెలుగులోకి తీసుకురావాలి అనుకుంటున్నారా.. ఇంతే కాకుండా సామాజిక నైపు ణ్యం.. సాంస్కృతిక అవగాహన..మీ ద్వారా కల్పించాలనుకుంటున్నారా.. అయితే అక్షర పంజా విసరడానికి మీ ముందుకు వచ్చింది సూర్య రేఖ తెలుగు దినపత్రికకు మండలాల వారీగా రిపోర్టర్లు కావలెను. ఆసక్తి కలవారు క్రింది నంబరును సంప్రదించగలరు.

సీనియర్లకు ప్రాధాన్యం

సంప్రదించవలసిన నెం : 9397303326

రంగారెడ్డి | సంపుటి : 2 | సంచిక : 379 | పేజీలు : 8 | ఎడిటర్ : ఎం ప్రేమ్‌రాజ్ | శుక్రవారం 28 మార్చి 2025 | వెల : 4/-

# నేను కక్షసాధింపు చర్యలకు పాల్పడలేదు

- నేను కక్ష్య సాదింపు దిగితే... కేసీఆర్ కుటుంబం జైలులో ఉండేది
- నన్ను జైల్లో పెట్టి హింసించినా.. రాజకీయ కక్ష సాధింపులకు పాల్పడలేదు: సీఎం రేవంత్
- 500 ఫైన్ వేసే డ్రోన్ కేసులో నన్ను చర్లపల్లి జైలులో వేశారు.
- నక్సలైట్లు, దేశ ద్రోహులు ఉండే డిటెన్షన్ సెల్‌లో నన్ను వేశారు
- నేను పడుకోకుండా రాత్రి కూడా లైట్లు వేసే వారు.
- 16 రోజులు నిద్రపోకుండా చేశారు
- నా బిడ్డ లగ్గానికి రాకుండా ఢిల్లీ నుంచి అడ్వకేట్లను తీసుకొచ్చారు.
- జైలు నుంచి ఫంక్షన్ హాల్‌కు వచ్చి...మళ్ళీ జైలుకు పోయా.
- నేను ప్రమాణ స్వీకారం చేసిన రోజే... కేసీఆర్ కుటుంబంలో ఏం జరగాలో అది జరిగింది.



హైదరాబాద్

కాంగ్రెస్ ప్రభుత్వం రాజకీయ కక్ష సాధింపులకు పాల్పడుతోందన్న బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు వ్యాఖ్యలకు ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు. తెలంగాణ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల చివరి రోజు.. గురువారం మధ్యాహ్నం సెషన్‌లో తొలుత కేటీఆర్ ప్రసంగించగా.. ఆ ఆరోపణలపై సీఎం రేవంత్ స్పందించారు. రాజకీయ కక్ష సాధింపు ఎవరిది? మీదా? నాదా?.. ఎవరైనా అనుమతి లేకుండా డ్రోన్ ఎగరేస్తే రూ.500 ఫైన్ విధిస్తారు. కానీ, డ్రోన్ ఎగరేశానని బీఆర్ఎస్ హయాంలో నాపై కేసు పెట్టారు. అధికారం అడ్డుపెట్టుకుని ఎంపీగా ఉన్న నన్ను చర్లపల్లి జైల్లో పంపారు. నన్ను జైల్లో ఉంచి చిత్రహింసలకు గురి చేశారు. నక్సలైట్లు, దేశ ద్రోహులు ఉండె డిటెన్షన్ సెల్‌లో పార్లమెంట్ సభ్యుడినైన నన్ను వేశారు. నేను పడుకోకుండా రాత్రిళ్ల లైట్లు వేశారు. జైల్లో 16 రోజులు నిద్రలేని రాత్రులు గడిపా. .. చర్లపల్లి జైలు నుంచి నా బిడ్డ లగ్నపత్రిక రాసుకోవడానికి వెళ్లకుండా అడ్డుకున్నారు. నా బిడ్డ లగ్గానికి రాకుండా ఢిల్లీ నుంచి అడ్వకేట్‌లను - మిగతా3లో



## తెలంగాణ రాష్ట్రం అప్పుల్లో కూరుకుపోయింది

- అప్పులు తీర్చేందుకు తెలంగాణ ప్రభుత్వం మళ్లీ అప్పులు చేయాల్సిన పరిస్థితి
- ప్రభుత్వం పరిస్థితి అప్పుల అప్పారావు, రొటేషన్ చక్రవర్తిలా ఉంది
- అప్పుల పరిస్థితికి మొదటి ముద్దాయి బీఆర్ఎస్, రెండో ముద్దాయి కాంగ్రెస్
- బీజేపీ శాసనసభా పక్ష నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి

హైదరాబాద్

అప్పులు తీర్చేందుకు మళ్లీ అప్పులు చేయాల్సిన పరిస్థితిలో తెలంగాణ ప్రభుత్వం ఉందని బీజేపీ శాసనసభా పక్ష నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి అన్నారు. తెలంగాణ రాష్ట్రం అప్పుల్లో కూరుకుపోయిందని విమర్శించారు. అసెంబ్లీలో ఆయన మాట్లాడుతూ, తెలంగాణ ప్రభుత్వం పరిస్థితి అప్పుల అప్పారావు, - మిగతా3లో

## ఒకరు సహాయ మంత్రి.. ఇంకొకరు నిస్సహాయ మంత్రి



- అసెంబ్లీలో కేటీఆర్ సెటైర్లు
- పురావస్తు శాఖ చరిత్రను తవ్వినట్లు.. గత ప్రభుత్వం, గత ప్రభుత్వము అని తవ్వుతూనే ఉంది
- కేంద్ర బడ్జెట్‌లో రాష్ట్రానికి అన్యాయం జరుగుతుంటే కేంద్రాన్ని ఒక్క మాట కూడా అనడం లేదు
- 'కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ అభివృద్ధి వేగంగా జరిగింది
- బీఆర్ఎస్ హయాంలో తెలంగాణ అన్నీ రంగాల్లో అభివృద్ధిని సాధించింది

హైదరాబాద్

మాకు పార్లమెంట్ ఎన్నికల్లో గుండు సున్నా వచ్చింది నిజమే. కానీ కేంద్రం బడ్జెట్‌లో తెలంగాణకు వచ్చింది గుండు సున్నానే. పురావస్తు శాఖ చరిత్రను తవ్వినట్లు.. గత ప్రభుత్వం, గత ప్రభుత్వము అని తవ్వుతూనే ఉంది. మరి కేంద్ర బడ్జెట్‌లో రాష్ట్రానికి అన్యాయం జరుగుతుంటే కేంద్రాన్ని ఒక్క మాట కూడా అనడం లేదని మాజీ మంత్రి కేటీఆర్ విమర్శించారు. తెలంగాణ అసెంబ్లీలో కేటీఆర్ మాట్లాడారు. 'కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ అభివృద్ధి వేగంగా జరిగింది. బీఆర్ఎస్ హయాంలో తెలంగాణ అన్నీ రంగాల్లో అభివృద్ధిని సాధించింది. కేంద్ర బడ్జెట్‌లో రాష్ట్రానికి రాష్ట్రం పేరు ఎక్కడా - మిగతా3లో



## భారత సాయాన్ని గుర్తుచేసిన మోదీ..

- బంగ్లా తాత్కాలిక అధినేతకు ప్రధాని మోదీ లేఖ..
- యూనస్ మహమ్మద్ బంగ్లాదేశ్ లో అధికారం చేపట్టిన నాటి నుంచి ఆ దేశంలో హిందువులపై హింస
- ఆగస్టు 2024 నుంచి ఫిబ్రవరి 2025 మధ్య బంగ్లాదేశ్‌లో మైనారిటీలుగా ఉన్న హిందువులపై 2,374 కి పైగా హింసాత్మక దాడులు
- మన ద్వైపాక్షిక భాగస్వామ్యానికి పునాది వేసిన మన ఉమ్మడి చరిత్ర, త్యాగాలకు ఈ రోజు నిదర్శనంగా నిలుస్తుంది
- బంగ్లాదేశ్ విముక్తి యుద్ధం స్ఫూర్తి మన సంబంధానికి మార్గదర్శక కాంతిలా కొనసాగుతోంది

## భూముల వేలాన్ని ఆపేయాలి

- భవిష్యత్ తరాల అవసరాల కోసం భూముల వేలాన్ని ఆపేయాలి
- సీఎం రేవంత్ రెడ్డికి కేంద్రమంత్రి కిషన్ రెడ్డి లేఖ..
- పర్యావరణానికి ఉపయోగపడే భూములను ప్రభుత్వ నిర్వహణ, అప్పుల కోసమో వేలం వేయొద్దు
- పర్యావరణాన్ని రక్షించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది
- 'మనం బ్రతకడానికి, మన సోకులకు ప్రభుత్వ భూములు అమ్మొద్దు
- అందుకోసం ఈ 400 ఎకరాల స్థలం ఉపయోగపడుతుంది



ఢిల్లీ

తెలంగాణలో రాజకీయం మరోసారి ఆసక్తికరంగా మారింది. సీఎం రేవంత్ రెడ్డికి కేంద్ర గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి తాజాగా లేఖ రాశారు. ఈ లేఖలో ప్రభుత్వ భూముల అమ్మకం గురించి ముఖ్యంగా ప్రస్తావించారు. రంగారెడ్డి జిల్లాలోని 400 ఎకరాల ప్రభుత్వ భూముల వేలం ప్రక్రియను వెంటనే నిలిపేయాలని డిమాండ్ చేశారు. ఈ క్రమంలో గతంలో రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను కిషన్‌రెడ్డి ప్రస్తావించారు. కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి లేఖలో.. 'ఆర్థిక వనరుల సమీకరణ పేరిట రంగారెడ్డి - మిగతా3లో




## వరల్డ్ నెంబర్ వన్ కుబేరుడిగా మళ్లీ ఎలాన్ మస్క్

- ఎలాన్ మస్క్ నికర సంపద విలువ రూ.35 లక్షల కోట్లు
- టెస్లా షేర్ల పెరుగుదలే ప్రధాన కారణం
- ట్రంప్ మళ్లీ పగ్గాలు చేపట్టాక అమెరికన్ బిలియనీర్ల సంపద వృద్ధి
- మస్క్ నికర విలువ 82% పెరిగి మొత్తం సంపద 420 బిలియన్ డాలర్లకు చేరుకుందని ఒక నివేదిక

# కేసుల ఉచ్చులో మాజీలు

- బీఆర్ఎస్‌లో ఎవరినీ కదిలించినా ఇవే మాటలు
- పార్టీ అగ్రనాయకులైన కేసీఆర్, కేటీఆర్ అరెస్టు తప్పదని కాంగ్రెస్ నేతలతో పాటు ప్రభుత్వంలోని పెద్దలు తరచూ ప్రకటనలు
- ఇప్పటికే ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసులో ఎమ్మెల్సీ కవిత జైలు జీవితాన్ని గడిపి బెయిల్ పై బయటికి వచ్చారు
- ఆ పార్టీకి, ఆ కుటుంబానికి ఎంతో దగ్గరగా ఉన్న నిజామాబాద్ జిల్లాకు చెందిన మాజీ ఎమ్మెల్యేల అరెస్టు, ఆస్తుల జప్తుపై ఇప్పుడు జోరుగా ప్రచారం జరుగుతోంది.



హైదరాబాద్

కేసులు.. బెయిల్‌లు.. కోర్టులు.. పిటీషన్లు.. ఇప్పుడు బీఆర్ఎస్ లో ఎవరినీ కదిలించినా ఇవే మాటలు. పార్టీ అగ్రనాయకులైన కేసీఆర్, కేటీఆర్ అరెస్టు తప్పదని కాంగ్రెస్ నేతలతో పాటు ప్రభుత్వంలోని పెద్దలు తరచూ ప్రకటనలు చేస్తున్నారు. ఇప్పటికే ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసులో ఎమ్మెల్సీ కవిత జైలు జీవితాన్ని గడిపి బెయిల్ పై బయటికి వచ్చారు. ఆ పార్టీకి, ఆ కుటుంబానికి ఎంతో దగ్గరగా ఉన్న నిజామాబాద్ జిల్లాకు చెందిన మాజీ ఎమ్మెల్యేల అరెస్టు, ఆస్తుల జప్తుపై ఇప్పుడు జోరుగా ప్రచారం జరుగుతోంది.సీఎంఆర్ ధాన్యాన్ని దారి మళ్లించి పెద్ద ఎత్తున అవకతవకలకు పాల్పడినట్లు బోధన్ బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే షకీల్‌పై రెవెన్యూ రికవరీ యాక్టు నమోదు అయింది. నేడో రేపో ఆయన ఆస్తులను అటాచ్ చేసుకునే అవకాశం ఉందట. ఇప్పటికే షకీల్ పరారీలో ఉన్నారు. సీఎంఆర్ ధాన్యం పక్కదారి పట్టించారని - మిగతా3లో



## రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ త్వరలోనే మరణిస్తాడు

- ఉక్రెయిన్ అధ్యక్షుడు వొలొదిమిర్ జెలెన్స్కీ సంచలన వ్యాఖ్యలు
- ఆయన మరణంతో రష్యా- ఉక్రెయిన్ యుద్ధం కూడా ముగుస్తుంది
- పుతిన్ తీవ్ర అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నారంటూ గతకొంత కాలంగా ప్రచారం జరుగుతున్న విషయం తెలిసిందే.
- యుద్ధం ఆపేందుకు రష్యాపై ఒత్తిడి తీసుకురావాలని ప్రపంచ దేశాలకు విజ్ఞప్తి

# భార్య అలా బెదిరించినా సరే విడాకులు తీసుకోవచ్చు!

**ముంబై:** విడాకులు తీసుకోవడానికి సంబంధిత చట్టాలు.. అందులోని సెక్షన్లు కారణాలేంటన్నదానిపై స్పష్టత ఇచ్చాయి. అయితే సందర్భం దొరికినప్పుడల్లా ఆ సెక్షన్ల విస్తృత పరిధిపై తమ తీర్పులు.. ఆదేశాల ద్వారా ప్రజలకు అవగాహన కల్పిస్తుంటాయి న్యాయస్థానాలు. ఈ క్రమంలోనే తాజాగా విడాకులకు సంబంధించిన బాంబే హైకోర్టు ఓ సంచలన తీర్పు వెల్లడించింది.

జీవిత భాగస్వామి ఇద్దరిలో ఎవరైనా సరే బలవన్మరణానికి పాల్పడతానని బెదిరించినా.. లేదంటే అలాంటి ప్రయత్నం చేసినా.. అది హింస కిందకే వస్తుందని, హిందూ వివాహ చట్టం, 1955 లోని సెక్షన్ 13(1) ప్రకారం విడాకులు మంజూరు చేయొచ్చని బాంబే హైకోర్టు తీర్పు వెల్లడించింది. తన భార్య ఆత్మహత్య చేసుకుంటానం టోందని.. తనను,తన కుటుంబాన్ని జైలుకు పంపిస్తానని బెదిరిస్తోందని ఓ వ్యక్తి కోర్టును ఆశ్రయించాడు. ఇక ఆమెతో కలిసి కాపురం చేయలేనని.. తనకు విడాకులు మంజూరు చేయాలని ఫ్యామిలీ కోర్టును కోరాడు. అక్కడి అతనికి ఊరట దక్కగా.. ఆ తీర్పును సవాల్ చేస్తూ హైకోర్టును ఆశ్రయిం చింది. ఆమె కేవలం తాను చనిపోయి భర్త కుటుంబాన్ని జైలుకు పంపిస్తానని మాత్రమే బెదిరించడం లేదు.. బలవన్మరణానికి పాల్పడతానని చెబుతోంది కూడా. జీవిత భాగస్వాముల్లో ఎవరైనా ఇలాంటి చర్యలకు పాల్పడితే అది అవతలి వాళ్లను హింసించడమే అవుతుంది. కాబట్టి విడాకులు మంజూరు చేయొచ్చు అని బాంబే హైకోర్టు ఔరంగాబాద్ బెంచ్ న్యాయమూర్తి ఆర్ఎం జోషి తీర్పు వెల్లడించారు. మహారాష్ట్రకు



చెందిన సదరు వ్యక్తికి 2009లో వివాహం జరిగింది. ఆ జంటకు ఓ పాప. అయితే భార్య తరఫు బంధువుల రాకతో తమ కాపురం కుప్పకూలిందని విడాకుల పిటిషన్‌లో పేర్కొన్నాడతను. గర్భంతో ఉన్న భార్య తనను వీడి వెళ్లిపోయిందని.. అప్పటి నుంచి తిరిగి రాలేదు. అయితే కొంతకాలం తర్వాత తప్పుడు కేసులతో ఆమె అతన్ని బెదిరించసాగింది. ఈ క్రమంలోనే సూసైడ్ చేసుకుని.. ఆ నేరాన్ని భర్త కుటుంబంపై నెట్టేస్తానని బెదిరించింది. ఇందుకు సంబంధించిన సాక్ష్యాలు, ఆధారాలను కోర్టుకు సమర్పించిన భర్త చివరకు ఫ్యామిలీ కోర్టు నుంచి కిందటి నెలలో విడాకులు పొందగలిగాడు. భార్య ఆ తీర్పును సవాల్ చేయగా.. బాంబే హైకోర్టు తాజాగా ఆ తీర్పును సమర్థించింది.

## యూట్యూబర్స్, రీల్స్ చేసే వారికి షాకింగ్ న్యూస్.. అక్కడికి నో ఎంట్రీ..



ప్రపంచంలో ఎక్కడా దొరకని సోషల్ మీడియా సరుకు మన భారతదేశంలోనే దొరుకుతుంది. పూసలు అమ్ముకునే వారిని, బిచ్చగత్తెను కూడా సెలెబ్రిటీని చేసే సత్తా మన సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్లకు ఉంది. ఓ సెల్‌ఫోన్ చేతిలో పట్టుకుని.. ఎక్కడ పడితే అక్కడ.. ఎవర్ని పడితే వారిని వీడియోలు తీసేస్తూ ఇన్‌ఫ్లుయెన్సర్లు రచ్చ చేస్తూ ఉన్నారు. వ్యూస్, లైకుల కోసం ఆఖరికి గుళ్లను కూడా వదలటం లేదు. వీడియోలు తీసే నెపంతో పవిత్ర స్థలాల్లో కూడా పిచ్చి పిచ్చి పనులు చేస్తున్నారు. ఈ నేపథ్యంలోనే ప్రముఖ పుణ్యక్షేత్రాలు కేధార్‌నాథ్-బద్రీనాథ్ సంచలన నిర్ణయం తీసుకున్నాయి. సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్లకు గుడి ప్రాంగణంలోకి అనుమతి నిషేధించాయి. మరికొన్ని రోజుల్లో చార్ ధామ్ యాత్ర మొదలవుతుంది. ఏప్రిల్ 3 అక్షయ తృతీయ సందర్భంగా గంగోత్రి, యమునోత్రి గుడి తలుపులు తెరుకుంటాయి. అప్పటినుంచి చార్ ధామ్ యాత్ర మొదలవుతుంది. మే 2వ తేదీన కేధార్‌నాథ్ గుడి తలుపులు తెరుచుకుంటాయి. అనంతరం మే 4వ తేదీన బద్రీనాథ్ గుడి తలుపులు తెరుచుకుంటాయి. ఈ నేపథ్యంలోనే పూర్తి స్థాయి చార్ ధామ్ యాత్ర మొదలవుతుంది. యాత్రకు వచ్చే సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్ల విషయంలో కేధార్‌నాథ్-బద్రీనాథ్ పండ సమాజ్ కఠినంగా వ్యవహరించాలని భావిస్తోంది. గుడి ప్రాంగణంలోకి వారికి అనుమతి నిషేధించింది. ఎవరైనా గుడి ప్రాంగణంలో వీడియోలు తీస్తూ కనిపిస్తే.. దర్శనం అవ్వకుండానే వెనక్కు పంపేస్తామని స్పష్టం చేసింది. ఏప్రిల్ 30 నుంచి సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్లపై నిషేధం ఉంటుంది. ఈ కొత్త రూలుకు సంబంధించి కేధార్‌నాథ్-బద్రీనాథ్ పండ సమాజ్ ప్రభుత్వంతో చర్చించింది. ప్రభుత్వం కూడా సానుకూలంగా స్పందించింది. ఇక, యాత్ర సందర్భంగా భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా ఉండానికి అన్ని ఏర్పాట్లు పెద్ద ఎత్తున జరుగుతున్నాయి. యాత్ర జరిగే మొత్తం 10 కిలోమీటర్ల పరిధిలో పోలీస్ పహారా ఉండనుంది. పోలీసులు బైకులపై తిరుగుతూ భక్తుల యోగక్షేమాలు తెలుసుకుంటారు. అవసరమైన వారికి సాయం చేస్తారు. చార్ ధామ్ యాత్ర కోసం కేవలం ఆరు రోజుల్లో 9 లక్షల మంది భక్తులు ఆన్‌లైన్ ద్వారా రిజిస్ట్రేషన్ చేయించుకున్నారు.

# భారత సాయాన్ని గుర్తుచేసిన మోదీ..

షేక్ హసీనా ప్రభుత్వాన్ని పడగొట్టి తాత్కాలిక ప్రభుత్వాధినేతగా యూనస్ మహమ్మద్ బంగ్లాదేశ్ లో అధికారం చేపట్టిన నాటి నుంచి ఆ దేశంలో హిందువులపై హింస చర్చనీయాంశంగా మారింది. విదేశాంగ మంత్రిత్వ శాఖ అధికారిక నివేదికల ప్రకారం, ఆగస్టు 2024 నుంచి ఫిబ్రవరి 2025 మధ్య బంగ్లాదేశ్‌లో మైనారిటీలుగా ఉన్న హిందువులపై 2,374 కి పైగా హింసాత్మక దాడులు జరిగాయంటేనే పరిస్థితి తీవ్రత ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు. ఈ కారణంగానే చిరకాల మిత్రులైన భారత్, బంగ్లాల మధ్య దూరం పెరుగుతూ వస్తోంది. ఇలాంటి సమయంలో స్నేహ హస్తం అందించేందుకు ఇండియా ఎల్లప్పుడూ సిద్ధమనే సంకేతం పంపిస్తూ బంగ్లాదేశ్ 53వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని భారత ప్రధాని బంగ్లా తాత్కాలిక అధినేతకు లేఖ రాశారు. అందులో ఏముందంటే..






**భారత సాయాన్ని గుర్తుచేసిన మోదీ..**

బంగ్లాదేశ్ 53వ జాతీయ దినోత్సవం జరుపుకున్న సందర్భంగా గురువారం ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆ దేశ తాత్కాలిక ప్రభుత్వాధినేత ముహమ్మద్ యూనస్‌కు లేఖ ద్వారా శుభాకాంక్షలు తెలిపారు. ప్రధానంగా 1971 బంగ్లాదేశ్ విముక్తి యుద్ధం అవిచ్ఛిన్న స్ఫూర్తిని భారతదేశం-బంగ్లాదేశ్ సంబంధాలకు పునాదిగా అభివర్ణించారు. ఆ దేశ స్థాపనలో భారతదేశం పాత్రను బంగ్లాదేశ్‌కు గుర్తు చేశారు. బంగ్లాదేశ్ లో షేక్ ముజిబురాహ్మాన్ వారసత్వాన్ని తుడిచిపెట్టడానికి ప్రయత్నాలు జరుగుతున్న సమయంలో లేఖలో విముక్తి యుద్ధం గురించి ప్రత్యేకంగా ప్రస్తావించారు. ఇంకా ఆ లేఖలో ఏముందంటే, "బంగ్లాదేశ్ జాతీయ దినోత్సవం సందర్భంగా మీకు, బంగ్లాదేశ్ ప్రజలకు నా అభినందనలు తెలియజేస్తున్నాను. మన ద్వైపాక్షిక భాగస్వామ్యానికి పునాది వేసిన మన ఉమ్మడి చరిత్ర, త్యాగాలకు ఈ రోజు నిదర్శనంగా నిలుస్తుంది. బంగ్లాదేశ్ విముక్తి యుద్ధం స్ఫూర్తి మన సంబంధానికి మార్గదర్శక కాంతిలా కొనసాగుతోంది. ఇది బహుళ విధాలుగా వృద్ధి చెంది మన ప్రజలకు స్పష్టమైన ప్రయోజనాలను కలిగించింది. శాంతి, స్థిరత్వం, శ్రేయస్సు కోసం ఉమ్మడి ప్రయోజనాలు, ఆందోళనలు పరస్పరం భాగస్వామ్యంతో ముందుకు తీసుకెళ్లేందుకు మేం కట్టుబడి ఉన్నాం" అని రాశారు.

**ఇండియాతో మైత్రికి బంగ్లా తహతహ..**

షేక్ హసీనా బంగ్లాదేశ్ అధ్యక్ష పదవికి రాజీనామా చేసినప్పటి నుంచి ఆ దేశంలో హిందూ మైనార్టీలపై దాడులు పెరిగాయి. ఈ దాడులను భారత్ ఎప్పటికప్పుడు వ్యతిరేకిస్తూ ఆందోళనలు వ్యక్తంచేస్తుండటంతో ఇరుదేశాల మధ్య ద్వైపాక్షిక సంబంధాలు పలుచబడ్డాయి. అయినప్పటికీ భారత్- బంగ్లా మైత్రిని నిలబెట్టుకునేందుకు ప్రయత్నాలు కొనసాగిస్తూనే ఉన్నాయి. ఇందులో భాగంగానే బంగ్లాదేశ్ విదేశాంగశాఖ సలహాదారు ఏప్రిల్ 3-4 మధ్య థాయ్‌లాండ్‌లో జరగనున్న ఏడు దేశాల 'బే ఆఫ్ బెంగాల్ ఇనీషియేటివ్ ఫర్ మల్టీ సెక్టోరల్ టెక్నికల్ అండ్ ఎకనామిక్ కోఆపరేషన్' (బిమ్‌స్టెక్) సమావేశంలో మోదీతో యూనస్ ద్వైపాక్షిక భేటీ ఏర్పాటుకు ప్రయత్నిస్తున్నట్లు తెలుస్తోంది.

## రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ త్వరలోనే మరణిస్తాడు



**న్యూ ఢిల్లీ :** ఉక్రెయిన్ అధ్యక్షుడు వొలొదిమిర్ జెలెన్‌స్కీ షాకింగ్ కామెంట్స్ చేశారు. రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ త్వరలోనే మరణిస్తాడంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఆయన మరణంతో రష్యా- ఉక్రెయిన్ యుద్ధం కూడా ముగుస్తుందంటూ వ్యాఖ్యానించారు. పారిస్‌లో బుధవారం ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మెక్రాన్‌తో సమావేశం అనంతరం జెలెన్‌స్కీ మీడియాతో మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. 'అతను (పుతిన్‌ను ఉద్దేశిస్తూ) త్వరలో చనిపోతాడు. ఇది నిజం. ఆయన మరణంతో రెండు దేశాల మధ్య యుద్ధం ముగుస్తుంది' అని విలేకరులతో జెలెన్‌స్కీ అన్నారు. పుతిన్ తీవ్ర అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నారంటూ గతకొంత కాలంగా ప్రచారం జరుగుతున్న విషయం తెలిసిందే. ఈ ప్రచారం నేపథ్యంలో జెలెన్ స్కీ ఈ వ్యాఖ్యలు చేయడం గమనార్హం.మరోవైపు ఇరుదేశాల మధ్య శాంతి నెలకొనడం రష్యాకు ఇష్టం లేదని జెలెన్‌స్కీ ఈ సందర్భంగా ఆరోపించారు. యుద్ధం ఆపేందుకు రష్యాపై ఒత్తిడి తీసుకురావాలని ప్రపంచ దేశాలకు ఆయన విజ్ఞప్తి చేశారు. కాగా, అమెరికా ప్రతిపాదించిన పాక్షిక కాల్పుల విరమణకు ఉక్రెయిన్ ఇప్పటికే ఆమోదం తెలిపిన విషయం తెలిసిందే. ఈ విషయంలో రష్యాను ఒప్పించేందుకు అమెరికా ప్రయత్నిస్తోంది. అమెరికా ప్రతినిధులు సౌదీ అరేబియా వేదికగా రష్యాతో చర్చలు జరుపుతున్నారు.

# 'నేను పెళ్లి చేసుకోలేదు.. బతికిపోయా'

## మీరట్ ఘటనపై బాగేశ్వర్ బాబా

**లక్నో:** 'థ్యాంక్ గాడ్. నేను పెళ్లి చేసుకోలేదు. లేదంటే'.. ఉత్తరప్రదేశ్‌లోని మీరట్‌లో మర్చంట్ నేవీ అధికారి సౌరభ్ రాజ్‌పుత్ హత్య కేసుపై బాగేశ్వర్ బాబాగా ప్రచారంలో ఉన్న ధీరేంద్ర కృష్ణ శాస్త్రి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ప్రేమించి పెళ్లాడిన భర్త సౌరభ్ రాజ్‌పుత్‌ను ప్రియుడు సాహిల్ సాయంతో కట్టుకున్న భార్య ముస్కాన్ దారుణంగా హత్య చేసి,ముక్కలు చేసిన ఘటన సంచలనం సృష్టించింది. తమ వివాహేతర సంబంధానికి అడ్డుగా ఉన్నాడనే నెపంతో ప్రియుడితో కలిసి భర్త అడ్డు తొలగించుకుంది. అనంతరం, ప్రియుడి సాయంతో ముస్కాన్ తన భర్త సౌరభ్ రాజ్ మృతదేహాన్ని 15 ముక్కలుగా నరికి శరీర భాగాన్ని బులుగు రంగు ప్లాస్టిక్ డ్రమ్ములో దాచి పెట్టి పైన సిమెంటుతో కప్పిపెట్టారు. దారుణం వెలుగులోకి రావడంతో పోలీసులు నిందితుల్ని కటకటాల్లోకి నెట్టారు. ఈ నేపథ్యంలో సౌరభ్ రాజ్ ఘటనపై ఓ కార్యక్రమంలో పాల్గొన్న ధీరేంద్ర కృష్ణ శాస్త్రి స్పందించారు. ప్రియుడి సాయంతో భర్తను హతమార్చిన ఘటనను ఉదహరించారు. 'ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలి. తల్లి దండ్రులు వారి పిల్లల్ని సరిగ్గా పెంచలేదు. వారి పెంపకంలో లోపాలు కనిపిస్తున్నాయి. అందుకే తల్లిదండ్రులు వారి పిల్లలకు విలువల్ని నేర్పించాలి. ఇందుకోసం శ్రీరామ చరిత్మానస్ బోధనలను పాటించాలని సూచించారు. 'ప్రస్తుతం మనదేశంలో బ్లూ డ్రమ్ బాగా పాపులరైంది. చాలా మంది భర్తలు షాక్‌లో ఉన్నారు. థ్యాంక్ గాడ్.నేను పెళ్లి చేసుకోలేదు' అని నవ్వుతూ ప్రతిస్పందించారు. మీరట్ ఘటన దురదృష్టకరం. క్షీణిస్తున్న కుటుంబ వ్యవస్థ, పాశ్చాత్య సంస్కృతి, వివాహిత స్త్రీ,





పురుషుల వ్యవహారాలు కుటుంబాలను నాశనం చేస్తున్నాయి. అందుకే ఉన్నతవంతమైన కుటుంబాన్ని నిర్మించేందుకు ప్రతి భారతీయుడు శ్రీరామచరిత్మానస్‌ను ఆచరించాలని కోరారు.

## వరల్డ్ నెంబర్ వన్ కుబేరుడిగా మళ్లీ ఎలాన్ మస్క్.



ప్రపంచంలోనే అత్యంత ధనవంతుడిగా ఎలాన్ మస్క్ తిరిగి తన స్థానాన్ని కైవసం చేసుకున్నారు. టెస్లా స్టాక్ విలువ పెరగడంతో ఎలాన్ మస్క్ సంపద 82 శాతం వృద్ధి చెంది 420 బిలియన్ డాలర్లకు (రూ.35 లక్షల కోట్లకు) చేరుకుంది. హురూన్ రిచ్ లిస్ట్ ప్రకారం టెస్లా అధినేత ఎలాన్ మస్క్ ఐదేళ్లలో నాలుగోసారి ప్రపంచ కుబేరుల జాబితాలో అగ్రస్థానాన్ని దక్కించుకున్నారు. టెస్లా, స్పేస్‌ఎక్స్ అధిపతిగా ఉన్న 53 ఏళ్ల మస్క్ నికర విలువ 82% పెరిగి మొత్తం సంపద 420 బిలియన్ డాలర్లకు చేరుకుందని ఒక నివేదికలో పేర్కొంది. టెస్లా షేర్ ధర పెరగడం వల్లనే ఇది సాధ్యమైంది. అమెరికా అధ్యక్షుడిగా డొనాల్డ్ ట్రంప్ ఎన్నికైన తర్వాత అమెరికా బిలియనీర్ల సంపద పెరగడంలో ఆశ్చర్యమేమీ లేదని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ట్రంప్ హయాంలో మార్కెట్ పుంజుకోవడంతో మస్క్ సంపద భారీగా పెరిగింది. దీని ద్వారా చాలామంది అమెరికన్ టెక్నాలజీ దిగ్గజాలు లాభపడ్డారు. వీరిలో పీటర్ థీల్ వంటి సహచరులు కూడా ఉన్నారు. థీల్ ఆర్థిక హోల్డింగ్స్ 67% పెరిగి 14 బిలియన్ డాలర్లకు చేరగా, మస్క్ 400 బిలియన్ డాలర్లకు పైగా వ్యక్తిగత సంపదను కలిగి ఉన్న వ్యక్తిగా రికార్డు సృష్టించారు. ట్రంప్ ఎన్నికల విజయంతో పెట్టుబడిదారుల నమ్మకం పెరగడంతో టెస్లా షేర్ విలువ పెరిగిందని హురూన్ నివేదిక పేర్కొంది. ఇటీవల ఎలాన్ మస్క్ సంపదలో హెచ్చుతగ్గులు చోటు చేసుకున్నాయి. 2025 జనవరి 15, తర్వాత అతని నికర విలువ దాదాపు 100 బిలియన్ డాలర్లు తగ్గింది. టెస్లా మార్కెట్ విలువ 700 బిలియన్ డాలర్లు తగ్గడంతో ఈ నష్టం వాటిల్లింది. చైనా ఎలక్ట్రిక్ వాహన తయారీదారుల నుంచి పెరుగుతున్న పోటీ, మస్క్ రాజకీయ ప్రకటనలపై వినియోగదారుల నుంచి వ్యతిరేకత రావడంతో పెట్టుబడిదారులు ఆందోళన చెందారు. అయినప్పటికీ, మస్క్ ప్రపంచంలోనే అత్యంత ధనవంతుడిగా తన స్థానాన్ని నిలబెట్టుకున్నారు. ఇటీవల కాలంలో ఇతర అమెరికన్ బిలియనీర్లు కూడా భారీగా సంపదను కూడగట్టుకున్నారు. ఫేస్‌బుక్ వ్యవస్థాపకుడు మార్క్ జుకర్‌బర్గ్, అమెజాన్ అధినేత జెఫ్ బెజోస్, ఎన్విడియా సీఈఓ జెన్సెన్ హువాంగ్ కూడా ఒక్కొక్కరు 80 బిలియన్ డాలర్ల కంటే ఎక్కువ సంపదను కూడగట్టుకున్నారు.

## మూడు మార్గాల్లో ఆర్ఆర్‌టీఎస్ సేవలు

**చెన్నై:** రాష్ట్ర బడ్జెట్‌లో ప్రకటించిన విధంగా, గంటకు 160 కి.మీ హైస్పీడ్‌తో పరుగులు తీసే రీజనల్ రాపిడ్ ట్రాన్సిట్ (ఆర్ఆర్‌టీఎస్) మార్గాల అభివృద్ధికి సాధ్యాసాధ్యాలపై నివేదిక సిద్ధం చేసేందుకు చెన్నై మెట్రోరైల్ లిమిటెడ్ (సీఎంఆర్ఎల్) టెండర్లు ఆహ్వానించింది. రాష్ట్ర శాసనసభ సమావేశాల్లో ఈ నెల 14న ఆర్థిక మంత్రి తంగం తెన్నరసు ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో.. విస్తృతమైన పట్టణీకరణ పరిగణలోకి తీసుకొని అతి వేగంతో కూడిన రైలు రవాణా అభివృద్ధి చేసేలా సాధ్యాసాధ్యాలపై అధ్యయనం చేయనున్నట్లు ప్రకటించారు. ఆ ప్రకారం, చెన్నై-దిండివనం-విల్లుపురం, చెన్నై-కాంచీపురం-వేలూరు కోయంబత్తూర్-తిరుప్పూర్-ఈరోడ్-సేలం తదితర మూడు మార్గాల్లో సీఎంఆర్ఎల్ సర్వే చేపట్టనున్నట్లు ప్రకటించారు. ఈ నేపథ్యంలో, ఆర్ఆర్‌టీఎస్ రైలు రవాణా సేవల సాధ్యాసాధ్యాలను



అధ్యయనం చేసి నివేదిక అందించే సంస్థ ఎంపికకు సీఎంఆర్ఎల్ టెండర్లు ఆహ్వానించింది. చెన్నై-చెంగల్పట్టు మీదుగా దిండివనం వరకు 160 కి.మీ వేగంతో ఆర్ఆర్‌టీఎస్ రైలు నడిపేందుకు ప్రణాళికలు సిద్ధం చేశారు. అలాగే, చెన్నై-కాంచీపురం మార్గంగా వేలూరుకు 160 కి.మీ వేగంతో, కోవై నుంచి తిరుప్పూర్, ఈరోడ్ మీదుగా సేలంకు హైస్పీడ్ రైళ్లు నడుపనున్నారు. కాగా, గంటకు అధికంగా 160 కి.మీ వేగంతో వెళ్లేలా ఆర్ఆర్‌టీఎస్ రవాణా ఢిల్లీ-మీరట్ మధ్య అందుబాటులో ఉంది.

# ఒకరు సహాయ మంత్రి.. ఇంకొకరు నిస్సహాయ మంత్రి

-మొదటిపేజీ తరువాయి

వినపడలేదు. అధికారంలోకి ఎవరు వచ్చినా రాష్ట్రాభివృద్ధే మాకు ముఖ్యం.తెలంగాణా పథకాలను కేంద్రం కాపీ కొట్టింది. రాష్ట్రానికి ఎన్నోసార్లు కేంద్రం అన్యాయమే చేసింది. డబుల్ ఇంజిన్ సర్కార్ అంటే ఏంటి? మాకు పార్లమెంట్ ఎన్నికల్లో గుండు సున్నా వచ్చింది నిజమే. కానీ కేంద్రం బడ్జెట్‌లో తెలంగాణకు వచ్చింది గుండు సున్నానే. 2014 నుంచి కేంద్రంతో సఖ్యతతో ఉండి రాష్ట్రానికి నిధులు తెచ్చుకునే ప్రయత్నం చేశాం. ట్యాక్స్ రూపంలో రాష్ట్రం నుంచి కేంద్రానికి వెళ్లే నిధులు ఎక్కువ.. రాష్ట్రానికి వచ్చేది తక్కువ. కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణకు అన్యాయం జరిగింది దానిపై భట్టి విక్రమార్క ఒక్క మాట అనలేదు. 8 ప్లస్ 8 16కావాలి...కానీ తెలంగాణలో గుండు సున్నా అయింది. భారత జాతిని సాధుతున్న రాష్ట్రంలో తెలంగాణ టాప్ ఫైవ్‌లో ఉంది. పురావస్తు శాఖలో చరిత్రను తవ్వినట్లు.. గత ప్రభుత్వము అని తవ్వుతూనే ఉన్నారు. కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణకు అన్యాయం జరిగిందని ఒక్కరూ మాట్లాడలేదు. ఒక్క విభజన హామీ నెరవేర్చలేదు.

### కేంద్ర బడ్జెట్లో తెలంగాణకు అన్యాయం జరిగింది

తెలంగాణ నుంచి ఇద్దరు కేంద్ర మంత్రులు ఉన్నారు...ఒకరేమో సహాయ మంత్రి, ఇంకొకరు నిస్సహాయమంత్రి. హైదరాబాద్ మెట్రో, అదిలాబాద్ వెనుకబడిన ప్రజలకు ఒక్క రూపాయి ఇవ్వలేదు. ధర్మంతో కూడిన రాజకీయాలు చేయాలి తప్ప.. రాజకీయాల్లోకి ధర్మాన్ని లాగొద్దు. దేశం కోసం ధర్మం కోసం అనే వాళ్ళు వేములవాడ, కొండగట్టు, ధర్మపురి, భద్రాచలం ఆలయాలకు ఒక్క రూపాయి ఇవ్వలేదు. మహాకుంభ మేళాకు కేంద్రం 2100 వంద కోట్లు ఇచ్చింది. వన్ ట్రిలియన్ ఎకానమీ 2030 వరకు ఎలా సాధిస్తారో చెప్పాలి. కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వాలు కొటేషన్స్‌కు మాత్రమే పరిమితం అయ్యాయి. గత బడ్జెట్‌లో ఇండ్ల లెక్కలు 6లక్షలు అన్నారు.. ఈ సారి 5లక్షలు అంటున్నారు. కేంద్రంతో సఖ్యత అంటున్నారు..మరి ఏం సాధించారో చెప్పాలి. మా ప్రభుత్వం పోగానే ల్యాండ్ క్యూజర్లు కొన్నారని విమర్శలు చేశారు. అప్పటి ప్రభుత్వం



కొనుగోలు చేసిన కార్లను ఇప్పుడు సీఎం,మంత్రులు వినియోగిస్తున్నారని' అన్నారు.

తొలి సంతకం నేనే చేస్తా.. అవయవదానానికి ముందుకొచ్చిన కేటీఆర్

అసెంబ్లీ సాక్షిగా అవయవదానానికి మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ముందుకొచ్చారు. అవయవదానం బిల్లుపై జరిగిన చర్చ సందర్భంగా సభలో తాను అవయవ దానానికి సిద్ధంగా ఉన్నట్లు ఆయన ప్రకటించారు. మనం లక్షలాది మంది ప్రజలకు ప్రతినిధులం. మనం అందరికీ ఆదర్శంగా నిలవాలి" అంటూ కేటీఆర్ పిలుపునిచ్చారు. మన నియోజకవర్గాల్లో కూడా అవయవదానం అంశంలో చైతన్యం తీసుకురావాలను కేటీఆర్.. ప్రజలందరికీ దీనిపై అవగాహన కల్పించాలని కోరారు. ఈ మేరకు ఆలోచన ఉన్న సభ్యులు ముందుకు వస్తే శాసన సభ ప్రాంగణంలోనే సంతకాల సేకరణ చేపడదామని స్పీకర్‌కు కేటీఆర్ సూచించారు. అందరి కంటే ముందు తానే సంతకం చేస్తానని సభలో కేటీఆర్ ప్రకటించారు. అవయవ దానం అనేది గొప్ప మానవీయ చర్య. ఇది మరింత మందికి జీవితాన్ని ప్రసాదిస్తుందని కేటీఆర్ అన్నారు.

ఎంతో ఉపయోగకరం.. అభినందనలు: హరీష్‌రావు

అవయవదానం బిల్లుపై చర్చ సందర్భంగా మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు మాట్లాడుతూ.. ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ అవయవదానంపై పెట్టిన బిల్లు ఎంతో ఉపయోగకరమని.. అభినందనలు తెలుపుతున్నామన్నారు. నాకున్న సమాచారం మేరకు ఈరోజు వరకు 3724 మంది అవయవదానం కోసం దరఖాస్తు చేసుకొని ఎదురు చూస్తున్నారు. ఈ రోజు పెట్టిన బిల్లు వీరందరికీ ఎంతో ఊరట చెందే విషయం. ఈ బిల్లు ద్వారా గ్రాండ్ పేరెంట్స్, గ్రాండ్ చిల్డ్రన్‌కు అవయవదానం చేసే అవకాశం కలుగుతుంది. అదేవిధంగా స్వాప్ ద్వారా పరస్పరం అవయవ దానం చేసుకునే అవకాశం కలుగుతుంది. అవయవాల మార్పిడి దందా చేసే ముఠాలపై కఠిన చర్యలు తీసుకోవచ్చు" అని ఆయన చెప్పారు.

..ఇప్పటివరకు బ్రెయిన్ డెడ్ అయిన విషయాన్ని న్యూరో ఫిజీషియన్లు మాత్రమే నిర్ధారించే వారు. ఈ బిల్లు ద్వారా డాక్టర్లందరూ నిర్ధారణ చేసే అవకాశం కల్పించారు. దీంతో త్వరగా నిర్ధారణ చేసి, అవయవ దానం చేసే అవకాశం కలుగుతుంది. జీవన్ దాన్ ప్రోగ్రాం విజయవంతంగా జరిగింది. ఉమ్మడి రాష్ట్రంలో 2013లో 189 అవయవ మార్పిడులు మాత్రమే జరిగితే. బీఆర్ఎస్ పాలనలో 2014లో 233, 2015లో 364, 2016లో 563, 2017లో 573, 2018లో 469, 2019లో 257, 2020లో 616, 2021లో 716, 2022లో 729, 2023లో 725 అవయవ మార్పిడులను జరిపాం. దేశంలో అత్యధిక అవయవదానాలు చేస్తున్న రాష్ట్రంగా తెలంగాణను నిలిపాం.

తెలంగాణ రాష్ట్రం అనేక అవార్డులు కూడా పొందింది. ఒకప్పుడు అవయవదానానికి అమెరికా, లండన్ వెళ్లాల్సి వచ్చేది. బీఆర్ఎస్ హయాంలో నిమ్స్, ఉస్మానియా, గాంధీ లాంటి ప్రభుత్వాసుపత్రుల్లో 609 అవయవమార్పిడి చికిత్సలు జరిగాయి. అవయవమార్పిడి ఖరీదైన చికిత్స, పేదోళ్లు చేసుకోలేరు అనుకుంటారు. కానీ, కేసీఆర్ హయాంలో ఆరోగ్యశ్రీ కింద 577 అవయవమార్పిడిలు చేశాం. 20 లక్షల ఖర్చయ్యేవి నయాపైసా ఖర్చు లేకుండా ప్రభుత్వాసుపత్రుల్లో చేశాం. సంవత్సరం పాటు మందులు కూడా ఇచ్చాం. కుటుంబీకులు త్వరగా నిర్ణయం తీసుకుంటే ఎక్కువ మందికి మేలు జరుగుతుంది" అని హరీష్‌రావు వివరించారు.

# భూముల వేలాన్ని ఆపేయాలి

-మొదటిపేజీ తరువాయి

జిల్లా, శేరిలింగంపల్లి మండలం, కంచ గచ్చిబౌలి గ్రామంలోని సర్వే నంబర్ 25(పి)లో ఉన్న 400 ఎకరాల ప్రభుత్వ భూమిని తెలంగాణ రాష్ట్ర పారిశ్రామిక మౌలికసదుపాయాల సంస్థ ద్వారా వేలం వేయాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నట్లు తెలిసింది. గతంలో మీరు పీసీసీ అధ్యక్షుడిగా ఉన్నప్పుడు భవిష్యత్తు తరాలను, ప్రజా ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వ భూముల అమ్మకానికి వ్యతిరేకంగా మాట్లాడారు. 'మనం బ్రతకడానికి, మన సోకులకు ప్రభుత్వ భూములు అమ్మొద్దు, ఒకవేళ ప్రభుత్వ భూములను అమ్మితే భవిష్యత్తులో ప్రజల అవసరం కోసం ఏదైనా నిర్మించాలన్నా, ప్రభుత్వ ఆసుపత్రులు కానీ, విద్యాలయాలు కానీ, చివరకు చచ్చిపోతే స్మశానాలకు కూడా భూమి లేని పరిస్థితి ఉంటుంది' అని గతంలో మీరు మాట్లాడిన మాటలను ఈ సందర్భంగా ఒకసారి గుర్తు చేస్తున్నాను. నేడు మీరు వేలం వేయాలని నిర్ణయం తీసుకున్న ఈ 400 ఎకరాల ప్రభుత్వ భూమికి ఆనుకుని జీవవైవిధ్యానికి నెలవైన అనేక వృక్షజాలం, జంతుజాలం, సరస్సులు ఉన్నాయి. ఇందులో 734 వృక్ష జాతులు, 220 పక్షి జాతులతో పాటు నెమళ్లు, వలస పక్షులు, మచ్చల జింకలు, నాలుగు కొమ్ముల జింకలు, అడవి పందులు, కొండ చిలువలు, భారతీయ నక్షత్ర తాబేళ్లు వంటి వైవిధ్య భరితమైన జీవజాతులు, మష్రూమ్ రాక్ తో పాటు సహజసిద్ధంగా ఏర్పడి ఎంతో ఆకర్షణీయంగా ఉండే రాళ్ల అమరికలెన్నో ఉన్నాయని అనేకమంది ప్రముఖులు తెలియజేస్తున్నారు. మీరు వేలం వేయాలని నిర్ణయం తీసుకున్న ఈ 400 ఎకరాల ప్రభుత్వ భూమి అటవీశాఖ పరిధిలోకి రానప్పటికీ చుట్టూ పచ్చని చెట్లతో, వైవిధ్యమైన జీవజాతులతో కూడిన ఈ భూమి నగరానికి ఊపిరులూదే ఒక ఆక్సిజన్ వనరుగా ఉంది. అలాంటి ఈ భూమిని కాంక్రీట్ నిర్మాణాలతో నింపేస్తే, భూమిలో నీటివనరులు తగ్గిపోయి, ఆయా జీవజాతులకు నష్టం జరిగి, పర్యావరణానికి, నగరానికి పెద్దఎత్తున ముప్పు చేకూరే అవకాశం ఉంది. పర్యావరణానికి మీరు చేయబోయే ఈ నష్టం తిరిగి పూడ్చలేనిది. ముఖ్యంగా ఈ భూమి పరిధిలో ఉన్న భారతీయ నక్షత్ర తాబేళ్లకు, వాటి ఆవాసాలకు ముప్పు



పొంచి ఉండటం ఆందోళనకరం. వన్యప్రాణుల సంరక్షణ చట్టం, 1972 లోని షెడ్యూల్ IV కింద భారతీయ నక్షత్ర తాబేళ్లు సంరక్షించవలసిన జీవజాతుల కిందకు వస్తాయి. ఈ చట్టం కింద ఆయా జీవజాతుల సంరక్షణతోపాటు, వాటి ఆవాసాలను కూడా సంరక్షించాలి. ఈ నక్షత్ర తాబేళ్లు 2016 నుంచి IUCN (ఇంటర్నేషనల్ యూనియన్ ఫర్ కన్జర్వేషన్ ఆఫ్ నేచర్) లో దుర్బలమైన జాబితాలో చేర్చబడి ఉన్నాయి. అంటే, ఇది అంతరించిపోతున్న వాటి జీవజాతిని సూచిస్తుంది. అంతేకాకుండా ఈ నక్షత్ర తాబేళ్లు 2019 నుంచి అంతర్జాతీయ వాణిజ్యంలో అంతరించిపోతున్న వృక్ష, జంతుజాలం – కన్వెన్షన్ ఆన్ ఇంటర్నేషనల్ ట్రేడ్ ఇన్ ఎన్‌డేంజర్డ్ స్పీసిస్ ఆఫ్ వైల్డ్ ఫ్లోరా అండ్ ఫానా) కన్వెన్షన్ యొక్క అపెండిక్స్-I లో కూడా చేర్చబడి ఉన్నాయి. అంటే ఆయా జీవజాతులకు అంతర్జాతీయ వాణిజ్యం నుంచి అత్యున్నత స్థాయిలో రక్షణ కూడా కల్పించబడి ఉంది. కాబట్టి, వన్యప్రాణుల సంరక్షణ చట్టం, 1972 నిబంధనల ప్రకారం ఇప్పుడు మీరు వేలం వేయాలని నిర్ణయం తీసుకున్న 400 ఎకరాల భూమిని, దానిని ఆనుకుని ఉన్న 800 ఎకరాల భూమిని కలిపి జాతీయ ఉద్యానవనంగా ప్రకటించే అవకాశాన్ని కూడా ప్రభుత్వం పరిశీలించాలి. నగరంలో ఒకప్పుడు అడవులను, కొండలను తలపించే జూబ్లీహిల్స్, బంజారాహిల్స్, హైటెక్ సిటీ వంటి ప్రాంతాలు పట్టణీకరణ కారణంగా ఒక కాంక్రీట్ అడవిలాగా మారిపోయి సహజసిద్ధమైన వాటి స్వరూపాన్ని కోల్పోయాయి. ఆయా ప్రాంతాలలో ఎక్కడా ఒక చెట్టును, పుట్టను, కొండను వదలకుండా మొత్తం కాంక్రీట్ నిర్మాణాలతో నింపేశారు. ఇవి చాలవన్నట్లు ఆర్థిక వనరుల పేరిట ఇప్పుడు పర్యావరణ వైవిధ్యంలో భాగమైన భూములను కూడా కాంక్రీట్ అడవులుగా మార్చడం స్థానికంగా నివసిస్తున్న ప్రజలు, ఆ భూమికి పక్కనే హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో చదువుకున్న విద్యార్థులు, పర్యావరణ ప్రేమికులు ఇలా ఎవరికీ కూడా ఆమోదయోగ్యం కాదు. ఇప్పటికే రాష్ట్ర రాజధాని హైదరాబాద్ నగరంలో పచ్చదనం పూర్తిగా తగ్గిపోతోంది, ఖాళీ స్థలాలు అనేక కారణాలతో కనుమరుగవుతున్నాయి. నగరంలో ఆట స్థలాలు, వాకింగ్ ట్రాక్‌లు, పార్కులు, పర్యావరణ స్థలాలు అన్యాక్రాంతమవుతున్నాయి. భవిష్యత్తు తరాల కోసం కొంతైనా ఈ స్థలాలను రక్షించవలసిన బాధ్యత మనందరిపైన ఉన్నది. కావున, ప్రభుత్వ భూముల అమ్మకంపై గతంలో మీరు వ్యక్తం చేసిన అభిప్రాయాలకు కట్టుబడి ఉంటారని, సహజసిద్ధంగా ఏర్పడిన కొండలతో సహా పర్యావరణ, జీవ వైవిధ్యానికి ఎలాంటి నష్టం చేకూర్చకుండా సంరక్షిస్తారని, ఈ 400 ఎకరాల ప్రభుత్వ భూముల వేలం ప్రక్రియను వెంటనే నిలుపుదల చేయాలని కోరుతున్నాను" అంటూ చెప్పుకొచ్చారు.

### కోల్ రంగంలో ఎన్నో సంస్కరణలు: కిషన్‌రెడ్డి

12వ కమర్షియల్ బొగ్గు గనుల వేలాన్ని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి ఈరోజు ఢిల్లీలో ప్రారంభించారు. ఇటీవలే బిలియన్ టన్ ఉత్పత్తి మైలు రాయిని కోల్ మినిస్ట్రీ చేరుకుందని తెలిపారు. ప్రపంచంలో కోల్ ఉత్పత్తిలో ఇండియా ముందుందని అన్నారు. కోల్ ఉత్పత్తి గ్రోత్ రేట్ పెరిగిందని వివరించారు. కోల్ రంగంలో ఎన్నో సంస్కరణలను మోదీ ప్రభుత్వం తీసుకువచ్చిందని చెప్పారు. దేశంలో కావాల్సిన విద్యుత్ తయారీకి కోల్ ఉత్పత్తి కీలకమని అన్నారు. కోల్ గనుల వేలం పారదర్శకంగా జరుగుతోందని చెప్పారు. 11వ కోల్‌మైన్స్ కమర్షియల్ వేలంలో అత్యధిక ఆదాయం వచ్చిందని కిషన్‌రెడ్డి పేర్కొన్నారు.

# కల్లలవుతున్న డాలర్ డ్రీమ్స్...

హైదరాబాద్ : కల్లలవుతున్న డాలర్ డ్రీమ్స్.. ఏ క్షణాన్నయినా ఏ కార్డయినా.. రద్దయ్యే ప్రమాదం..! ఎఫ్1 వీసాదారుల కష్టాలు ఇలా ఉంటే.. ఉద్యోగం చేస్తూ ఈబీ1 వీసాలు తీసుకుని స్థిరపడ్డ తెలుగోళ్ల పరిస్థితి మరింత ఆగమ్యగోచరం. అమెరికాలో జారీ అయ్యే హెచ్1బీ వీసాల్లో 78 శాతం మనోళ్లవే. తర్వాత గ్రీన్‌కార్డు తెచ్చుకోడానికి దీన్ని ప్రధాన ఆధారంగా వాడుకుంటారు. ప్రస్తుతం 3 లక్షల 20 వేల మంది భారతీయులు హెచ్1బీ వీసాతో అమెరికాలో ఉంటున్నారు. కానీ.. ట్రంప్ సెకండ్ టర్మ్ స్ట్రాటజీ వీళ్లకూడా సినిమా కష్టాలు స్టార్టయ్యాయి. ఉద్యోగాలకు భద్రతన్నదే కరువైపోయింది.ఇమ్మిగ్రేషన్ చట్టాలు కఠినతరం, ఊడుతున్న ఉద్యోగాలు, అక్రమ వలసదారుల ఏరివేత, ప్రత్యేక విమానాల్లో పంపివేత, అమెరికా సరిహద్దు గోడ దూకుతూ భారతీయుడి మృతి..! అగ్రరాజ్యంలో మనోళ్ల సినిమా కష్టాలపై ఇలా వరుసబెట్టి వస్తున్న వార్తలకు పరాకాష్ట ఏంటంటే.. అమెరికాలో అప్పుల బాధ తట్టుకోలేక, మానసిక ఒత్తిడి భరించలేక గుడివాడ విద్యార్థి ఆత్మహత్య. మనోళ్ల డాలర్ డ్రీమ్స్ బద్దలైపోతున్నాయనడానికి ఇంతకంటే లైవ్ ఎగ్జాంపుల్ ఇంకేం కావాలి? టౌన్ పక్కకెళ్లొద్దురా.. డౌనైపోతావురా అని నెత్తీనోరూ బాదుకున్నా ఎవ్వరి చెవికీ ఎక్కలేదు. ఏ బంగారు సామి విన్న పాపాన పోలేదు. మెరికాలో డొనాల్డ్ ట్రంప్ 2.0 పాలనలో దూకుడు, స్పీడ్‌తో ప్రపంచ దేశాలతోపాటు అమెరికన్లు కూడా ఇబ్బంది పడుతున్నారు. ఖర్చు తగ్గింపు పేరుతో అమెరికన్లను, మేక్ అమెరికా గ్రేట్ ఎగైన్ పేరుతో విదేశీయులను ఇబ్బంది పెడుతున్నారు. అక్రమ వలసదారులను దేశం దాటిస్తున్నారు. ఇమ్మిగ్రేషన్ నిబంధనలు కఠినతరం చేశారు. ఇక ఇప్పుడు వీసాల్లో కోత పెడుతున్నారు. తాజాగా విదేశాల్లో ఉన్నత విద్య అభ్యసించాలనే కల చాలామంది విద్యార్థుల సొంతం. అందులోనూ అమెరికా వంటి అగ్రరాజ్యంలో చదువుకోవాలని ఆశపడేవారు ఎక్కువ. ఏటా ప్రపంచవ్యాప్తంగా లక్షలాది మంది విద్యార్థులు ఈ లక్ష్యంతో అమెరికా బాట పడుతుంటారు. అయితే, గత కొంతకాలంగా అమెరికా ప్రభుత్వం విద్యార్థి వీసాలు (ఎఫ్1)పై కఠిన వైఖరి అవలంబిస్తూ వీసా జారీల సంఖ్యను గణనీయంగా తగ్గిస్తోంది. 2023?24 ఆర్థిక సంవత్సరంలో ఏకంగా 41% వీసా దరఖాస్తులు తిరస్కరణకు గురయ్యాయి, ఇది గత దశాబ్దంలో పోలిస్తే దాదాపు రెట్టింపు.అమెరికా విదేశాంగ శాఖ గణాంకాల ప్రకారం, 2023?24లో 6.79 లక్షల ఈ?1 వీసా దరఖాస్తులు వచ్చాయి. వీటిలో 2.79 లక్షలు (41%) తిరస్కరించబడ్డాయి. 2022?23లో 6.99 లక్షల దరఖాస్తుల్లో 2.53 లక్షలు (36%) ఆమోదం పొందలేదు. దీనికి భిన్నంగా, 2013?14లో 7.69 లక్షల దరఖాస్తుల్లో 1.73 లక్షలు (23%) మాత్రమే తిరస్కరణకు గురయ్యాయి. ఈ గణాంకాలు వీసా తిరస్కరణ రేటు గత పదేళ్లలో రెట్టింపు కంటే ఎక్కువగా పెరిగిందని స్పష్టం చేస్తున్నాయి.భారతీయ విద్యార్థుల విషయంలోనూ పరిస్థితి ఆందోళనకరంగా మారింది. 2024 తొలి 9 నెలల్లో ఈ?1 వీసాల జారీ 38% తగ్గినట్లు గణాంకాలు చెబుతున్నాయి. జనవరి నుంచి సెప్టెంబరు వరకు కేవలం 64 వేల మందికి వీసాలు మంజూరయ్యాయి, అంతకుముందు ఏడాది ఇదే కాలంలో ఈ సంఖ్య 1.03 లక్షలుగా ఉంది. కొవిడ్ తర్వాత భారతీయ విద్యార్థులకు వీసాలు ఇంతగా తగ్గడం ఇదే మొదటిసారి.

## నేను కక్షసాధింపు చర్యలకు పాల్పడలేదు

-మొదటిపేజీ తరువాయి

తీసుకొచ్చారు. చర్లపల్లి జైలు నుంచి ఫంక్షన్ హాల్ కు వచ్చి.. మళ్ళీ జైలుకు పోయా. నా కుటుంబ సభ్యులను అసభ్యంగా తిట్టినా భరించా. సొంతపార్టీ ఆఫీసులో బూతులు తీయించి రికార్డు చేయించినా చెంపలు వాయించే శక్తి ఉన్నా నేను సంయమనం పాటించా. దేవుడు అన్ని చూస్తుంటాడంటూ సహనంతో ఎదురు చూశా. అంతేకాని.. బీఆర్ఎస్ హయాంలో నన్ను జైల్లో చిత్రహింసలకు గురిచేశారు

కేసీఆర్ కుటుంబంపై ఏనాడూ.. ఎలాంటి రాజకీయ కక్ష చర్యలకు పాల్పడలేదు. వారిని జైలుకు పంపుతానన్న హామీని కూడా నెరవేర్చలేదు. నేను పంతం స్వీకారం చేసిన రోజే.. కేసీఆర్ కుటుంబంలో ఏం జరగాలో అది జరిగింది. నా మీద కక్ష చూపిన వారిని ఆ దేవుడే ఆసుపత్రిపాలు చేశాడు. నేను నిజంగానే కక్ష సాధింపు చర్యలకు పాల్పడి ఉంటే ఇవాళ కేటీఆర్ అసెంబ్లీలో కూర్చొని ఇలా మాట్లాడేవారు కాదు. ప్రజలు రాష్ట్ర అభివృద్ధి కోసం నాకు అధికారం ఇచ్చారు. కక్షలు తీర్చుకోవడానికి కాదు. ఎవరివి కక్ష సాధింపు చర్యలో తెలంగాణ సమాజం ఇదంతా గమనిస్తోంది" అని సీఎం రేవంత్ అన్నారు.

## తెలంగాణ రాష్ట్రం అప్పుల్లో కూరుకుపోయింది

-మొదటిపేజీ తరువాయి

రొటేషన్ చక్రవర్తిలా ఉందని ఎద్దేవా చేశారు. తెలంగాణ అప్పుల పరిస్థితికి మొదటి ముద్దాయి బీఆర్ఎస్ అయితే, రెండో ముద్దాయి కాంగ్రెస్ అన్నారు. లోక్ సభ నియోజకవర్గాల పునర్విభజనపై రాహుల్ గాంధీ తన వైఖరి చెప్పాలని డిమాండ్ చేశారు. పదిహేను నెలల్లోనే కాంగ్రెస్ ప్రభుత్వం రూ. 1.63 లక్షల కోట్లు అప్పులు చేసిందని అన్నారు. అప్పులు చేయడంలో మాత్రమే తెలంగాణ రైజింగ్ కనిపిస్తోందని విమర్శించారు. గత బీఆర్ఎస్ చేసిన లక్షల కోట్ల విధ్వంసం వల్ల రాష్ట్రం అప్పుల కుప్పగా మారిందని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం కూడా గత బీఆర్ఎస్ దారిలోనే నడవడం బాధాకరమని అన్నారు. తెలంగాణ రాష్ట్రానికి కేంద్రం నిధులు ఇవ్వలేదంటూ అవాస్తవాలు మాట్లాడవద్దని సూచించారు. బీఆర్ఎస్ కాంగ్రెస్ కూటమిలో చేరడానికి ప్రయత్నాలు చేస్తోందని ఆరోపించారు. కుటుంబ పార్టీలు మాత్రమే బీజేపీని వ్యతిరేకిస్తున్నాయని ఆరోపించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ఆర్థిక విధ్వంసంపై కాంగ్రెస్ ఏం చర్యలు తీసుకుంటుందో చెప్పాలని నిలదీశారు. గత ప్రభుత్వం 11 శాతానికి తెచ్చిన అప్పులను రీకన్‌స్ట్రక్షన్ చేస్తున్నారో లేదో చెప్పాలని ప్రశ్నించారు. కాళేశ్వరం, మిషన్ భగీరథ, మిషన్ కాకతీయ ప్రాజెక్టుల్లో జరిగిన అవినీతిపై ఏం చర్యలు తీసుకున్నారని ప్రశ్నించారు.

## పడకేసిన రియల్ ఎస్టేట్

హైదరాబాద్ : మనదేశంలో స్థిరాస్తి వ్యాపారంలో ముంబై, ఢిల్లీ, బెంగళూరు, నాగ్ పూర్, లక్నో వంటి నగరాలు ముందు వరుసలో ఉంటాయి. ఈ ప్రాంతాలలో భారీగా స్థిరాస్తి వ్యాపారం జరుగుతూ ఉంటుంది. దేశం మొత్తంలో ఇక్కడే ఎక్కువగా రియల్ ఎస్టేట్ వ్యాపారం జోరుగా ఉంటుంది. అయితే ఈ నగరాలలో ముంబై తరహాలో హైదరాబాదులో రియల్ ఎస్టేట్ వ్యాపారం సాగుతూ ఉంటుంది. ఔటర్ రింగ్ రోడ్డు నిర్మించడం.. హైదరాబాదులో బహుళ జాతి కంపెనీలు ఏర్పాటు కావడంతో రియల్ ఎస్టేట్ గత కొన్ని సంవత్సరాలుగా అంచనాలకు మించి ఎదుగుతోంది. ఇదే సమయంలో వర్షాలు వచ్చినప్పుడు హైదరాబాద్ నగరంలో అనేక కాలనీలు నీట మునిగిపోతున్నాయి. రోడ్లు మొత్తం జలమయం అవుతున్నాయి. భూములకు ధర విపరీతంగా పెరగడంతో హైదరాబాద్ నగరంలో ఉన్న చెరువులు మొత్తం కబ్జాకు గురయ్యాయి. నాలాలు నామరూపాలను కోల్పోయాయి. దీంతో హైదరాబాద్ నగరంలో వర్షాలు వస్తే చాలు కాలనీలకు కాలనీలు నీట మునిగిపోతున్నాయి. అయితే ఈ పరిస్థితిని నివారించేందుకు రాష్ట్ర ప్రభుత్వం హైడ్రా అనే వ్యవస్థను తెరపైకి తీసుకువచ్చింది. అంతేకాదు ఒకప్పుడు స్వచ్ఛమైన నీటితో పారిన మూసీ నదిని ప్రక్షాళన చేయాలని భావించింది. దీనికి భారీగా నిధులు కేటాయించింది. హైడ్రా ఆక్రమణకు గురైన చెరువులను సంరక్షించే బాధ్యతను భుజాలకు ఎత్తుకుంది. ఇందులో కొన్ని ఆరోపణలు వినిపించినప్పటికీ.. హైడ్రా ఏమాత్రం వెనకడుగు వేయడం లేదు. చెరువుల్లో అక్రమంగా నిర్మించిన నిర్మాణాలను నేలమట్టం చేస్తోంది. కొన్ని విషయాలలో హైడ్రా వ్యవహరిస్తున్న తీరు ఆరోపణలకు కారణమవుతున్నప్పటికీ.. ప్రభుత్వం ఏమాత్రం వెనకడుగు వేయడం లేదు. హైడ్రాకు ఇంకా మరిన్ని అధికారాలు కట్టబెట్టే ప్రయత్నం చేస్తోంది.హైడ్రా వల్ల హైదరాబాద్ మహానగరంలో రియల్ ఎస్టేట్ కుప్పకూలిందని.. ఇప్పట్లో పుంజుకునే అవకాశం లేదని విపక్షాలు ఆరోపిస్తున్నాయి. ఇప్పటిదాకా ఇలాంటి ఆరోపణలు భారత రాష్ట్ర సమితి, భారతీయ జనతా పార్టీ మాత్రమే చేశాయి. అయితే తొలిసారిగా ఎంఐఎం కూడా ఈ పల్లవి అందుకుంది. ఎంఐఎం ఎమ్మెల్యే అసదుద్దీన్ ఓవైసీ శాసనసభ వేదికగా ప్రభుత్వంపై ఆరోపణలు చేశారు. " హైడ్రా అనే వ్యవస్థను తెరపైకి తీసుకొచ్చారు. దీనివల్ల ఆక్రమణలు తొలగించొచ్చు మాట ఏమిటో గాని.. హైదరాబాద్ లోని రియల్ ఎస్టేట్ మొత్తం కుప్పకూలిపోయింది. ఇప్పట్లో తిరిగి లేచే అవకాశం లేదు. మూసి ప్రక్షాళనను విషయాన్ని తెరపైకి తీసుకొచ్చారు. దానిని ఎప్పుడు బాగు చేస్తారో తెలియదు. హైదరాబాద్ నగరంలో ఒకప్పుడు రియల్ ఎస్టేట్ వ్యాపారం జోరుగా ఉండేది. ఇప్పుడు మాత్రం పూర్తిగా తగ్గిపోయింది. దీనికి ప్రధాన కారణం ప్రభుత్వం తీసుకొచ్చిన హైడ్రానే. పరిస్థితి ఇలానే కొనసాగితే తెలంగాణ రాష్ట్రానికి ఆదాయం పూర్తిగా తగ్గుతుంది. అప్పుడు పథకాలకు.. ఇతర వాటికి డబ్బులు ఎక్కడి నుంచి తెస్తారో ప్రభుత్వానికే తెలియాలని" అసదుద్దీన్ ఓవైసీ వ్యాఖ్యానించారు. అయితే అసదుద్దీన్ చేసిన వ్యాఖ్యలను భారత రాష్ట్ర సమితి సోషల్ మీడియా విభాగం తెగ ప్రచారం చేస్తోంది. అయితే అసదుద్దీన్ కుటుంబ సభ్యులు నిర్వహిస్తున్న ఫాతిమా కాలేజీని చెరువులో నిర్మించారని.. దానిని పడగొట్టేందుకు హైడ్రా ప్రయత్నిస్తుందని.. ఇలాంటి ఆరోపణలు చేస్తున్నారని కాంగ్రెస్ నాయకులు మండిపడుతున్నారు. అయితే ఈ విద్యా సంవత్సరం వరకే ఫాతిమా కాలేజీకి అనుమతి ఇవ్వడం.. తదుపరి విద్యా సంవత్సరంలో దానిని పడగొడతారని తెలుస్తోంది.ఐ హైదరాబాద్ రియల్ ఎస్టేట్ మొత్తం పడిపోయింది.. మార్కెట్ ఏం లేదు మార్కెట్ ఖతం కావడానికి కారణమైన హైడ్రాకు, మూసీ ప్రక్షాళనకు కృతజ్ఞతలు అక్బరుద్దీన్ ఒవైసీ

## కేసుల ఉచ్చులో మాజీలు

-మొదటిపేజీ తరువాయి



2024 ఫిబ్రవరి లో ఆయనపై కొడగి పోలీస్ స్టేషన్ లో క్రిమినల్ కేసు నమోదైంది. ఆ కేసు విచారణ జరగకముందే షకీల్ దుబాయికి చెక్కేశారు. ఆ తరువాత అతడి కొడుకు రాహీల్‌పై బంజారాహిల్స్ పోలీస్ స్టేషన్ లో హిట్ అండ్ రన్ కేసు నమోదు కాగా, కేసును తారుమారు చేసేందుకు యత్నించారని ఆరోపణలు వెల్లువెత్తాయి. ఆ కేసు విచారణ జరుగుతుండగానే రాహీల్ కూడా గల్ఫ్ పరారయ్యాడు.ఉమ్మడి ప్రాతినిధ్యం వహించిన మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు ఆశన్నగారి జీవన్ రెడ్డి జైలుకు వెళ్లకతప్పదనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. రంగారెడ్డి జిల్లా ఈర్లపల్లిలో 20 ఎకరాల భూ ఆక్రమణకు సంబంధించిన కేసులో జీవన్ రెడ్డి తల్లి రాజుబాయి, భార్య రజితకు హై కోర్టు ముందస్తు బెయిల్ మంజూరు చేయగా, జీవన్ రెడ్డి బెయిల్ పిటిషన్ ను కొట్టివేసింది. అసెంబ్లీ ఎన్నికలకు ముందే దామోదర్ రెడ్డి అనే వ్యక్తి తన భూమిని జీవన్ రెడ్డి ఆక్రమించారని కేసు పెట్టారు. తాను నిర్మించిన ఫంక్షన్ హాలును కూల్చివేశారని, తనను ఆయుధాలతో బెదిరించారని పోలీసులకు ఫిర్యాదు చేశారు. ప్రభుత్వం మారిన తరువాత ఆర్మూర్‌లో జీవన్‌రెడ్డికి చెందిన జీవన్ మాల్‌ను సైతం అధికారులు సీజ్ చేశారు. భారీ మొత్తంలో బకాయిలు పడి, చెల్లించడం లేదని విద్యుత్ తదితర శాఖల అధికారులు చర్యలకు ఉపక్రమించారు.ప్రజా ప్రతినిధులుగా పనిచేసిన బీఆర్ఎస్ నేతలు అక్రమ దందాలకు పాల్పడటం తీవ్ర విమర్శల పాలవుతోంది. గత ప్రభుత్వ హయాంలో ఏం చేసినా నడుస్తుందిలే అనుకున్న కొందరు నాయకులు వ్యవహరించారు. ఉన్న పదవి కోల్పోయి పార్టీ అధికారం కోల్పోయే సరికి మాజీ ఎమ్మెల్యేల బాధితులు న్యాయం చేయాలంటూ పోలీస్ స్టేషన్ మెట్లు ఎక్కుతున్నారు. వారి వల్ల ఆపద ఉందని తమ కంప్లైంట్లో పేర్కొంటున్నారు. దాంతో గులాబీ నేతలకు వరుసగా కేసుల చట్రం బిగుస్తోందిప్పుడు.

## సంపాదకీయం

# ఇంతకూ ఆ కరెన్సీ ఎక్కడ?

దేశంలో అవినీతి సర్వాంతర్యామి అని, ఏ వ్యవస్థా అందుకు అతీతం కాదని గ్రహించినవారిని సైతం దిగ్భ్రాంతిపరిచేలా ఢిల్లీ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ యశ్వంత్ వర్మ నివాసంలో జరిగిన అగ్ని ప్రమాదం ఉదంతం రకరకాల మలుపులు తిరుగుతోంది. ఆ ఘటనలో భారీ మొత్తంలో కాలిన కరెన్సీ నోట్ల కట్టలున్న సంచులు బయటపడ్డాయని గుప్పుమంది. సుప్రీంకోర్టు వెబ్‌సైట్‌లో సైతం అందుకు సంబంధించిన వీడియో ఉంది. కానీ నోట్ల కట్టల సంగతి అబద్ధమని, కుట్రపూరితమని అంటున్నారు న్యాయమూర్తి. పైగా తానుంటున్న నివాసానికి విడిగా, అందరూ వచ్చిపోగలిగేలా ఉండే ఆ స్టోర్ రూమ్‌కు తాళం కూడా ఉండదని, అలాంటిచోట అంత డబ్బు ఎవరైనా దాస్తారా అన్నది ఆయన ప్రశ్న. కానీ, సామాన్యుల్లో తలెత్తుతున్న ప్రశ్నలు ఇంకా చాలా ఉన్నాయి. ఆయ నొక్కరే కాదు... బాధ్యతాయుత స్థానాల్లోవున్న చాలామంది సంజాయిషీ ఇవ్వకతప్పని ప్రశ్నలవి. ఈ నెల 14 అర్ధరాత్రి అగ్నిప్రమాదం జరిగితే 21వ తేదీన మీడియా బయటపెట్టేవరకూ అధికారికంగా ఎందుకు వెల్లడించలేదు? న్యాయవ్యవస్థ, పోలీస్, అగ్నిమాపక విభాగాలు మౌనంగా ఎందుకు ఉండిపోయాయి? న్యాయమూర్తిపై అంతర్గత విచారణ నిర్వహిస్తున్నామని ఈ ఉదంతం వెల్లడైన వెంటనే సుప్రీంకోర్టు తెలిపింది. కానీ ఆయన విధులకు దూరంగా వుంటారని ఆ మర్నాడు ప్రకటించింది. బదిలీ చేశామని తాజాగా చెబుతోంది. మంచిదే. కానీ ఘటన తర్వాత వారంపాటు ఆయన విధులు ఎలా నిర్వర్తించగలిగారు? స్టోర్‌రూమ్‌కు తాళం లేదని జస్టిస్ వర్మ చెబుతున్నారు. ఘటన సంగతి తెలిశాక తానిచ్చిన ఆదేశాలతో అక్కడికెళ్లిన హైకోర్టు రిజిస్ట్రార్ సైతం ఆ మాటే అన్నారని ఢిల్లీ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డీకే ఉపాధ్యాయ అంటున్నారు. మరి తాళంవున్న గదిలోనే మంటలు రేగాయని పోలీసులు ఎలా చెబుతున్నారు? అసలు అగ్నిమాపక విభాగం తనకున్న నిబంధనల మేరకు నిర్వహించాల్సిన పంచనామా పూర్తిచేసిందా? అక్కడ గుర్తించదగిన లేదా సగం కాలిన సరుకు గురించిన వివరాలు నమోదు చేసిందా? ఇద్దరు సాక్షులతో ఆ పంచ నామాపై సంతకం చేయించిందా? మంటలు ఆర్పిన సందర్భంలో తమకు నోట్ల కట్టలున్న సంచు లేమీ కనబడలేదని ఢిల్లీ అగ్నిమాపక విభాగం చీఫ్ అతుల్ గార్గ్ శనివారం చెప్పారు. అలాంటి ప్రకటనేమీ తానీయలేదని ఆ మర్నాడు ఖండించారు. మళ్లీ గొంతు సవరించుకుని కరెన్సీ నోట్లు దొరకలేదని ఇప్పుడంటున్నారు. సుప్రీంకోర్టు వెబ్‌సైట్‌లో పెట్టిన వీడియోలో కాలిపోయిన, సగంకాలిన నోట్లు స్పష్టంగా కనబడుతున్నాయి. కానీ ఆశ్చర్యకరంగా ఇప్పుడా నోట్లు మాయమ య్యాయి. పోలీస్ కమిషనర్ సైతం తన ప్రెస్‌నోట్‌లో పనికిరాని స్టేషనరీ సామాను కాలిపోయిందని తెలియజేశారు తప్ప కరెన్సీ నోట్ల సంగతి ప్రస్తావించలేదు. 14వ తేదీ రాత్రి జరిగిన ప్రమాదంలో కాలిబూడిదైన సామానంతా ఆ మర్నాడు ఉదయం అక్కడి నుంచి తొలగించారు. ఈ పనంతా చేసిందెవరన్న ప్రశ్నకు సమాధానం లేదు. న్యాయమూర్తితోపాటు అగ్నిమాపక విభాగం, పోలీసులు కరెన్సీ లేదని చెబుతుండగా, ఆ నివాసానికి సమీపంలోనే పారిశుద్ధ్య సిబ్బందికి ఒకటి రెండు కాలిన నోట్లు కంటబడ్డాయి. అంటే... ఇందులో నిగూఢంగా ఏదో జరుగుతున్నట్టే కదా! ఈ ఉదంతంలో పారదర్శకంగా వ్యవహరించటానికి సర్వోన్నత న్యాయస్థానం ప్రయత్నించటం అసాధారణమైంది, అభినందించదగ్గది కూడా. మంటల్లో బుగ్గి అయిన కరెన్సీ నోట్ల వీడియోనూ, ఢిల్లీ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి ఇచ్చిన ప్రాథమిక నివేదికనూ తన వెబ్ సైట్‌లో ఉంచింది. గతంలో న్యాయమూర్తులపై అవినీతి ఆరోపణలు వచ్చిన సందర్భాలున్నా ఎన్నడూ ఇలా జరగ లేదు. అంతేగాక పంజాబ్, హరియాణా హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ శీల్ నాగూ, హిమా చల్ హైకోర్టు చీఫ్ జస్టిస్ సంధావాలియా, కర్ణాటక హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ అనూ శివరామ న్‌లతో ఈ వ్యవహారంపై విచారణకు సుప్రీంకోర్టు ఒక కమిటీని కూడా ఏర్పాటుచేసింది. అయితే అంతమాత్రాన అంతా సక్రమంగా సాగుతోందని భావించనక్కరలేదు. కాలిబుగ్గయిన కరెన్సీ నోట్ల సంచులు మాయమవటం, ఎవరూ నోట్ల సంగతి ధ్రువీకరించకపోవటం సందేహాలకు తావిస్తోంది. రాజ్యానికి సంబంధించిన మూడు ప్రధాన అంగాల్లో ఒక్క న్యాయవ్యవస్థకు మాత్రమే ఆ మూడింటి పరిధులనూ నిర్ణయించగల గొప్ప అధికారాన్ని రాజ్యాంగం ఇచ్చింది. కానీ ఆ బరువు బాధ్యతలకు తగ్గట్టుగా న్యాయవ్యవస్థ జవాబుదారీతనంతో ఉంటున్నదా? గత అనుభవాలు గమనిస్తే లేదన్న సమాధానమే వస్తుంది. కొలీజియం వ్యవస్థను మార్చాలని నిశ్చయించుకుని ఎన్డీయే సర్కారు బిల్లు తెచ్చినప్పుడు పార్లమెంటులో అనేకులు న్యాయవ్యవస్థ తీరుతెన్నులపై తీవ్ర విమర్శలు చేశారు. ఒకరిద్దరు న్యాయమూర్తులపై అభిశంసన వరకూ వెళ్లింది. కానీ విధాన సంబంధమైన సంక్లిష్టత వల్ల అవి వీగిపోయాయి. కొందరు రాజీనామా చేశారు. మరికొందరిపై చేసిన దర్యాప్తు అతీగతీ లేదు. న్యాయాన్యాయాలను విశ్లేషించి తీర్పులివ్వాల్సిన స్థానంలో ఉన్నందువల్ల న్యాయమూర్తులకు పటిష్ఠమైన రక్షణ కవచం ఉండాల్సిందే. దురుద్దేశంతో, కుయుక్తులతో వారిపై నీలాపనిందలు వేసే ధోరణులను అడ్డుకోవాల్సిందే. కానీ అది అవినీతి మకిలి అంటినవారికి ఆలంబన కారాదు. ఈ రెండింటి మధ్యా సమతౌల్యం సాధించటానికి ఇంతవరకూ ఎలాంటి ప్రయ త్నమూ జరగకపోవటమే సమస్యకు మూలం. ఇప్పుడున్న కొలీజియం బదులు మరొకటి వస్తే అంతా మారిపోతుందనుకోవటానికి లేదు. స్వయంప్రక్షాళనకు నడుంబిగించి జవాబుదారీతనం పెంపొందించే పకడ్బందీ యంత్రాంగాన్ని ఏర్పాటు చేయనంతవరకూ ఈ పరిస్థితి మారదు.

# తెలంగాణ వైతాళికుడు సురవరం ప్రతాపరెడ్డి



తెలంగాణా ప్రాంతంలో నైజాం నిరంకుశ పాలనలో, తెలుగు వారి అణచివేతను వ్యతిరేకిస్తూ సురవరం ప్రతాపరెడ్డి ప్రజల్ని చైతన్యవంతుల్ని చేసేందుకు, తెలుగు భాషా సంస్కృతుల వికాసానికి, నలేని కృషి చేశారు. నాడు నిజాం పలనలో ఉర్దూ రాజభాషగా చెలామణి అవుతుండేది. తెలుగు పాఠశాలలు, పాఠకులు చాలా తక్కువగా ఉండేవారు. తెలుగు వారు కూడా తెలుగు మాట్లాడితే అవహేళనకు గురయ్యేవారు. తెలంగీ-బేడంగీ: నిజాం రాజ్యంలో మహబూబ్ అలీఖాను వరకు ఫారసీ రాజకీయ భాషగా ఉండేది. ఆరవ నిజాం ఉర్దూను రాజకీయ భాష చేశారు. మొగలులు ఏర్పరచిన భారతీయ భాష ఉర్దూ. మొగల్ సైన్యంలో అనేక ప్రాంతాల వారు ఉండేవారు. వారికి సంధాన భాషగా ఏర్పడింది. ఉర్దూభాష "ఉర్దూ"కు అర్థం "సైన్యం" ఉర్దూ సైన్యంకోసం ఏర్పడిన భాష. అయినా దాని సౌలభ్యంతో అది ప్రజల భాష అయింది. ఉర్దూ సుమారు ఉత్తర భారతంలో మాట్లాడే భాష. కొంత ఫారసీ కలిసి ఉంటుంది. ఉర్దూకు లిపి లేదు. ఫారసీ లిపిని స్వీకరించారు. అది ఎడమ నుండి కుడికి సాగుతుంది. చివరి నిజాం మీర్ ఉస్మానలీ ఖాన్ ఉర్దూ భాషను మతానికి అంటకట్టి, ఆ మతపు ఆయుధంలో ఒక జాతి సంస్కృతిని సొంతం అవమానించడానికి, కాలరాయడానికి, సమాప్త చేయడానికి ప్రయత్నించాడు. ఒక జాతి వేష భాషలను అణగదొక్క డానికి కంకణం కట్టుకున్న కర్కోటకుడు, చరిత్రలో ఉసామన్ తప్ప మరొకడు కనిపించడు. నాడు ప్రజల ఉద్యమం నిజాం నవాబు నియంతృత్వానికి, నిరంకుశత్వానికి, రాక్షసత్వానికి వ్యతిరేకంగానే కానీ, ఏ మతానికి, ఏ భాషకు వ్యతిరేకంగా కాదు. మర్ ఉస్మానలీఖాను 1911లో గద్దె ఎక్కాడు. అప్పటి నుంచీ ఒక పథకం ప్రకారం తెలుగును తుడిచి పెట్టడానికి ఉర్దూ బావుటాను కరవాలంగా ఉపయోగించాడు. అంతకు ముందు ఉండిన ప్రభుత్వాలు సైతం తెలుగును గుర్తించలేదు. ప్రోత్సహించలేదు. కాని ఒక పథకం ప్రకారం తుడిచి పెట్టడానికి ప్రయత్నించలేదు. ఉస్మాన్ రాజకీయ చతురుడు. అతడు తన భద్రత కోసం ఒక భాషను, ఒక మతాన్ని పోషించాడు. 1918లో ఉస్మాన్, ఉస్మానియా యూనివర్సిటిని ప్రారంభించాడు. ఉస్మానియాలో ఉర్దూ బోధనా భాషను చేశాడు. ఇది ఉర్దూ ఉద్ధరణ కోసం కాక తెలుగును ఇతర దేశీయ భాషలను రూపు మాపటానికి పన్నిన కుట్ర. ఈ కుట్రను బయలుపరిచి, జాతీయోద్యమ నాయకులకు వాస్తవ విషయం తెలియపరచ గల ప్రజా ఉద్యమం నిజాం రాజ్యంలో లేదు. అందు వలన రవీంద్ర కవీంద్రుడు ఉస్మాన్ విశ్వ విద్యాలయ స్థాపనలో ప్రశంసిస్తూ నిజాంకు లేఖ వ్రాశారు. మహాత్ముని వంటివారు ప్రశంసించుకున్న స్వంత కారణాల వల్ల నిరసించలేకపోయారు. నిజాం తన ప్రజలను నమ్మలేదు. అన్ని విషయాలను ఉర్దూలోనికి అనువదించడానికి లక్నో నుంచి విద్వాంసులను కవులను వందల కుటుంబాలను రప్పించాడు. హైదరాబాదులో లక్నో ముస్లిముల వీధులు వెలిశాయి. అతి కొద్ది కాలంలోనే మెడిసిన్, ఇంజనీరింగ్ సహితంగా సబ్జెక్టులు అన్నీ ఉర్దూలో అనువాదం కావడం పాఠ్య పుస్తకాలు సిద్ధం కావడం వల్ల బోధన ప్రారంభం చేయగలిగారు. ఉస్మానియాలో నామ మాత్రంగా తెలుగు శాఖను ఏర్పాటు చేశారు. దానికి తొలి ఆచార్యులు, ఏ దేశమేగినా ఎందుకాలిడినా, గేయ రచయిత, ప్రఖ్యాత భావకవి రాయప్రోలు సుబ్బారావు నిజాం కొలువులో రాయప్రోలు వారు షేర్వాణీ ధరించి కొలువుకు వెళ్ళేవారు. తెలుగును ధ్వంసం చేయ పూనుకున్న నిజాం కొలువులో దేశభక్తి గేయ కవి రాయప్రోలు! ఇది వింతయే కాని ఇది వాస్తవం. రాయప్రోలు నిజాంను ప్రశంసిస్తూ రచించిన జాడలు లేవు. బ్రిటీషాంధ్రం నుంచి నిజాం కొలువులో చేరిన కురుగంటి సీతారామయ్య "ఆదర్శ ప్రభువు" అనే గ్రంథం రచించి, ప్రభువు వారి మన్ననలు పొందారు. ఈ పుస్తకాన్ని రాయప్రోలు పీఠిక వ్రాశారు. ఇటువంటి గ్రంథాల ప్రచురణకు ఆంధ్ర సాహిత్య పరిషత్తును స్థాపించారు. ఈ పుస్తకం తెనాలిలో అచ్చయింది. ఆ రోజుల్లో తెలుగు వారి తరపున నిజాంను పొగడడానికి రప్పించిన ముగ్గురికి రా.కా.సి. అని పేరు పెట్టారు. స్థానిక తెలుగు, రాయప్రోలు, కాసింఖాను సీతారామ భట్టాచార్య, శ్రీరంగం శ్రీనివాసరావు గారు కూడా కొంతకాలం నిజాం కొలువు చేశారని చెప్పుకుంటారు. ఉస్మానియాలో తెలుగు శాఖ ఉన్న మాట నిజాం ఆనాటి నిజాం ప్రశంసలకే కాని తెలుగును ప్రోత్సహించడానికి కాదని ప్రజలకు తెలుసు. అదీగాక తెలుగు శాఖలో చేరే వారిపై ప్రభుత్వ దృష్టి ఉండేది.

"తెలంగీ-బేఢంగీ", "తెలుగు వికారభాష" అనే నినాదం ప్రభుత్వ ప్రోత్సాహంతో ప్రచారంలోకి వచ్చింది. అందువల్ల విద్యార్థులు తెలుగులో చేరడానికి జంకేవారు. అదీగాక బి.ఏ. వరకు ఉర్దూలో మాత్రం చదివిన వారికి తెలుగు ఎలా వంటపడుతుంది? తెలుగు ప్రభుత్వం గుర్తించని భాష. అందులోని డిగ్రీ పొంది ప్రయోజనం శూన్యం. ఇన్ని అవరోధాలను అధిరోహించి వరంగల్ ఇండ్ల మడికొండకు చెందిన పల్లా దుర్గయ్య సాత్వికులు, విద్వత్ కవి. మను చరిత్రను పరిశోధించి డాక్టరేట్‌ను పొందారు. "గంగిరెద్దు" వంటి ఖండకావ్యాలు రచించారు. ఉస్మానియా నుంచి తెలుగు ప్రొఫెసర్‌గా పదవీ విరమణ చేసి దివంగతులైనారు. నిజాంలో రాజభాష ఉర్దూ. ఇక్కడి శాసనాలు ఉర్దూ. ఆఫీసుల్లో వ్యవహార భాష ఉర్దూ. కోర్టు భాష ఉర్దూ. జరీదా అనగా గెజిటెడ్ భాష ఉర్దూ. నాణేల మీద భాష ఉర్దూ. దుకాణాలు, వగైరా బోర్డులన్నీ ఉర్దూ. నిజాం శాంతం ఉర్దూమయం. ఎవరైనా తెలుగు మాట్లాడినట్లు వినిపిస్తే "తెలంగీ-బేఢంగి" అని వెక్కిరింపు. నాటి స్థితికి దవళ శ్రీనివాసరావు గారి ఆవేదన జీవన యానం 61వ పేజీలో డాక్టర్ దాశరథి రంగాచార్య నిజాం పాఠశాల విద్యలో ఉర్దూను బోధనా భాష చేశాడు. ఉర్దూ మాతృభాష అయిన ఒక మతస్తులను ప్రోత్సహిస్తున్నట్లు నటించాడు. ఉన్నత విద్యలో ఉర్దూ ప్రధాన భాష చేశాడు. తెలుగు మూడో తరగతిలో మొదలవుతుంది. 7వ తరగతి వరకు సాగుతుంది. 8వ తరగతి నుంచి తెలుగు ఆప్షనల్ (ఐశ్చికృం) చాలా ఎక్కువ మంది తెలుగు తీసుకునే వారు. ఎందుకంటే మెట్రిక్ తరువాత తెలుగు ఉండదు. నిజాం రాజ్యంలో చదువు వచ్చిన వారి సంఖ్య వెయ్యికి 82మంది. అందులో ముసల్‌మానుల్లో 59, హిందువుల్లో 23. నిజాంలోని విద్యా విధానమే విద్యకు వ్యతిరేకం. పాఠశాలలు, కళాశాలలు అన్నీ సర్కారువే. అవి ఏర్పరచడానికి ప్రమాణాలు ప్రతీ సూచీకు ఒక ఇంటర్మీడియెట్ కాలేజీ, రాజ్యంలో నాలుగు అంటే రాజ్యం మొత్తంలో నాలుగే ఇంటర్ కాలేజీలు. ప్రతి జిల్లాకు ఒక పౌఖాన్వా అంటే హైస్కూల్, ప్రతి తాలూకాకు వస్తాన్వా, తహతన్వా అంటే మిడిల్ స్కూల్, గ్రామ ప్రాముఖ్యతను బటిట తహతన్వా అంటే వీధి బడులను ఫర్మాను ద్వారా నిషేదించడు. అందువల్ల పంతుల్లు తమ ఇల్లలోనే తెలుగు చదువు చెప్పే వారు. ఇది విద్యా విషయకంగా రాజకీయ పరిస్థితి. ఇలాంటి సందర్భాలలో తెలుగు భాష ప్రచారానికి గాను, తెలంగాణ ప్రాంతాల్లో పాఠశాలల ఏర్పాటుకు ప్రజలను జాగృతం చేయడానికి వీలుగా సురవరం గోల్కొండ పత్రికను స్థాపించారు. గోల్కొండ పత్రిక స్థాపనలో రాజబహదూర్ వెంకటరామారెడ్డి సహాయం సురవరం తీసుకున్నారు. గోల్కొండ పత్రికలో తన సంపాదకీయాలు, ప్రత్యేక వ్యాసాలు రాసి తెలుగు భాషా అభిమానులైన తెలుగు వారందరినీ చైతన్య వంతులను చేయడానికి పూనుకున్నారు. ఆయన నైజాం నిరంకుశ పాలనను విమర్శిస్తూ నిర్భయంగా ఎన్నో వ్యాసాలు రాశారు. ఆనాటి జమీందార్లు, దేశముఖ్‌లు ప్రజలను ఎలా పీడిస్తున్నారు తదితర విషయాలు గోల్కొండ పత్రికలో నిక్కచ్చిగా వ్యాసాలు రాశారు. నైజాం ప్రభుత్వ నిరంకుశ, ప్రజా వ్యతిరేక ఉద్యమాలను ఎదుర్కోవడానికి గోల్కొండ పత్రికను ఒక ఆయుధంలా సురవరం ఉపయోగించారు. అంతేకాదు ప్రతీ గ్రామంలో గ్రంథాలయాల ఏర్పాటు ద్వారా ప్రజలను మరింత చైతన్య వంతులను చేయవచ్చని భావించి, ప్రతి గ్రామంలో గ్రంథాలయం ఏర్పాటుకై గ్రంథాలయోద్యమానికి శ్రీకారం చుట్టారు. గ్రంథాలయాలు, పాఠశాలల ఏర్పాటులో నైజం ప్రభుత్వం నుండి ఎన్నో అవరోధాలు, అడ్డంకులు ఎదుర్కోవాల్సి వచ్చిన లెక్క చేయక గ్రంథాలయాల ఏర్పాటును ఒక ఉద్యమంగా ఆయనను కొనసాగించారు. గ్రంథాలయాల ఏర్పాటుతో ప్రజా విప్లవం ఊపందుకోగలదన్న భావంతో నైజాం సర్కార్ కొత్తగా గ్రంథాలయాల ఏర్పాటును నిషేదించింది. అంతే కాదు తెలుగు వారు సభలు, సమావేశాల ఏర్పాటు కూడా ముందుగా అనుమతి లేకుండా చేపట్టరాదని ఉత్తర్వులు జారీ చేసింది. 1942 మే 26న తెలంగాణ ప్రాంతంలో ఆంధ్ర మహాసభల వ్యాప్తికి గ్రంథాలయ మహాసభలు ఆలంపూర్, సూర్యపేట, జనగాం తదితర ప్రాంతాల్లో సురవరం ఘనంగా ఏర్పాటు చేశారు. గ్రంథాలయోద్యమంపై ఆయన పుస్తక రచన కూడా చేశారు. తెలంగాణ రచయితల సంఘం లక్ష్మణరాయ పరిశోధన మండలి వంటి పలు సంస్థలు స్థాపించడంలో ఆయన పాత్ర ముఖ్యమైనది. బ్రిటీష్ ఆంధ్రులు నిజాం ఆంధ్రులను తమ సోదరులని కాని, తమతో సములని కాని గుర్తించలేదు. బ్రిటీష్ ఆంధ్ర నాయకులెవరు తెలంగాణ ప్రజలను పట్టించుకోలేదు. "తెలంగాణాలో కూడా కవులున్నారా?" అని ప్రశ్నించినాడు ఒక కవి శేఖరుడు. సువరం దానిని చాలెంజ్‌గా తీసుకున్నారు. 354మంది తెలంగాణ కవుల కవితలను కూర్చి గోల్కొండ కవుల సంచిక ప్రచురించారు. నైజాం పాలనలో అనగారి పోయిన తెలుగు వారి ఘనత, గొప్పతనాన్ని చాటిచెప్పిన బహుముఖ ప్రజ్ఞాశాలి, సాహితీవేత్త, గోల్కొండ పత్రిక సంపాదకుడు సురవరం. హైదరాబాద్ రాష్ట్రం ఏర్పాటు అనంతరం, రాష్ట్ర శాసన సభలో సభ్యుడిగా ఐదు సంవత్సరాలు పనిచేశారు. సురవరం ప్రతాపరెడ్డి ఆ మహనీయుని అడుగు జాడలలో నడుచుకుంటూ ఆయన ఆశ యాలను అమలు చేయడానికి పునరంకితం కావడమే ఆయనకు అందించే ఘనమైన నివాళి. (తెలంగాణ వైతాళికుడు సురవరం ప్రతాపరెడ్డి 125వ జయంతి (మార్చి 28) ఉత్సవాల సందర్భంగా)

**కొలనుపాక కుమారస్వామి**
**సెల్:9963720669, వరంగల్.**

# ఎగుమతుల నేలచూపులు



ప్రధానిగా దేశ పగ్గాలు చేపట్టిన తర్వాత కొన్నాళ్ల పాటు 'మేకిన్ ఇండియా' అంటూ మో దీ పదేపదే వల్లె వేశారు. దిగుమతులు తగ్గించుకొని స్వదేశీ సరుకుల తయారీని పెంచడం ఈ నినా దం లేదా పథక పరమోద్దేశం. తద్వారా దిగుమతులు తగ్గించి ఎగుమతులను పెంచడం లక్ష్యంగా దీన్ని తెరమీదికి తీసుకువచ్చారు. పారిశ్రామికతకు ప్రతీకల్లాంటి పండ్ల చక్రాలతో కూడి న సింహం బొమ్మ దీనికి చిహ్నంగా వాడుకున్నారు. అంటే, ఇండియా ప్రపంచంలో మృగరాజులా రెచ్చిపోతుందనుకోవాలన్న మాట. కా నీ, ఇప్పుడు ఆ సింహం పెద్దగా ఎక్కడా కనిపించడం లేదు. ఇక ఎగుమతుల్లో భారత్ పైపైకి దూసుకుపోవడం మాట దేవుడెరుగు, నానాటికీ తీసికట్టు అవుతుండటం మనం ఇప్పుడు చూస్తున్నాం. ప్రపంచ ఎగుమతుల్లో స్వాతం త్ర్యం వచ్చేనాటికి మన దేశం వాటా 2.2 శాతమైతే ఇప్పుడది 1.6 శాతానికి పడిపోయింది. ఇది యాభై ఏండ్ల కనిష్ఠం కావడం అనేది మో దీ ప్రభుత్వ పనితీరుకు అద్దం పడుతున్నది. స్థూలంగా చూస్తే ఇదివరకటి మన్మోహన్‌సింగ్ ప్రభుత్వ హయాంలో ఎగుమతుల్లో సాధించిన వృద్ధి ఎంతో నయంగా ఉండటం గమనార్హం. మేకిన్ ఇండియా ఊరించినట్టుగా ఇండియా ప్రపంచంలో తనదైన ప్రత్యేక మార్కెట్‌ను కల్పించుకోవడంలో ఘోరంగా విఫలం కావడమే అందుకు కారణం. పెట్టుబడుల గమ్యం గా తన స్థానాన్ని కూడా భారత్ నిలబెట్టుకోలేకపోయింది. విదేశీ పెట్టుబడులు అడ్డూ అదు పూ అనేది లేకుండా ఎగిరిపోతుం డటంతో డాలర్‌ను తట్టుకోలేక రూపాయి రోజురోజుకూ చిక్కిశల్యమై పోతున్నది. రూపాయికి పూర్వవైభవం తెస్తానని ప్రధాని మోదీ ఘనంగా ప్రకటించారు. కానీ, ఇప్పుడది చరిత్రలో ఎన్నడూ దిగజారనంత లోతులకు పడిపోతున్నది. ఉత్పాదకతతో అనుసంధానించిన ప్రోత్సాహకాల పథకం (పీఎల్‌ఐ) కేంద్ర ప్రభుత్వ పారిశ్రామికరంగ వైఫల్యాలకు మరో ఉదాహరణగా నిలుస్తుంది. ఉత్పాదకతను జీడీపీలో 25 శాతం పెంచేందుకు 2020-21లో ఆడంబరంగా ప్రారంభిం చిన పథకం సాధించింది శూన్యం. జీడీపీలో ఉత్పాదకత వృద్ధి ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్నట్టుగా 15-17 శాతంగా ఉండిపోయింది. ఈ పథకానికి కేటాయించిన నిధుల్లో 8 శాతం మాత్రమే వినియోగించుకోవడం కేంద్రం చేతగానితనం తప్ప మరొకటి కాదు. దీంతో ప్రభుత్వం ఈ పథకాన్ని గుట్టుచప్పుడు కాకుండా అటకెక్కిస్తున్న సూచనలు కనిపిస్తున్నా యి. అదే చైనా, వియెత్నాంలు జీడీపీలో ఉత్పాదకత వృద్ధి వరుసగా 26 శాతం, 24 శాతం సాధించినట్టు ప్రపంచ బ్యాంకు లెక్కలు తెలియజేస్తున్నాయి. ఇలా వరుస వైఫల్యాల నేపథ్యంలో మోదీ ప్రభుత్వం ఉత్పాదకతను పెంచుకునేందుకు చేస్తున్న అరకొర ప్రయత్నాలకు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ రూపంలో గండం వచ్చిపడింది. పోటా పోటీ టారిఫ్‌లతో ప్రపంచ వాణిజ్య యుద్ధానికి అమెరికా శంఖం పూరించడంతో ఇండియా పరిస్థితి మరింత బలహీనపడింది. ట్రంప్ బెదిరింపులకు తలొగ్గి మోదీ అమెరికా ఉత్పత్తులపై సుంకాలు తగ్గించుకునేందుకు కసరత్తు చేస్తున్నట్టు వార్తలు వస్తున్నాయి. ఇదే జరిగితే భారత ఎగుమతులపై మరింతగా ప్రభావం పడుతుంది. ఇలా ఉత్పాదన, ఎగుమతుల్లో భారత్ ఘోర వైఫల్యాలను చవిచూస్తుంటే మోదీ సర్కారు మాత్రం 'మేకిన్ ఇండియా' విజయవంతమైనట్టు మేకపోతు గాంభీర్యం ప్రదర్శిస్తున్నది. విపక్షాల విమర్శలకు ఎగవేత తరహాలో సమాధానాలిస్తున్నది. వాస్తవ పరిస్థితి మాత్రం మరోలా ఉన్నది. ప్రభుత్వం ఇప్పటికైనా మేలుకొని దిద్దుబాటు చర్యలు చేపట్టకపోతే పారిశ్రామిక ప్రగతి, తద్వారా ఎగుమతుల వృద్ధి తీవ్రంగా దెబ్బతింటాయని చెప్పక తప్పదు.

# నకిలీ పత్తి విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు





**లైసెన్సు కలిగిన మందుల షాపులోనే విత్తనాలు కొనాలి..**
**సీఐ అఫ్జలుద్దీన్**

**బెల్లంపల్లి,మార్చి 27 (సూర్యరేఖ)** నెన్నెల మండల కేంద్రంలో బెల్లంపల్లి రూరల్ సిఐ అఫ్జలుద్దీన్ వ్యవసాయ అధికారులు,రెవెన్యూ అధికారులు నెన్నెల ఎస్ఐ ప్రసాద్,నెన్నెల పోలీస్ సిబ్బంది అందరూ కలిసి మండల రైతులకు నకిలీ పత్తి విత్తనాలు వాడకం వలన జరిగే అనర్ధాలు గురించి అవగాహన కల్పించారు. నకిలీ పత్తి విత్తనాలు కొన్న అమ్మిన చట్ట పరమైన చర్యలు తీసుకుంటామని రైతులకు సూచించారు. అనంతరం నెన్నెల రైతులందతో కలిసి ఒక ర్యాలీ కూడా నిర్వహించడం జరిగింది.నకిలీ విత్తనాలు వాడిన నేలలు నాణ్యతను కోల్పోతాయని,తద్వారా రైతులకు నష్టం కలుగుతుందని,విత్తనాలు కొనేటప్పుడు జాగ్రత్త పరిశీలించి,లైసెన్సులు ఉన్న షాపులలోనే కొనాలని,కొన్న రసీదు తమ వద్ద భద్రపరచుకోవాలని ఈ సందర్భంగా సిఐ తెలిపారు, ఈ కార్యక్రమంలో నెన్నెల ఎస్సై,పోలీస్ సిబ్బంది, రైతులు,కాంగ్రెస్ నాయకులు,బి,హరీష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## బెల్లంపల్లి ఆటో డ్రైవర్ల సమస్యలను పరిష్కరించాలి..

**ఆటో యూనియన్ నాయకుడు కట్ట రామ్ కుమార్**



**బెల్లంపల్లి,మార్చి 27(సూర్యరేఖ)** గతంలో బెల్లంపల్లి కోర్టు న్యాయమూర్తి, ఆటో డ్రైవర్ల సమస్యలను ప్రత్యేకంగా అడిగి తెలుసుకున్నారు.ఆటో డ్రైవర్ల సమస్యల పరిష్కారం కోసం మున్సిపల్ అధికారులు,పోలీస్ అధికారులను కూడా పిలిపించారు.ట్రాఫిక్ సమస్యలు పరిష్కారం అయ్యాయి కానీ, మున్సిపల్ అధికారుల లోపం వల్ల ఆటో డ్రైవర్ల సమస్యలు మాత్రం పరిష్కారం చేయలేకపోయారు.ఆటో డ్రైవర్లు అంటే మున్సిపల్ అధికారులకు కూడా చిన్న చూపు,న్యాయమూర్తి చెప్పిన సమస్యలు ఆటో డ్రైవర్లకు పరిష్కారం చేయడంలో మున్సిపల్ కమిషనర్, విఫలమయ్యారు. కావున ఇప్పటికైనా ఆటో డ్రైవర్ల పై మున్సిపల్ కమిషనర్ ప్రత్యేక దృష్టి పెట్టి ఆటో డ్రైవర్ల సమస్యలు తాగునీరు,భోజన వసతి,పబ్లిక్ టాయిలెట్ పరిష్కారానికి కృషి చేయాలని,వారికి విన్నవించారు.ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి ఆటో యూనియన్ అధ్యక్షులు కట్ట రామ్ కుమార్ కమిటీ సభ్యులు,తదితరులు పాల్గొన్నారు.

## రంజాన్ ప్రత్యేక ప్రార్ధనలకు ఎర్రకుంట ఈద్గాలో అవసరమైన ఏర్పాట్లు..

**నాచారం కార్పొరేటర్ శాంతి సాయి జన్ శేఖర్**



**నాచారం,మార్చి 27 (సూర్యరేఖ)** పవిత్ర రంజాన్ పండుగ సందర్భంగా ఎర్రకుంట ఈద్గాలో సుమారు రెండువేల మంది ముస్లిం సోదరులు వచ్చి ప్రత్యేక ప్రార్ధనలు చేస్తారు. అలాంటి ఈద్గాలో చాలావరకు పిచ్చి మొక్కలు,గడ్డి మలిచి ఉండడంతో కార్పొరేటర్ శాంతి సాయి జన్ శేఖర్ గురువారం ప్రత్యేక చొరవ తీసుకొని ఈద్గా మొత్తం శుభ్రపరిచే కార్యక్రమాన్ని చేపట్టారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఏ.నరేష్,బీఆర్ఎస్ నాయ కులు సాయి జన్ శేఖర్,దాసరి కర్ణ, మంగోల్ శివకుమార్, కట్టబుచ్చన్నగౌడ్, వాసు కెప్టెన్ తదితరులు

## ఉప్పల్ సమస్యలపై అసెంబ్లీలో మాట్లాడిన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



**ఉప్పల్,మార్చి 27 (సూర్యరేఖ)**ఉప్పల్- వరంగల్ జాతీయ రహదారిపై ఎలివేటెడ్ కారిడార్ పనులు మూడు సంవత్సరాలుగా నత్త నడక నడుస్తున్నాయని,వరంగల్ నుంచి ఉప్పల్ వరకు రెండు గంటల్లోనే వస్తున్నారని ఉప్పల్ నుంచి నగరంలోకి వెళ్లాలంటే అదే సమయం పడుతుందని ఆయన సభదృష్టికి తీసుకువచ్చారు.బ్రిడ్జి పనులు పూర్తి చేయకపోవడం వల్ల ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని,ఆర్ అండ్ బి మినిస్టర్ రెండు మూడు సార్లు వచ్చి ఒకటి రెండు నెలల పూర్తి చేస్తామని చెప్పారని పనులు మాత్రం జరగడంలేదని, బ్రిడ్జి పనులు ఆలస్యమైన పనులు పూర్తిచేసేలోగా, రోడ్డు సమస్యలు లేకుండా చూడాలని,బ్లాక్ టాప్ చేపట్టాలని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి శాసనసభ దృష్టికి తీసుకువచ్చారు. నియోజకవర్గంలోని చర్లపల్లి,నాచారం, కుషాయిగూడ ప్రాంతాల్లోని చెరువులను సుందరీకరించాలని కోరారు. నియోజకవర్గం నుంచి ప్రయాగరాజ్ కుంభమేళకు వేలాదిమంది వెళ్లారని వస్తున్న తరుణంలో ప్రమాదంలో మరణించిన 15 కుటుంబాలను ఆదుకోవాలని అసెంబ్లీ వేదికగా ప్రభుత్వాన్ని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి కోరారు.

## సునీతారావుకు శుభాకాంక్షలు పాక జ్ఞానేశ్వరి..




**కామారెడ్డి,మార్చి 27(సూర్యరేఖ)**తెలంగాణ రాష్ట్ర మహిళా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు సునీతారావుకు కామారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు జ్ఞానేశ్వరి శుభాకాంక్షలు తెలిపారు.దేశంలో 28 రాష్ట్రాలలో తెలంగాణ రాష్ట్రం నుంచి కాంగ్రెస్ పార్టీ మహిళా సభ్యత్వ నమోదులో మొదటి స్థానంలో ఉండి ఒక్క లక్ష 600 సభ్యత్వాలు చేసి తెలంగాణ రాష్ట్రాన్ని మొదటి స్థానంలో నిలిపినందుకు గురువారం ఢిల్లీలో ఏఐసీసీ ఇంద్ర కాంగ్రెస్ భవనంలో ఆల్ ఇండియా మహిళా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు ఆల్కలాంబ చేతుల మీదుగా అవార్డు అందుకున్నారు.సభ్యత నమోదులో మొదటి స్థానంలో నిలిపినందుకు తెలంగాణ ప్రజల పక్షాన పాక జ్ఞానేశ్వరి శుభాకాంక్షలు తెలియజేశారు.

## రాజీవ్ యువ వికాసం పథకానికి అర్హులైన వారు దరఖాస్తు చేసుకోవాలి



**రామయంపేట,మార్చి 27 (సూర్యరేఖ)** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రాజీవ్ యువ వికాసం పథకం క్రింద ఎస్సీ ,ఎస్టీ,బీసీ మైనారిటీ,బీసీ,ఈ డబ్ల్యూఎస్ కమ్యూనిటీ లబ్ధిదారుల కోసం రాజీవ్ యువ వికాసం పథకం అమలుకు ఉత్తర్వులు జారీ చేసిందని గురువారం మండల ఎంపీడీవో శాజీలోద్దీన్ తెలిపారు.పైన తెలిపిన కమ్యూనిటీలకు చెందిన యువతకు ఆర్థిక సహాయం అందించే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ఒక ప్రధాన చొరవతో ఆర్థిక స్వయం సమృద్ధి, వ్యవస్థాపక సామర్థ్యాలను పెంపొందించడానికి ఈ పథకం సంబంధిత కార్పొరేషన్ల ద్వారా అమలు చేయడానికి శ్రీకారం చుట్టిందన్నారు. ఆమోదించబడిన కార్యాచరణ ప్రకారం గ్రామీణ ప్రాంతాల వారికి సంవత్సరానికి రూ.1,50 లక్ష ఆదాయం పట్టణ ప్రాంతాలు,మున్సిపాలిటీ వారికి రూ.2 లక్షల ఆదాయం కలిగి ఉండాలన్నారు. రాజీవ్ యువ వికాస పథకంలో భాగంగా అన్ని కులాల వారికి స్వయం ఉపాధి కల్పించేందుకు రూ.4 లక్షల వరకు ఆర్థిక సహాయం అందిస్తోందన్నారు.దీనిలో కనీసం 60 % నుండి 80% వరకు సబ్సిడీ కూడా అందిస్తుందన్నారు.ఈ దరఖాస్తులు చేసుకొని యువకులకు కావాల్సిన పత్రాలు ఆధార్ కార్డు, కుల,ఆదాయ ధ్రువీకరణ పత్రాలు,పాన్ కార్డు, పాసుపోర్టు సైజ్ ఫోటో,రేషన్ కార్డు,లబ్ధిదారుడి ఫోన్ నంబర్ కలిగి ఉండాలన్నారు.ముఖ్య సూచన ఏమనగా ఒక రేషన్ కార్డు ఉంటే ఆ కుటుంబ సభ్యులలో ఒకరికి మాత్రమే ఈ పథకం వర్తిస్తుందన్నారు.ఈ పథకానికి అర్హులైన ఆసక్తిగల యువకులు మీసేవలో ఆన్ లైన్ ద్వారా చివరి తేది వచ్చే ఏప్రిల్ 5 వరకు దరఖాస్తులు చేసుకోవచ్చని తెలిపారు.తదుపరి దరఖాస్తులను ఎంపిడిఓ కార్యాలయంలో గల హెల్ప్ డెస్క్‌లో అందచేయాలని,ఈ అవకాశాన్ని మండల వ్యాప్తంగా ఉన్న యువకులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

## ఇందిరమ్మ ఇండ్ల పునాదుల దశను పరిశీలించిన హౌసింగ్ పీడీ..



**రామాయంపేట,మార్చి 27 (సూర్యరేఖ)** రామయంపేట మండలం దామర చెరువు గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి పైలట్ ప్రాజెక్టు గ్రామాన్ని ఎంపిక చేశారు.ఈ నేపథ్యంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పునాదులు బేస్ మెంట్ స్థాయిలో లబ్ధిదారులు తాపీ మేస్త్రీలు పనులు ఎలా చేస్తున్నారన్న విషయంలో జిల్లా హౌసింగ్ పిడి మాణిక్యం ఆకస్మికంగా గురువారం గ్రామాన్ని సందర్శించి పరిశీలించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దామరచెరువు గ్రామంలో మొదటగా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు ప్రారంభించడం జరిగిందన్నారు.ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో రాష్ట్ర ప్రభుత్వం తాపీ మేస్త్రీలకు శిక్షణలో ఇచ్చిన ప్రకారమే నిర్మాణాలు చేపట్టాలని సూచించారు. ఆయన వెంట మండల ఎంపీడీవో శాజీలోద్దీన్ గ్రామ పంచాయతి సెక్రటరీ జోష్నా తదితరులు పాల్గొన్నారు.

## నేడు దొంతి గ్రామంలో ఉచిత వైద్య మెగా ఆరోగ్య శిబిరం..

**హాజరుకానున్న రెడ్ క్రాస్ సొసైటీ సీఈవో శ్రీరాములు..**

**రామాయంపేట,మార్చి27(సూర్యరేఖ)**ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ రాష్ట్ర కార్యదర్శి,సీఈఓ ప్రొఫెసర్ ఏ.శ్రీరాములు నేతృత్వంలో తూప్రాన్ లోని వి.ఎస్.టి.ఇండస్ట్రీస్ సహకారంతో ఈనెల 28న శుక్రవారం శివంపేట మండలం దొంతి విలేజ్ లో ని పాత హైస్కూల్ ఆవరణలో ఉచిత వైద్య ఆరోగ్య శిబిరాన్ని ఏర్పాటు చేయనున్నట్లు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు సింగం శ్రీనివాసరావు,జిల్లా శాఖ చైర్మన్ ఏలేటి రాజశేఖర్ రెడ్డి,ప్రధాన కార్యదర్శి సుభాష్ చంద్రబోస్,కోశాధికారి డి.జి.శ్రీనివాసశర్మ,లు తెలిపారు.ఉదయం 9 గంటల నుండీ మధ్యాహ్నం 2గంటల వరకు శిబిరం కొనసాగుతుందన్నారు.ఇండియన్ రెడ్ క్రాస్ సంస్థ రాష్ట్ర కార్యదర్శి ప్రొఫెసర్ శ్రీరాములు మెగా వైద్య శిబిరాన్ని ప్రారంభిస్తారని వారు తెలిపారు. ఉచితంగా మందులు ఇవ్వడం జరుగుతుందని , రోగులకు తమ సంస్థ సభ్యులు సేవలు అందించడం జరుగుతుందన్నారు.దొంతి గ్రామంలో జరిగే ఉచిత వైద్య ఆరోగ్య శిబిరంలో అవసరం ఉన్న వ్యక్తులు పాల్గొని,డాక్టర్ల చేత పరీక్షలు చేయించుకొని, ఉచితంగా ఇచ్చే మందులను తీసుకెళ్లాలని వారు కోరారు.అవసరం ఉన్న వారికి ఆపరేషన్లు కూడా ఉచితంగానే చేయబడుతుందని తెలిపారు..వైద్య శిబిరం సందర్భంగా గురువారం ఇండియన్ రెడ్ క్రాస్ సంస్థ సభ్యులు దొంతి గ్రామానికి చేరుకొని గ్రామపంచాయతీ ఆవరణలో కరపత్రాలు విడుదల చేశారు.అలాగే గ్రామంలో ఉన్న వివిధ పార్టీల నాయకులు,గ్రామ కార్యదర్శితోను చర్చించారు. అనంతరం దొంతి మండల కేంద్రంలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ ను కలిసి వైద్య శిబిరం విజయవంతం కావడానికి కృషి చేయాలని రెడ్ క్రాస్ టీం సభ్యులు కోరారు.వైద్య శిబిరంలో పాల్గొనాలని గ్రామస్తులను కోరారు.ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ సంస్థ సభ్యులు దామోదర్ రావు,సతీష్ తో పాటు పలువురు పాల్గొన్నారు.

## నేడు నిజాంపేటలో కరెంటు అంతరాయం..




**నిజాంపేట,మార్చి27(సూర్యరేఖ)** మండల కేంద్రంలో నేడు మధ్యాహ్నం 2 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు విద్యుత్ సరఫరా లో అంతరాయం ఏర్పడనుందని విద్యుత్ ఏఈ గణేష్ ఓ ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...నిజాంపేట మండల కేంద్రంలో రోడ్డు పక్కన ఉన్నటువంటి స్తంభాల మరమ్మత్తుల కారణంగా విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని దీనికి గ్రామ ప్రజలు సహకరించాలని కోరారు.

## విశ్వహిందూ పరిషత్ ఖండ కమిటీ సమావేశం..



**మందమర్రి,మార్చి27(సూర్యరేఖ)** విశ్వహిందూ పరిషత్ బెల్లంపల్లి ప్రఖండ కార్యదర్శి మిట్ట శ్రీనివాస్ ఆధ్వర్యంలో బుచ్చయ్యపల్లి గ్రామంలో బుధవారం ఖండ కమిటీ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా మిట్ట శ్రీనివాస్ మాట్లాడుతూ...హిందూ అమ్మాయిలను చేరబట్టి మతమార్పిడి చేసే దుర్మార్గుల విషయంలో కఠినంగా ఉండాలన్నారు. మాయ మాటలు చెప్పి మత మార్పిడికి పాల్పడే దుండగులకు తగిన బుద్ధి చెప్పే విషయంలో ముందుండాలని సూచించారు. దేశంలోని వివిధ ప్రాంతాల్లో హిందూ దేవాలయాలపై దాడులు పెరిగిపోతున్నాయని, హిందూ ధర్మ పరిరక్షణలో భాగంగా యువత దేశ భక్తి,దైవభక్తి కలిగి హిందూత్వ పరిరక్షణకై పాటుపడాలని,సమాజంలో హిందువుల పైన జరుగుతున్న పలు సందర్భాలను వివరించారు.రానున్న రోజుల్లో పేద ధనిక అగ్రవర్ణాల భేదం లేకుండా హిందువులంతా సంఘటితమై నిలబడాలని,యువకులు,ప్రజలు అందరు దేశ శ్రేయస్సు కొరకు పనిచేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో రాణావేన రాజు,బుడిమే విజయ్ కుమార్,రాజూరి రాజయ్య,పందిర్ల రమేష్,తోకల రమేష్,మేకల పవన్, బండ్ల పవన్,జంభోజు సాయి, శ్రీనివాస్,తదితరులు పాల్గొన్నారు.

## నూతన బోర్వెల్ ను ఓపెనింగ్ చేసిన కాంగ్రెస్ నాయకులు..

**ముఖ్య అతిథిగా కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు ముచ్చర్ల మల్లయ్య**





**బెల్లంపల్లి,మార్చి 27(సూర్యరేఖ)** బెల్లంపల్లి పట్టణ హనుమాన్ బస్తీ 33వ వార్డు,ముస్లిం వాడలో గత కొన్ని సంవత్సరాలుగా మంచినీటి సౌకర్యం లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఈ విషయాన్ని నియోజకవర్గ ఎమ్మెల్యే గడ్డం వినోద్ కి దృష్టికి తీసుకెళ్లారు. ఎమ్మెల్యే వినోద్ వేసవికాలం దృష్టిలో పెట్టుకొని పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా ముస్లిం వాడలో బోర్ వేయించి,బోరు సంబంధించిన హెచ్ పీ పంపుసెట్టును తదితర ఎలక్ట్రికల్ సామాగ్రిని నూతన బోర్వెల్ కు బిగించి బెల్లం పల్లి పట్టణ అధ్యక్షులు ముచ్చర్ల మల్లయ్య ఆధ్వర్యంలో బోర్ స్టార్ట్ చేయడం జరిగింది.ఈ కార్యక్రమానికి సహకరించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు పట్టణ అధ్యక్షులు ముచ్చర్ల మలయ్యకి 33 వార్డు మాజీ కౌన్సిలర్ పోలు ఉమాదేవి శ్రీనివాస్,జిల్లా ఎస్సిసిఎల్ జనరల్ సెక్రెటరీ మేకల శ్రీనివాస్,కాంగ్రెస్ సేవాలాల్ మాజీ జిల్లా అధ్యక్షులు బండి రాము, సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు నంచర్ల రాము, లకు వార్డు ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం చేసిన డాక్టర్ మోహన్ నాయక్..



**రామాయంపేట,మార్చి 27 (సూర్యరేఖ)** రామాయంపేట మండలం ప్రగతి ధర్మారం గ్రామానికి చెందిన దొమ్మాట భాను ప్రసాద్ అనే యువకుడు ఆర్థిక ఇబ్బందుల వలన ఇటీవల చనిపోయాడు.ఇట్టి విషయాన్ని లీలా గ్రూప్ చైర్మన్ డాక్టర్ మోహన్ నాయక్ దృష్టికి లీలా సభ్యులు తీసుకెళ్లారు.ఈ విషయం తెలుసుకున్న అయన గురువారం బాధిత కుటుంబ సభ్యుల ఇంటికి వెళ్లి పరామర్శించారు.వారి తల్లిదండ్రులు చేతి కందిన కుమారుడు చనిపోయాడని మాకు దిక్కు ఎవరు లేరని చాలా ఏడ్చారు.వారిని ఓదార్చి రూ.5 వేలు ఆర్థిక సహాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, యువకులు,లీలా గ్రూప్ సభ్యులు పాల్గొన్నారు.

## మే 3,4 తేదీల్లో సిఐటియు జిల్లా మహాసభను విజయవంతం చేయాలి..



**రామాయంపేట,మార్చి 27 (సూర్యరేఖ)** మే 3,4 తేదీల్లో రామాయంపేటలో నిర్వహించనున్న సిఐటియు జిల్లా మహాసభలు విజయవంతం చేయాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు మహేందర్ రెడ్డి పిలుపునిచ్చారు.రామాయంపేట మండల కేంద్రంలో గురువారం సిఐటియు జిల్లా మహాసభల సన్నాహక సమావేశం నిర్వహించారు.ఈ సమావేశానికి సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు మల్లేశం,సిఐటియు జిల్లా ఉపాధ్యక్షురాలు బాలమణి,ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.వివిధ కార్మిక సంఘాలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నాయి.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...కార్మికుల హక్కుల కాపాడుకునే విధంగా జిల్లా మహాసభలు నిర్వహిస్తామని తెలిపారు.కేంద్ర ప్రభుత్వం కార్మిక కర్షక వ్యతిరేక విధానాలు అవలంబిస్తుందని ఆరోపించారు.కార్మికులందరికీ కనీస వేతనం అమలు చేయాలని డిమాండ్ చేశారు.పెద్ద ఎత్తున కార్మిక కర్షక సోదరులు జిల్లా మహాసభలో పాల్గొనాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు మహేందర్,ఉపాధ్యక్షులు మల్లేశం,జిల్లా ఉపాధ్యక్షురాలు బాలమణి,జిల్లా కోశాధికారి పుష్ప, మండల గ్రామ పంచాయతీల అధ్యక్షులు మహేందర్, ట్రాన్స్ కో అధ్యక్షులు స్వామి,తదితరులు పాల్గొన్నారు.

## సునీతా రావుకు శుభాకాంక్షలు పాక జ్ఞానేశ్వరి..



**కామారెడ్డి,మార్చి 27(సూర్యరేఖ)** తెలంగాణ రాష్ట్ర మహిళా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు సునీతారావుకు కామారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు జ్ఞానేశ్వరి శుభాకాంక్షలు తెలిపారు.దేశంలో 28 రాష్ట్రాలలో తెలంగాణ రాష్ట్రం నుంచి కాంగ్రెస్ పార్టీ మహిళా సభ్యత్వ నమోదులో మొదటి స్థానంలో ఉండి ఒక్క లక్ష 600 సభ్యత్వాలు చేసి తెలంగాణ రాష్ట్రాన్ని మొదటి స్థానంలో నిలిపినందుకు గురువారం ఢిల్లీలో ఏఐసీసీ ఇంద్ర కాంగ్రెస్ భవనంలో ఆల్ ఇండియా మహిళా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు ఆల్కలాంబ చేతుల మీదుగా అవార్డు అందుకున్నారు.సభ్యత నమోదులో మొదటి స్థానంలో నిలిపినందుకు తెలంగాణ ప్రజల పక్షాన పాక జ్ఞానేశ్వరి శుభాకాంక్షలు తెలియజేశారు.

## రాజీవ్ యువ వికాస్ పథకం దరఖాస్తుల స్వీకరణ..

**ఎంపీడీఓ రాజిరెడ్డి..**




**నిజాంపేట,మార్చి27(సూర్యరేఖ)** మండల కేంద్రంలో గురువారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో రాజీవ్ యువ వికాసం పథకం కింద దరఖాస్తు చేసుకున్న వారి దరఖాస్తు పత్రాలను స్వీకరించడం జరుగుతుందని ఎంపీడీఓ రాజిరెడ్డి అన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రాజీవ్ యువ వికాస్ పథకం రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిందని ఏప్రిల్ 5 వ తేదీ వరకు మీసేవ/ఆన్లైన్ లో దరఖాస్తు చేసుకోవాలన్నారు. దరఖాస్తుదారులు ఎస్సీ ఎస్టీ బీసీ,మైనారిటీస్,ఇబీసీ,(ఈడబ్ల్యూఎస్) ఫారంతో పాటు ఆధార్ కార్డు,రేషన్ కార్డు/ఇన్కమ్ సర్టిఫికెట్,కులం సర్టిఫికెట్ జిరాక్స్ లతో పాటు ఫోటో జత చేసి ఎంపీడీఓ కార్యక్రమంలో అందించాలన్నారు.ఇట్టి అవకాశాన్ని యువకులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సాయాన్ని అందించిన డాక్టర్ మోహన్ నాయక్...




**నిజాంపేట,మార్చి27(సూర్యరేఖ)** మండల పరిధిలోని నందిగామ గ్రామానికి చెందిన ప్రదీప్ కుమార్,ఇటీవల ఆర్థిక ఇబ్బందులతో మరణించడం జరిగింది.ఇట్టి విషయాన్ని తెలుసుకున్న లీల గ్రూప్ చైర్మన్ డాక్టర్ మోహన్ నాయక్, గురువారం మృతుని కుటుంబాన్ని పరామర్శించి 25 కేజీల బియ్యం రూ.5వేల ఆర్థిక సహాయం అందించారు.ఈ కార్యక్రమంలో ఆకుల రమేష్,బాజా అంజయ్య,ప్రేమలత,అభిషేక్ రెడ్డి ,షేర్లప్రకాష్, ఆకుల శీను,సంగుమల్లేశం,షేర్ల ప్రశాంత్,లద్ద భూషణం,రాజు నాయక్, ఉపసర్పంచ్ బాబు నాయక్,మహేందర్ నాయక్,తదితరులు పాల్గొన్నారు.

## మాజీ సర్పంచుల ముందస్తు అరెస్టులు..




**నిజాంపేట,మార్చి27(సూర్యరేఖ)** మండల కేంద్రంలో గురువారం మాజీ సర్పంచ్లను స్థానిక పోలీసులు అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... పెండింగ్ బిల్లు మంజూరు చేయాలని,అసెంబ్లీ ముట్టడికి బయలుదేరుతున్న మాజీ సర్పంచులను ముందస్తుగా అరెస్టులు చేయడం దారుణం అన్నారు. పెండింగ్ బిల్లులను మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని వారు ప్రభుత్వానికి హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు అరుణ్ కుమార్,అనిల్ కుమార్,నర్సింలు,పాల్గొన్నారు.

## కళ్యాణలక్ష్మి చెక్కుల అందజేసిన ఆర్డీవో హరికృష్ణ



**బెల్లంపల్లి,మార్చి27(సూర్యరేఖ)**బెల్లంపల్లి మండలం బుధాకుర్ద్ గ్రామానికి చెందిన లబ్ధిదారులకు ప్రభుత్వం నుంచి మంజూరైన కళ్యాణలక్ష్మి చెక్కులను గురువారం ఆర్డీవో హరికృష్ణ,ఏసీపి రవికుమార్,మాజీ జెడ్ పిటిసి కారుకూరి రామచందర్ అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... నిరుపేదల కళ్యాణానికి ఎలాంటి కష్టం రాకూడదని, ప్రభుత్వం పథకం ద్వారా ఆర్థిక సహాయం అందిస్తుందన్నారు.అనంతరం కారుకూరి రామచందర్ మాట్లాడుతూ...కాంగ్రెస్ పార్టీ అంటేనే ప్రజలకు న్యాయం చేసే పార్టీ అని,ప్రతి ఒక్కరికి కలుపుకుపోయే ఒక పార్టీ కాంగ్రెస్ పార్టీ అని తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు రవి, సురేశ్ ,రాజయ్య,రామన్న,లక్ష్మణ్ తదితరులున్నారు. పాల్గొన్నారు

# నీటి నిల్వలను కాపాడుకునే బాధ్యత ప్రతి ఒక్కరిది






## సేవ్ వాటర్ సేవ్ లైఫ్ : కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్

**ఉప్పల్,మార్చి 27(సూర్యరేఖ)** వరల్డ్ వాటర్ డే ని పురస్కరించుకొని చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్ జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మాజీ మెంబర్ బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్ హెచ్ ఎండబ్ల్యు ఎస్ ఎస్ వాటర్ వర్క్స్ అధికారులు జిఎం సంతోష్ కుమార్,డీజీఎం రజనీకాంత్ రెడ్డి,లతో కలిసి బ్యాంక్ కాలనీలోని జోషి విద్యానికేతన్ స్కూల్ విద్యార్థినీ విద్యార్థులతో సేవ్ వాటర్ సేవ్ లైఫ్ ర్యాలీ నిర్వహించారు.కార్పొరేటర్ కార్యాలయం నుండి రాఘవేంద్రనగర్ కాలనీ, బాలాజీ ఎంక్లేవ్ కాలనీ అసోసియేషన్ సభ్యులతో కలిసి కాలనీలలో ఉన్న ఇంకుడు గుంతల మరమ్మత్తు,వాటిని శుభ్రపరచి అందులో ఇసుక నింపడం జరిగింది. ఎన్జీవో మరి ఫౌండేషన్ (మోడ్రన్ ఆర్కిటెక్స్ ఫర్ రూరల్ ఇండియా)వారు ఇంకుడు గుంతల మరమ్మత్తు మరి వాటికి కావలసిన ఇసుకని ఇవ్వడం జరిగింది. కార్యక్రమంలో కార్పొరేటర్ గీతా ప్రవీణ్,జిఎం సంతోష్ కుమార్,కాలనీ సభ్యులు మాట్లాడుతూ. ప్రజలు నీటి నిలువలు చేసుకోకపోతే మునుముందు మనుషుల మనుగడ భూమిపైన కష్టంగా మారుతుందని అన్నారు. భూమి పైన గాలి ఎంత ముఖ్యమో నీరు కూడా అంతే ముఖ్యమని, అదేవిధంగా ప్రతి ఒక్కరూ నీటి నిల్వలు కాపాడుకునే విషయంలో ప్రతి ఇంటి దగ్గర ఇంకుడు గుంతలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు.కాలనీ అసోసియేషన్ సభ్యులు కాలనీలలో ఉన్న ఇంకుడు గుంతలను ప్రతినిత్యం మరమ్మత్తులు చేసుకుంటూ వాటిని కాపాడుకోవాలని,ముఖ్యంగా ప్రజలు భాగస్వామ్యం ఉంటేనే ఏ ప్రభుత్వమైనా ఎటువంటి కార్యక్రమాన్ని అయినా విజయవంతంగా చేపడుతాదని దానికి ప్రజల సహకారం ఎంతో అవసరమని తెలిపారు.ప్రజలు నీటి నిలువలని కాపాడుకునే విషయంలో అత్యంత ముఖ్యమైనదని అన్నారు. ముఖ్యంగా స్కూల్ లలో పిల్లలకు నీటి నిల్వలా ప్రాముఖ్యతను అనునిత్యం తెలియజేస్తూ అవగాహన కల్పించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్,సీనియర్ నాయకులు ఎదుల కొండల్ రెడ్డి,కొక్కొండ జగన్,ముద్దం శ్రీనివాస్ యాదవ్, ఫోటో బాలు,అల్లిబిల్లి మహేందర్,మార్క శీను, శ్యామ్,కాలనీ అధ్యక్షులు జగదీశ్వర్ రెడ్డి,కౌశిక్, కాలనీ అసోసియేషన్ సభ్యులు రమణ గుప్తా, ఉదయ్,సోమేశ్, కేశవరెడ్డి, శ్రీధర్, కృష్ణమూర్తి, కెనడి, శ్రీనివాస చారి, సిద్ధేశ్వర్, సత్యనారాయణ రెడ్డి,మారి ఫౌండేషన్ కోఆర్డినేటర్ వెంకన్న,జోషి విద్యానికేతన్ స్కూల్ కరస్పొండెంట్ జగదీష్ జోషి,అరవింద్ జోషి, జోషి విద్యా నికేతన్ స్కూల్ విద్యార్థినీ,విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# రెడ్డిపల్లిలో విజయవంతమైన ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం







## డిగ్రీ కళాశాల విద్యార్థుల రక్తదానం




**రామాయంపేట,మార్చి27(సూర్యరేఖ)** నర్సాపూర్ మండలంలోని రెడ్డిపల్లి గ్రామంలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ,ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ వాలంటీర్స్,మెదక్ ప్రభుత్వ రక్త నిధి కేంద్రం సహకారంతో గురువారం నిర్వహించిన ఉచిత రక్తదాన శిబిరం కార్యక్రమం విజయవంతమైంది. నర్సాపూర్ పట్టణంలోని డిగ్రీ కళాశాల విద్యార్థులు 10 రోజులపాటు ఎన్ఎస్ఎస్ సేవా కార్యక్రమాల్లో భాగంగా ప్రతిరోజు ఒక గ్రామంలో కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. అందులో భాగంగానే ఆ కళాశాల విద్యార్థిని విద్యార్థులు రక్తదానం చేశారు.రక్తదానం విషయములో విద్యార్థులకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమములో ఎన్ఎస్ఎస్ స్టేట్ కోఆర్డినేటర్ విద్యాసాగర్,డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ కే.దామోదర్,నర్సాపూర్ డిగ్రీ కాలేజ్ కో-ఆర్డినేటర్ డాక్టర్ సురేష్, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు సింగం శ్రీనివాసరావు,జిల్లా శాఖ చైర్మన్ ఏలేటి రాజశేఖర్ రెడ్డి,జిల్లా ప్రధాన కార్యదర్శి సుభాష్ చంద్రబోస్, జిల్లా కోశాధికారి డి.జి.శ్రీనివాసశర్మ, సభ్యులు దామోదర్ రావు, సతీష్ తో పాటు కళాశాల సిబ్బంది,మెదక్ ప్రభుత్వ రక్త నిధి కేంద్రం సిబ్బంది పాల్గొన్నారు.

## అదనపు చార్జీలు వసూలు చేస్తున్న మీ సేవ కేంద్రాలపై చర్యలు చేపట్టాలి..

ఐక్య విద్యార్థి సంఘాలు



**మంచిర్యాల టౌన్,మార్చి 27(సూర్యరేఖ)** మంచిర్యాల జిల్లాలో అధిక రుసుములు వసూలు చేస్తున్న మీ సేవ కేంద్రాలపై చర్యలు చేపట్టాలని, కుల ధ్రువీకరణ పత్రం కొరకు అడ్వకేట్ నోటరీ పెట్టాలని ఇబ్బందికి గురి చేస్తున్న రెవెన్యూ అధికారులకు తగు సూచనలు చేయాలనీ ఐక్య విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో మంచిర్యాల జిల్లా కలెక్టర్ కి వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భంగా ఐక్య విద్యార్థి సంఘాల నాయకులు చిప్పకుర్తి శ్రీనివాస్,పూరెళ్ల నితీష్,లు మాట్లాడుతూ...దళారి వ్యవస్థను నిర్మూలించేందుకే సర్టిఫికెట్ల జారిని ప్రభుత్వం పౌర సేవల పరిధిలోకి తెచ్చిందని,నామమాత్ర పురుషులతో సర్టిఫికెట్లు జారీ చేసే విధానం ప్రారంభించిందని అయితే దీనిపై సరైన పర్యవేక్షణ లేకపోవడంతో మీ సేవల ద్వారా ప్రజలకి అందిస్తున్న సేవలకీ సంబందించి జిల్లాలోని మీ సేవ నిర్వాహకులు కులం,ఆదాయపు దృవీకరణ పత్రం లాంటి సేవలకు ప్రభుత్వం నిర్దేశించిన రుసుము కంటే అదనంగా రూ 15,ఇతర రెవేన్యూ,పౌర సేవలకి రూ. 50 నుండి రూ.300 వరకు అదనంగా వసూలు చేస్తూ ప్రజల జేబులకి చిల్లులు పెడుతున్నారని అన్నారు. దీనికి తోడు రెవెన్యూ అధికారులు కుల ధ్రువీకరణ సర్టిఫికెట్ కొరకు ప్రజలు పూర్వపు కుల ధ్రువీకరణ పత్రం జిరాక్స్ జతపరుస్తున్నప్పటికి అదనంగా 200 నుండి 300 రూపాయలు ఖర్చు అయ్యో విదంగా అడ్వకేట్ నోటరీ సెల్ఫ్ అఫిడవిట్ జతపరచాలని, లేదంటే సంతకాలు చేయమని అమాయక ప్రజల జేబులకి చిల్లు పెడుతున్నారని అన్నారు.అధికంగా రుసుములు వసూలు చేస్తున్న మీ సేవ కేంద్రాల నిర్వాహకులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## శివంపేటలో కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డి జన్మదిన వేడుకలు..






**శివంపేట,మార్చి 27(సూర్యరేఖ)** మెదక్ జిల్లా శివంపేట మండల కేంద్రంలో నర్సాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి,పేదల పెన్నిధి ఆవుల రాజిరెడ్డి జన్మదినం సందర్భంగా మండల కేంద్రమైన శివంపేటలో కేకు కట్ చేసి సుమారు 400 బైక్లుతో బైక్ ర్యాలీని కాంగ్రెస్ నాయకులు పులిమామిడి నవీన్ గుప్త,వెంకటరామిరెడ్డి,కరుణాకర్ రెడ్డి,మాధవ రెడ్డి ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు వేణుగోపాల్ రెడ్డి,కమలాపూలు సింగ్, యువజన కాంగ్రెస్ అధ్యక్షులు అక్బర,వారాల గణేష్,ఎస్టీ సెల్ అధ్యక్షుడు తిరుపతి, రాథోడ్,గౌరీశంకర్,బి.అంజయ్య, కాముని శ్రీనివాస్,రాఘవరెడ్డి,దొంతి శ్రీనివాస్,ఎత్తేశం, అరుణ్,షేకలి వివిధ గ్రామ శాఖ అధ్యక్షులు, యువజన కాంగ్రెస్ నాయకులు,కాంగ్రెస్ కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# సర్ మౌంట్ స్కూల్లో సైన్స్ విజ్ఞాన వేదిక





**ఉప్పల్,మార్చి 27 (సూర్యరేఖ)** విజ్ఞాన సమూపార్జనలో సైన్స్ అనేది చాలా ముఖ్య పాత్ర పోషిస్తుందని ధర్మాట్ విద్యార్థులు సైన్స్ఫేర్ ద్వారా రుజువు చేశారు.సర్ అమౌంట్ పాఠశాలలో స్పైన్ స్పెక్ట్రా లో విద్యార్థులు చేసిన సైన్స్ ప్రాజెక్ట్స్ అతిథులని మంత్రముగ్ధుల్ని చేశాయి.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన తస్మా స్టేట్ ప్రెసిడెంట్ శివరాత్రి యాదగిరి మాట్లాడుతూ పిల్లలు చేసిన ప్రతి ప్రాజెక్ట్ ఆలోచించే విధంగా ఉన్నాయని, పిల్లలు వాళ్ళ వయసుకు మించిన ప్రాజెక్టులు చేశారని అభినందించారు.ఇందులో ముఖ్యంగా హాస్టల్లో ఒత్తిడికి గురై ఆత్మహత్యలకు పాల్పడుతున్న విద్యార్థులకు దాని ద్వారా వచ్చే సైరాన్ ని క్రియేట్ చేసి ఆత్మహత్యల నివారించవచ్చని ప్రాజెక్టును తనను బాగా ఆకర్షించిందని తెలిపారు.పాఠశాల చైర్మన్ బాణాల విజేందర్ రెడ్డి మాట్లాడుతూ...సర్ మొచింట్ లో పిల్లలు ప్రతిదీ ఇష్టంగా చేస్తారని దానికి తగినట్టు స్కూల్ వాతావరణం సృష్టిస్తామని తెలిపారు.పిల్లలు వారి కనే కలలకు భవి పిల్లలు వాళ్ళ కలలు కనే భవిష్యత్తుకు బాటలు సర్మాంట్ ద్వారా వేస్తామని దానికి తగినంత ఛాయ శక్తులకు కృషి చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్నటువంటి తెలంగాణ స్టేట్ స్పోర్ట్స్ సెక్రటరీ కే రామిరెడ్డి,ట్రస్మా డిస్టిక్ ప్రెసిడెంట్ నాగరాజు,తస్మా స్టేట్ జాయింట్ సెక్రటరీ ఎండి షేక్ మదర్,తోటి కరస్పాండెంట్లు దంసాగర్ సార్,అల్తాఫ్, సత్యనారాయణ, రాజు, పాఠశాల డైరెక్టర్ సభారెడ్డి తల్లిదండ్రులు విద్యార్థులు పాల్గొని సైన్స్ పెక్ట్రాని విజయవంతం చేశారు.

## శ్రీ వెంకటేశ్వరస్వామి దేవాలయ ప్రాంగణాన్ని శుభ్రం చేయాలి..

### బిజెపి రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి వై.శ్రీధర్



**రాజేంద్రనగర్,మార్చి 27** రాజేంద్రనగర్ లోని శ్రీ వెంకటేశ్వరస్వామి దేవాలయం ప్రాంగణం శుభ్రపరచాలని కోరుతూ బిజెపి రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి వై.శ్రీధర్ రాజేంద్రనగర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ డాక్టర్ కె.రవికుమార్ కు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా వై.శ్రీధర్ మాట్లాడుతూ...ఈనెల 30వ తేదీన ఉగాది,ఏప్రిల్ 6వ తేదీన శ్రీ రామ నవమి వేడుకలను పురస్కరించుకొని దేవాలయం ప్రాంగణంలో ఉన్న వ్యర్థాలను,మట్టి కుప్పలను తొలగించి దేవాలయ ప్రాంగణాన్ని శుభ్రం చేయాలని కోరారు.ఉగాది పండుగ శ్రీరామనవమి వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. వినతి పత్రం అందజేసిన వారిలో వేణుగోపాల్, యాదగిరి,అభినవ్ తదితరులు ఉన్నారు.

# ప్రణవ సామ లక్ష్మారెడ్డి 'గ్రీన్‌విచ్' విల్లాస్ లో గండబేరుండ శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి హెూమం







A grand Ghandaberunda Lakshmi Narasimha Swamy Homam Performed by Pranva Group; today at Pranava's Sama Laxma Reddy Greenwich Villas, Attapur.



**భక్తి పారవశ్యంలో మునిగి తేలిన భక్తులు..**

**రాజేంద్రనగర్,మార్చి 27** రాజేంద్రనగర్ సర్కిల్ అత్తాపూర్ లోని ప్రణవ సామ లక్ష్మారెడ్డి 'గ్రీన్‌విచ్' విల్లాస్ లో గండబేరుండ శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి హెూమం అత్యంత వైభవంగా నిర్వహించారు.ప్రణవ సామ లక్ష్మారెడ్డి గ్రీన్‌విచ్ విల్లాస్ భూమి పూజ చేశారు.యాగంతో ఆ ప్రదేశం ఆధ్యాత్మికను సంతరించుకుంది.వేద మంత్రోచ్చారణతో ఆ ప్రదేశం మార్మోగిపోయింది. ఈ హెూమానికి హాజరైన భక్తులు, గృహ యజమానులు భక్తి పారవశ్యంలో మునిగితేలారు. ఈ మహా హెూమంలో సంపద, సుఖశాంతులు, విజయం ప్రసాదించమని లక్ష్మీ నరసింహ స్వామిని ప్రార్థించారు.ఈ హెూమం ప్రాజెక్ట్ అత్యుత్తమ నాణ్యతకు,నిబద్ధతకు ప్రతీకగా నిలిచింది.ఈ సందర్భంగా ప్రణవ గ్రూప్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ రాంబాబు బూరుగు మాట్లాడుతూ... ప్రతిష్టాత్మకమైన నివాస సముదాయాన్ని రూపొందించడం మా లక్ష్యమన్నారు.ఇది విలాసం, సౌకర్యం,స్థిరమైన జీవన విధానానికి నిదర్శనంగా నిలవనుందన్నారు. ఈ హెూమం మా నివాసులకు ప్రపంచ స్థాయి జీవన అనుభవాన్ని అందించే దిశగా మా ప్రయాణాన్ని సూచిస్తుందని తెలిపారు. ఈ ప్రాజెక్టు అత్యుత్తమ మౌలిక సదుపాయాలతో, విస్తృత జీవన శైలి సౌకర్యాలతో ఆధునిక విల్లా జీవనాన్ని కొత్త స్థాయికి తీసుకెళ్లేలా రూపుదిద్దుకుంటుందని చెప్పారు.ఈ ప్రాజెక్ట్ అందమైన,సౌలభ్యంతో కూడిన జీవనశైలిని కోరుకునే గృహ కొనుగోలు దారులలో ఆసక్తిని మరింత పెంచనుందని తెలిపారు.మాకు 'ప్రణవ వన్ హైదరాబాద్' దాని ఫేజ్-2 గొప్ప వారసత్వంగా ఉందన్నారు.ఇప్పుడు నగరంలో ఓ విల్లా ప్రాజెక్ట్‌ను ప్రారంభించడం ఎంతో ఆనందంగా ఉందని తెలిపారు.ఈ ప్రాజెక్ట్ లో 9 ఎకరాల్లో 90 విల్లాలు నిర్మించనున్నామని చెప్పారు.అత్యాధునిక సౌకర్యాలతో కూడిన ఐజీబీసీ గోల్డ్ సర్టిఫైడ్ ప్రాజెక్ట్ అన్నారు.ఇది రిసార్ట్ విల్లా ప్రాజెక్ట్‌లా రూపుదిద్దుకుంటుందని తెలిపారు. ఈ ప్రాజెక్ట్‌ను 2026 మార్చి నాటికి పూర్తి చేయనున్నామన్నారు. ఇది సన్‌సిటీ,గచ్చిబౌలికి అనుసంధానంగా ఉంటుందన్నారు.అధునాతన వసతులతో విలువైన ప్రాజెక్ట్‌గా మారుతుందని తెలిపారు.మా ఇతర ప్రాజెక్టులు 'ప్రణవ వన్ హైదరాబాద్' ఫేజ్-2, హస్తినాపురం ఈస్ట్, వెస్ట్‌లో 9 అంతస్థుల భవన సముదాయం,రాయగిరిలో 'టెంపుల్ స్క్వేర్'ప్లాటింగ్ ప్రాజెక్ట్,నల్సార్ రోడ్‌లో 'రుద్రాంశ్ కౌంటీ' ప్లాటింగ్ ప్రాజెక్ట్ ఉన్నాయన్నారు.ప్రణవ సామ లక్ష్మారెడ్డి విల్లా ప్రాజెక్ట్ ఒక ప్రీమియం విల్లా ప్రాజెక్ట్‌గా రూపుదిద్దుకుంటుందని చెప్పారు.ఇది ప్రశాంతతకు ప్రతీకగా నిలుస్తుందన్నారు.ఆధునిక జీవనశైలిని ప్రతిబింబిస్తూ..ఈ ప్రాజెక్ట్‌లో క్లబ్ హౌస్,తోటలు, స్విమ్మింగ్ పూల్, క్రీడా సౌకర్యాలు, ఆరోగ్య,వినోద కార్యక్రమాల కోసం ప్రత్యేకంగా కేటాయించిన ప్రదేశాలు కలవన్నారు. ప్రపంచస్థాయి సౌకర్యాలు ఉన్నాయన్నారు. సమకాలీన అవసరాలతో పాటు ప్రకృతి అనుకూలమైన ప్రశాంత వాతావరణాన్ని పరిరక్షించడంపై ప్రత్యేకంగా శ్రద్ధ పెట్టామన్నారు.ఈ కార్యక్రమంలో ప్రణవ గ్రూప్ చైర్మన్ రవి కుమార్ బూరుగు,ప్రణవ గ్రూప్ డైరెక్టర్ అశోక్ బండారు తదితరులు పాల్గొన్నారు.

## రంజాన్ పండుగకు ముస్తాబైన దొంతి ఈద్గా..



**శివంపేట,మార్చి 27(సూర్యరేఖ)** మెదక్ జిల్లా శివంపేట మండలం దొంతి గ్రామంలోని బండమీద ఉన్న ఈద్గా రంజాన్ పండుగకు ముస్తాబయింది.రంగులు,పరిశుభ్రత ఈద్గా కమిటీ ఆధ్వర్యంలో చేయడం జరిగినది.కమిటీ చైర్మన్ ఎండి లాయక్ మాట్లాడుతూ...ఇట్టి ఈద్గాకు దాదాపుగా వంద సంవత్సరాలు పైచిలుకు నుండి ఈద్గా వద్ద ప్రతి పండుగకు ఐదు గ్రామాల ప్రజలు ఈద్గా వద్దకు విచ్చేసి సామూహిక ప్రార్థనలు చేయడం ఆనవాయితీ వస్తుంది.ప్రార్థన అనంతరం వెళ్లేటప్పుడు కులమతాలకు అతీతంగా అందర్నీ అలయబలై చేసుకుంటూ వారి యొక్క యోగక్షేమలు ఒకరినొకరు తెలుసుకుంటూ గ్రామాలకు వెళ్లడం జరుగుతుంది.శభాష్ పల్లి,పాంబండ,గుండ్లపల్లి, దొంతి,మాక్దుంపూర్ గ్రామాల ప్రజలు హాజరవుతారు.ఈద్గా వద్ద పరిశుభ్రత టెన్ టూ షామియాలు నీళ్ల సౌకర్యము కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాట్లు చేయడం జరుగుతుంది.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం చేసిన తాజా మాజీ జెడ్పీటిసి పాప మహేష్ గుప్తా..



**శివంపేట,మార్చి 27(సూర్యరేఖ)** మెదక్ జిల్లా శివంపేట మండలంలోని దొంతి గ్రామంలో చిన్నగారి పెంటయ్య భార్య మనెమ్మ అనారోగ్యంతో చికిత్స పొందుతూ చనిపోవడం జరిగింది.గ్రామస్తుల ద్వారా విషయం తెలుసుకున్న తాజా మాజీ జెడ్పీటిసి పబ్బ మహేష్ గుప్తా వారి కుటుంబానికి ఆర్థిక సాయం చేయడం జరిగింది, అదేవిధంగా నిత్యావసర సరుకులు వారి సొంత నిధులతో ఇప్పించడం జరిగింది.వారికి మన గ్రామం తరపున,మన పార్టీ బీఆర్ఎస్ తరఫున ప్రత్యేకంగా వారికి ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు చిగుళ్లపల్లి శ్రీనివాస్ గుప్తా,ఉపాధ్యక్షులు మహమ్మద్ లాయక్,బీఆర్ఎస్ పార్టీ ట్రెజరర్ గంగం నరేంద్ర,మాజీ ఉపసర్పంచ్ కోదాస్ సత్యనారాయణ,మాజీ ఎంపీటీసీ కోదాస్ కుమార్,గ్రామ బీఆర్ఎస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు సోమగారి అనిత,ఎస్.సిసెల్ ఉపాధ్యక్షులు దప్పు సుధాకర్, ఉప్పరి శ్రీను,కోరిపర్తి శంకర్,తదితరులు పాల్గొన్నారు.

## జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన సికేఆర్ యువసేన సభ్యులు..



**శివంపేట,మార్చి 27 (సూర్యరేఖ)** నర్సాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డికి సికేఆర్ యువసేన అధ్యక్షుడు చింతల కరుణాకర్ రెడ్డి,యువసేన బృందం ప్రత్యేక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా చింతల కరుణాకర్ రెడ్డి మాట్లాడుతూ...ఆవుల రాజిరెడ్డి ప్రతినిత్యం జనంతో మమేకమై వారి సమస్యలను పరిష్కరిస్తూ, మంచి వ్యక్తిత్వం అని ఈ సందర్భంగా ఆయనను కొనియాడారు. భవిష్యత్తు కాలంలో ఉన్నత పదవులు ఆశించాలని,ఆయురారోగ్యాలతో ఇలాంటి జన్మదిన వేడుకలు భవిష్యత్తులో చాలా జరుపుకోవాలని ఆయన తెలియజేశారు.

# మత ఘర్షణలకు కారణమైన హిందూ క్రైస్తవ,ముస్లిం మత డిబేటింగ్ స్టార్,లను పోలీసులు కట్టడి చేయాలి

**క్రైస్తవ ధర్మ ప్రచార పరిరక్షణ సమితి అధ్యక్షులు జెరూసలేము మత్తయ్య**



**హైదరాబాద్,మార్చి 27 (సూర్యరేఖ)** పాస్టర్ ప్రవీణ్ ప్రగడాల అనుమానాస్పద మృతికి ప్రత్యక్ష కారకులైన హిందూ మతోన్మాదులను తక్షణమే అరెస్టు చేయాలని,హిందూ,క్రైస్తవ,ముస్లిం మత విశ్వాసాలపై వివాదాస్పద టీవీ చర్చలు జరిపే యూట్యూబ్ ఛానల్ యాంకర్లు,వాటిలో పాల్గొనే పలువురు మత ప్రబోదకులను తక్షణమే కౌన్సెలింగ్ నిర్వహించి కట్టడి చేయాలని క్రైస్తవ ధర్మ ప్రచార పరిరక్షణ సమితి అధ్యక్షులు జేరుషలేము మత్తయ్య డిమాండ్ చేశారు.రక్షణ చానల్ (క్రైస్తవ),శివశక్తి (హిందూ),షఫీసూక్తి (ముస్లిం)మరి కొన్ని యూట్యూబ్ ఛానల్,లను నిషేధించాలని హైదరాబాద్ పోలీస్ కమిషనర్, సైబర్ క్రైమ్ పోలీసులు డిసిసి,తెలంగాణ డిజిపి, ఆంధ్రప్రదేశ్ పోలీసు శాఖలను క్రైస్తవ ధర్మ ప్రచార పరిరక్షణ సమితి అధ్యక్షులు జెరూసలేం మత్తయ్య డిమాండ్ చేశారు.ప్రవీణ్ పగడాలతో హిందూ మత ధర్మము దూషణలు,మత విద్వేషం ఉద్రిక్తతలను రేకెత్తించే విధంగా డిబేటింగ్,లు చేయించి,తద్వారా హిందూ ముస్లిం మతోన్మాదులతో నేడు ప్రాణాలు కోల్పోయే విధంగా ప్రోత్సహించిన రక్షణ టీవీ యాజమాన్యంపై ప్రభుత్వం తక్షణమే చర్య తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.రక్షణ యూట్యూబ్ చానల్లో క్రైస్తవ అనుకూల,హిందూ ముస్లిం మత విమర్శలను ప్రసారం చేసి,దానిని ఇతర హిందూ చానల్స్ హైలెట్ చేసి మెజార్టీ హిందూ మతం పైన క్రైస్తవాలు చేసిన వ్యాఖ్యలను రెచ్చగొట్టే విధంగా చేసి అమాయక క్రైస్తవ మేధావి పాస్టర్ ప్రవీణ్ పగడాలపై హిందూ ముస్లిం సంస్థలు కక్ష పెంచుకుని,అతని ప్రాణాన్ని సైతం కోల్పోయేలా విద్వేషాలు సృష్టించడం విచారకరమని పేర్కొన్నారు.ఇప్పటికైనా తెలంగాణ పోలీసులు పాస్టర్ ప్రవీణ్ మృతిపై సమగ్ర విచారణ జరిపి,అందుకు కారకులైన వారిని కఠినంగా శిక్షించాలని భారత్ క్రిస్టియన్ కౌన్సిల్ చైర్మన్ బిషప్ భాస్కర్,ముల్కల రెండు తెలుగు రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు.ఇటీవల బెట్టింగ్ యాప్ లు ప్రమోట్ చేస్తున్న వివిధ సెలబ్రిటీలను,ఏ విధంగా అయితే కేసులు నమోదు చేసి అరెస్టు చేశారో,అదే విధంగా మత విద్వేషాలు కలిగించే హిందూ క్రైస్తవ ముస్లిం యూట్యూబ్ ఛానల్ యాంకర్లు, అందులో పాల్గొని డిబేటర్స్ ను కూడా వెంటనే అరెస్టు చేసి,వారు గతంలో చేసిన ప్రస్తుతం చేస్తున్న మత విద్వేషకర వ్యాఖ్యలను అన్నింటిని తొలగించేలా ఆదేశాలు జారీచేసి,భవిష్యత్తులో మరే ఇతర పాస్టర్లు, పూజారులు, ఇమాంలను ఎవ్వరు కూడా ప్రాణాలు కోల్పోకుండా కఠిన చర్యలు చేపట్టాలని పలువురు క్రైస్తవ సంఘాల రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# ఘనంగా అల్ఫర్స్ పాఠశాల వార్షికోత్సవ వేడుకలు





**ఉపాధ్యాయుల విద్యా బోధనతో పాటు తల్లిదండ్రుల సంరక్షణ కీలకం..**

**ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత నరేందర్ రెడ్డి**

**మంచిర్యాల,మార్చి 27 (సూర్యరేఖ)** మంచిర్యాల జిల్లా కేంద్రంలోని కాలేజీ రోడ్ లోని అల్ఫోర్స్ ఇంటర్నేషనల్ పాఠశాల వార్షికోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. గురువారం స్థానిక పద్మనాయక ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన వేడుకలకు ముఖ్యఅతిధిగా ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డా.వి నరేందర్ రెడ్డి హాజరై సరస్వతి దేవి చిత్ర పటానికి పూల మాల వేసి,జ్యోతి ప్రజ్వలన గావించి కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా విద్యార్థులును ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ...ఉపాధ్యాయుల విద్యా బోధనతో పాటు తల్లిదండ్రుల పెంపకం చాలా ముఖ్యమని అన్నారు.విద్యార్థులు క్రమశిక్షణ తో విద్యను అభ్యసించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని, విద్యార్థులు మొబైల్స్ కు బానిసలు కాకుండా తగు జాగ్రత్తతో వ్యవహరించాలని సూచించారు. విద్యార్థులు ప్రాథమిక దశ నుండే క్రమశిక్షణతో పాటు విజయం పట్ల అవగాహన కల్పించి వారిని అగ్రగామిగా నిలిపేందుకు నిలపాలని కోరారు. విద్యార్థి దశ నుండే పెద్దల పట్ల గౌరవ మర్యాదలతో మెలగడం నేర్చుకోవాలని అన్నారు. తల్లిదండ్రులు కూడా పిల్లలను అతి గారాబం చేసి వారి భవిష్య త్తును పాడు చేయ్య వద్దని కోరారు.ఏ ఉపాధ్యా యుడు పిల్లలును దండించాలని చూడరని, విద్యార్థి బాగు కోసమే ఉపాధ్యాయులు ఆలోచిస్తారని అన్నారు.ఈ కార్యక్రమంలో విద్యార్థులు ప్రదర్శించిన నృత్యాలు, సాంస్కృతిక కార్యక్రమాలు తిలకించిన వారిని



అలరించి ఆకర్షించాయి.ఈ సందర్భంగా పలు ఆటల పోటీల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు నరేందర్ రెడ్డి బహుమతలు ప్రధానం చేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు,పాఠశాల సిబ్బంది, విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# బెల్లంపల్లి బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా శివకుమార్

**బెల్లంపల్లి,మార్చి 27 (సూర్యరేఖ)** బెల్లంపల్లి పట్టణంలో గురువారం బార్ అసోసియేషన్ ఎన్నికలు హోరాహోరీగా సాగాయి.. ఎన్నికల అధికారి దాట్ల సతీష్ తెలిపిన వివరాల ప్రకారం.అధ్యక్ష పదవికి సంగతి రాజేష్,అంకం శివకుమార్ పోటీలో నిలువగా అంకం శివకుమార్ విజయం సాధించారు. ఉపాధ్యక్షుడిగా అనిల్, ప్రధాన కార్యదర్శిగా చేను రవికుమార్,ఎగ్జిటివ్ మెంబెర్స్ గా అడ్డూరి ప్రతాప్,జుబేర్,బండ బన్న శ్రీనివాస్ గెలుపొందారు.ట్రెజరర్గా ఉట్ల కుమార్, లైబ్రరియన్ గా సంగీతలు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అధ్యక్షుడిగా గెలుపొందిన అంకెం శివకుమార్ మాట్లాడుతూ...నమ్మకంతో తనను గెలిపించిన అడ్వకేట్స్ ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. అనంతరం కోర్టు ఆవరణలో రంగులు పూసుకొని బాన సాంఛ కాల్చి,స్వీట్స్ పంచి విజయోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.



## జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన బీసీ నాయకులు బండారి గంగాధర్..



**శివంపేట,మార్చి27(సూర్యరేఖ)** నర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జి ఆవుల రాజిరెడ్డి జన్మదినం సందర్భంగా బీసీ సంఘం నాయకులు బండారి గంగాధర్ జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మెదక్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్ పర్సన్ చిలుముల సువాసిని రెడ్డి, మెదక్ జిల్లా అధ్యక్షులు రెడ్డిపల్లి ఆంజనేయులు గౌడ్,పిఎసిఎస్ చైర్మన్ చింతల వెంకటరామిరెడ్డి,కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు కొడకంచి సుదర్శన్ గౌడ్,మహిళా సంఘం అధ్యక్షురాలు ముక్తాబాయ్, మాజీ జడ్పిటిసి లక్ష్మీకాంతం,బాసంపల్లి శ్రీనివాస్ గౌడ్,కొడకంచి శ్రీనివాస్ గౌడ్,పిల్లుట్ల నూతన ఆలయ కమిటీ చైర్మన్ పిల్లి శివకుమార్,కోశాధికారి తలారి అశోక్ బిజిఆర్ యువసేన అధ్యక్షులు కుమ్మరి నాగరాజు,పిల్లి మణికంఠ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా చిమ్మాపూర్ ఎల్లమ్మతల్లి వేడుకలు..



**అందోల్,మార్చి 27 (సూర్యరేఖ)** చిమ్నపూరులో ఎల్లమ్మతల్లి చివరి రోజు అటకు భక్తులు భారీగా తరలివచ్చారు.భక్తులు అట పాటలతో భక్తి పరవశంతో కొనసాగిన అట ఆసక్తిగా భక్తులు తిలకించారు.అశేష జానవాహిని భక్తులు భారీ సంఖ్యలో హాజరై వారి బంధువులు వేసిన వేశధారణకు బహుమతులు అందజేశారు.అలాగే అట నేర్పిన పంతులు నల్లంపల్లి విట్టల్, పంతులు,పరమేష్,హార్మోనియం పంతులు,మారుతీ నాటక మండలి సభ్యులకు మాజీ సర్పంచ్ ఫోరమ్ అధ్యక్షులు సతీష్ పాటిల్,రాయికోడ్ మండలం ముదిరాజ్ సంఘ అధ్యక్షులు తంబలి రాజు ఇటికేపల్లి కాంగ్రెస్ పార్టీ నాయకుడు విట్టల్ రెడ్డి,దన్నెట్టి పండరి,లు ఘనంగా సన్మానించారు. అనంతరం అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. ఆట పాటలతో భక్తి పరవశంతో సాగిన ఆటలను భక్తులు చాలా శ్రద్ధగా ఆటను తిలకించారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఎస్సై నారాయణ భారీ బందోబస్తూ ఏర్పాటు చేశారు.సీనియర్ పాత్రికేయులు,ప్రెస్ క్లబ్ అధ్యక్షులు జంగి ఒగ్గు విట్టల్, ప్రతి ఆటకు హాజరై తన అందరిని కలుపుకు పోతు అటకు సహకరించటంతో వివిధ గ్రామాల ప్రజలు భక్తులు వారిని అభినందించారు.ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ ఫోరమ్ అధ్యక్షులు సతీష్ పాటిల్,తాజా మాజీ సర్పంచు రాధికా సతీష్,ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులకు ఘనంగా సన్మానించి ఎల్లమ్మ తల్లి ఫొటోను బహుకరించటం జరిగింది.ఈ ఈ కార్యక్రమంలో నాటక మండలి సభ్యులకు సీనియర్ పాత్రికేయులు ఒగ్గు విట్టల్, సూర్యరేఖ జర్నలిస్ట్ శేఖర్,ఐన్యూస్ రిపోర్టార్ రమేష్,సాక్షి విలేకరి సాయి,ఆర్ఈ 5 విలేకరి యూసుపూర్ ప్రవీణ్,బహుజన సమాజ్ పార్టీ సంగారెడ్డి జిల్లా ఇంచార్జ్ మోహన్,ముదిరాజ్ సంఘం రాయికోడ్ మండలం మండల అధ్యక్షుడు ఇటికెపల్లి రాజు ముదిరాజ్ శాలువాతో ఘనంగా సన్మానం చేశారు.సూర్యరేఖ అందోల్ రిపోర్టార్ శేఖర్ తబలా పంతులు దశరథ్, హార్మోనియం పంతులు ఒగ్గు విట్టల్ కు, ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో పెద్దలు సిరూర్ మల్లప్ప,నాగ్వర్ రామన్న,ఎల్లమ్మతల్లి, నాటక బృందం సభ్యులు,వివిధ గ్రామాల నుంచి వచ్చిన భక్తులు,సభ్యులు రాంరెడ్డి,మొగుళ్ళురెడ్డి, యస్ మల్లన్న,శంకర్ దన్నెట్టి రాములు, చిరంజీవి,మెకానిక్ రాజు,నడిమిదొడ్డి బాబన్న, జంగిపాండు వడ్లశంకర్, గొల్లసురేష్,విట్టల్ రెడ్డి అవుటి అశోక్,పాండు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ఎల్‌బీసీ ప్రమాదానికి మల్లెల తీర్థమే కారణమా

**మహబూబ్ నగర్ :** టన్నెల్ లో ఇరుక్కుపోయిన వారి ఆచూకీ తెలుసుకోవడానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నెలరోజులుగా అనేక ప్రయత్నాలు చేస్తోంది. వివిధ రాష్ట్రాల సేవలను వినియోగించుకుంది. కేంద్ర బలగాలను కూడా రంగంలోకి దింపింది. అయినప్పటికీ ఇప్పటివరకు కేవలం రెండు మృతదేహాలను మాత్రమే వెలికి తీయగలిగింది. కన్వేయర్ బెల్ట్ కు 50 మీటర్ల దూరంలో ఉన్న ఓ మృతదేహాన్ని మంగళవారం గుర్తించారు. అయితే అతనికి సంబంధించి ఇంకా వివరాలు తెలియాల్సి ఉంది.. కన్వేయర్ బెల్ట్ కు 50 మీటర్ల దూరంలో దుర్వాసన వస్తున్న నేపథ్యంలో రెస్క్యూ బృందాలు తవకాలు జరిపాయి. డి 1, డి 2 చోట కాకుండా.. ఇతర ప్రాంతాల్లో తవ్వకాలు జరపగా మృతదేహం ఆనవాళ్లు లభించాయి. గ్యాస్ కట్టర్ల సహాయంతో కన్వేయర్ బెల్ట్ శిధిలాలను తొలగించారు. మృతదేహాన్ని బయటకి వెలికి తీశారు. ఘటన జరిగిన నెలరోజుల అనంతరం రెండో మృతదేహం లభించడం విశేషం. అయితే చనిపోయిన వ్యక్తి ఎవరనేది తెలియాల్సి ఉంది. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం నాగర్ కర్నూల్ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. టన్నెల్ కూలిపోయిన సంఘటన గత నెల 22న జరిగింది. అందులో 8 మంది చిక్కుకున్నారు. వారిని కాపాడేందుకు తెలంగాణ ప్రభుత్వం ఆర్మీ, ఎన్ డి ఆర్ ఎఫ్, ఎస్ టి ఆర్ ఎఫ్, సింగరేణి, ర్యాట్ హోల్ మైనర్స్, కేరళ కెడావర్ డాగ్ స్క్వాడ్ సేవలను వినియోగించుకుంది. ఇక సరిగ్గా 15 రోజుల క్రితం గురుప్రీత్ సింగ్ అనే కార్మికుడి మృత దేహం లభ్యమైంది. అప్పటినుంచి తవ్వకాలు చేపడుతున్నప్పటికీ మొన్నటి వరకు ఎటువంటి పురోగతి లభించలేదు. ఇక సోమవారం లో రెస్క్యూ ఆపరేషన్ పై ముఖ్యమంత్రి రేవంత్



రెడ్డి అధికారులు, మంత్రులతో సమీక్ష నిర్వహించిన సంగతి తెలిసిందే. ఆ సమీక్షలో టన్నెల్ పైకప్పు బలహీనంగా ఉందని.. అది ఏ క్షణమైనా కూలిపోతుందని ముఖ్యమంత్రి దృష్టికి అధికారులు,మంత్రులు తీసుకెళ్లారు. ప్రమాదానికి కారణం శ్రీశైలం ప్రాజెక్టు కాదని.. మల్లెలతీర్థం జలపాతమే కారణమని నీటి రంగ నిపుణులు అంచనా వేస్తున్నారు. మల్లెల తీర్థం జలపాతం నీరు ఊటనీరుగా మారి.. సొరంగం పై కప్పు కూలడానికి కారణమైందని చెబుతున్నారు. దేవాదుల ప్రాజెక్టును చలివాగుండం చేసిన విషయం తెలిసిందే. అలాగే మల్లెల తీర్థం కూడా కూలడానికి కారణమైందని తెలుస్తోంది. నిమిషానికి 3,000 లీటర్ల ఊట వస్తోందని.. ఇక్కడి నుంచి వచ్చే ఊట శ్రీశైలం ప్రాజెక్టు కాదని.. మొదటిదాకా శ్రీశైలం ప్రాజెక్టు వల్లే ఊట వస్తోందని వాదనలు ఉండేవని.. తమ పరిశీలనలో మల్లెల తీర్థం వల్లే ఊట వస్తోందని తేలిందని సాగునీటి రంగ నిపుణులు చెబుతున్నారు.

# ముగ్గురు పిల్లలు ఉన్నా పోటీకి అర్హత

**వరంగల్ :** తెలంగాణ పల్లెల్లో స్థానిక సంస్థల ఎన్నికల హడావుడి మెదలైంది. గ్రామాల్లో ఏ నలుగురు ఓ చూట గూమి కూడినా ఎన్నికల గురించే చర్చించుకుంటున్నారు. సర్పంచ్, ఎంపీటీసీ, జెడ్పీటీసీగా పోటీ చేసేందుకు పలువురు ఆశావాహులు సిద్ధమయ్యారు. నోటిఫికేషన్ ఎప్పుడెప్పుడు వస్తుందా..? అని వారు ఎదురు చూస్తున్నారు. ఓటర్లను ప్రసన్నం చేసుకునేందుకు ప్రచారం కూడా మె?దలుపెట్టారు. కొన్ని గ్రామాల్లో అయితే ప్రత్యేక మేనిఫెస్టోలు, సర్పంచ్ పదవి వేలం పాటలు కూడా నిర్వహిస్తున్నారు. సర్పంచ్, ఎంపీటీసీగా పోటీ చేయాలనుకుంటున్న వారు పల్లెల్లోనే మకాం వేసి ఓటర్లను మచ్చిక చేసుకునేందుకు విశ్వ ప్రయత్నాలు చేస్తున్నారు. గ్రామాల్లో మంచి, చెడులతో సంబంధం లేకుండా ప్రతి కార్యక్రమంలో పాల్గొని ప్రజలతో మమేకమవుతున్నారు. అయితే ప్రస్తుతం ముగ్గురు పిల్లు ఉన్నవారు స్థానిక సంస్థల్లో పోటీ చేయటానికి అవకాశం లేదు. పంచాయతీరాజ్ చట్టం ప్రకారం.. 1995 తర్వాత ముగ్గురు పిల్లలు ఉంటే స్థానిక సంస్థల్లో పోటీ చేసేందుకు అనర్హులు. ఈ నిబంధన చాలా మంది ఆశావాహుల ఆశలపై నీళ్లు చల్లుతోంది. సర్పంచ్, ఎంపీటీసీ, జెడ్పీటీసీగా పోటీ చేయాలనుకుంటున్న నాయకుల కు ఇబ్బందిగా మారుతోంది. ఈ నేపథ్యంలో ముగ్గురు పిల్లలు ఉన్నా.. పంచాయతీ ఎన్నికల్లో పోటీ చేసేందుకు అవకాశం కల్పించడంపై తెలంగాణ ప్రభుత్వం చర్చలు జరుపుతోంది. గ్రామపంచాయతీలను మున్సిపాలిటీలుగా అప్‌గ్రేడ్ చేసేందు కు సైతం ప్రతిపాదనలు పరిశీలిస్తున్నారు. ఈ మేరకు పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధిశాఖ మంత్రి సీతక్క అసెంబ్లీలో కీలక ప్రకటన చేశారు.ముగ్గురు పిల్లలు ఉన్నవారికి పంచాయతీ ఎన్నికల్లో పోటీ చేసే అవకాశంపై ప్రభుత్వం ఆలోచన చేస్తోందని చెప్పారు. ఈ నిబంధనపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఇతర మంత్రులతో చర్చించి నిర్ణయం తీసుకుంటామని బుధవారం అసెంబ్లీలో వెల్లడించారు. శాసనమండలిలో మున్సిపాలిటీ, పంచాయతీరాజ్ చట్ట సవరణ బిల్లును ఆమోదించారు. గ్రామ పంచాయతీలను



మున్సిపాలిటీలుగా మార్చేందుకు కూడా ప్రభుత్వం సిద్ధంగా ఉందని ఈ సందర్భంగా మంత్రి సీతక్క వెల్లడించారు. పట్టణ ప్రణాళిక కోసమే గ్రామాలను విలీనం చేస్తున్నామని చెప్పారు. ప్రజల అభిప్రాయం మేరకు కలెక్టర్లు పంపించిన ప్రతిపాదనల ఆధారంగా గ్రామ పంచాయతీలను మున్సిపాలిటీలుగా మారుస్తున్నామని సీతక్క వెల్లడించారు. పట్టణ ప్రాంతాల్లో విలీనమైన గ్రామ పంచాయతీల్లో ఉపాధి హామీ పథకం గురించి కూడా ఆమె మాట్లాడారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకానికి బదులుగా వేరే పథకం అమలు చేస్తామని చెప్పారు. దీనిపై ప్రభుత్వం ఆలోచిస్తోందని అన్నారు.కాగా, తెలంగాణలో మె?త్తం 540 మండలాల్లోని 12,966 గ్రామాల్లో సర్పంచ్, ఎంపీటీసీ ఎన్నికలు జరగాల్సి ఉంది. 1,14,620 వార్డులకు తెలంగాణ రాష్ట్ర ఎన్నికల సంఘం ఎన్నికలను నిర్వహించనుంది. అందుకు సంబంధించిన జాబితాను పంచాయతీరాజ్ శాఖ ఇప్పటికే ఎస్ఈసీకి సమర్పించింది. గతేడాది ఫిబ్రవరిలో సర్పంచ్‌ల పదవీ కాలం, జులైలో ఎంపీటీసీల పదవీకాలం ముగియగా.. ప్రస్తుతం గ్రామాల్లో ప్రత్యేకాధికారులు పాలనను సాగిస్తున్నారు. స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఖరారు తర్వాత నోటిఫికేషన్ రిలీజ్ అయ్యే ఛాన్సుంది.

# కరీంనగర్‌లో క్షుద్రపూజల కలకలం

**వరంగల్ :** మంత్రాలకు చింతకాయలు రాలవు అని కొందరు అంటారు కదా.. ఎందుకు రాలవో చూస్తామంటున్నారు కొందరు మాయగాళ్లు. ప్రజలను నమ్మించి, మాటల్తో మాయ చేసి ఓం భీమ్ భుష్ అని మంత్రాలు మాత్రం మారడం లేదు. ప్రస్తుతం అంతరిక్షంలో రాకెట్లు దూసుకెళుతున్నాయి. అరచేతిలోనే ప్రపంచాన్ని చూడగలుగుతున్నారు. సాంకేతిక కొత్త పుంతలు తొక్కుతున్నాయి. కానీ ఇలాంటి మూఢ నమ్మకాలు రాజ్యం ఏలుతున్నాయి. చేతబడి, క్షుద్రపూజల పేరుతో జనాలను భయ భ్రాంతులకు గురిచేస్తున్నారు. తాజాగా జనగామ జిల్లాలో క్షుద్ర పూజలు కలకలం రేపాయి. ఏకంగా యువతి లోదుస్తులు క్షుద్ర పూజలలో కనిపించడంతో ప్రజలు ఒక్కసారిగా ఉలిక్కిపడ్డారు.పాలకుర్తి గ్రామ శివారు దర్ధపల్లి వాగులో గుర్తు తెలియని వ్యక్తులు క్షుద్ర పూజలు చేశారు. కోడిని బలిచ్చి, పసుపు, కుంకుమ నిమ్మకాయలతో పూజలు చేసినట్లు అనవాళ్లు ఉన్నాయి. క్షుద్రపూజలు చేసిన స్థలంలో యువతి లోదుస్తులు లభించాయి. యువతికి చేతబడి చేసినట్లుగా స్థానికులు అనుమానిస్తున్నారు.అయితే అర్ధరాత్రి సమయంలో మంత్రాల శబ్దాలు విని కొందరు రైతులు.. ఘటనా స్థలానికి చేరుకున్నట్లు గ్రామస్థులు చెబుతున్నారు. అక్కడ రైతులను చూసి ముగ్గురు వ్యక్తులు పారిపోయినట్లు వారు తెలిపారు. వెంటనే గ్రామస్థులు పోలీసులకు సమాచారం అందించడంతో.. ఘటనా స్థలానికి వెళ్లి పరిశీలించారు. దీని వెనుక ఎవరున్నారు. ఆ ముగ్గులో ఉన్న దుస్తులు ఎవరివి అన్న కోణంలో పరిశీలిస్తున్నారు. ఎవరైనా యువకులు కావాలనే వశీకరణం పేరుతో ఇలాంటి చర్యలకు పాల్పడవచ్చని పోలీసులు అనుమానిస్తున్నారుఎవరు చేశారో ఎందుకు చేశారో తెలీదు. కానీ రోడ్లపై ఇలా భయంకరమైన పద్ధతిలో పూజలు చేయడం గ్రామాల్లో సంచలనంగా మారింది. స్త్రీ ఆకారంలో ముగ్గు వేయడం.. అందులో ఓ యువతి లో దుస్తులు ఉండటం చూసి స్థానికులు



భయాందోళనకు గురవుతున్నారు. ఈ సైకో పూజలు చేస్తుంది ఎవరు? చేయిస్తుంది ఎవరు పట్టుకుని జైల్లో వేస్తే.. వీళ్ల పవర్ ఏంటో తెలుస్తుందని ప్రజలు పోలీసులను కోరుతున్నారు.మంత్రాల శబ్ధం వస్తున్న వైపు నెమ్మెదిగా.. అడుగుల శబ్దం రాకుండా జాగ్రత్తగా వెళ్తున్నారు. ముందుకు వెళ్తున్నా కొద్దీ మంత్రాలు మరింత గట్టిగా వినిపిస్తున్నాయి. స్టెతస్కోప్ అవసరం లేకుండానే.. వాళ్ల గుండె చప్పుడు వాళ్లకే వినిపించేంతగా భయం పెరుగుతోంది. అయినా సరే.. వెనక్కి వెళ్లకుండా ఈ మంత్రాల సంగతేంటో తెలుసుకోవాలని నిర్ణయించుకుని ముందుకే సాగారు. కాస్త దూరం వెళ్లిన తర్వాత ఓ పొలం దగ్గర.. ముగ్గురు వ్యక్తులు కూర్చుకుని కనిపించారు. వాళ్లు అక్కడ ఏం చేస్తున్నారో తెలుసుకునేందుకు కాస్త వేగంగా అడుగులు వేసేసరికి.. ఆ అలజడి విన్న ముగ్గురు రైతులను చూశారు. ఇంకేముంది.. అన్నీ అక్కడే వదిలేసి మెరుపు వేగంతో అక్కడి నుంచి పారిపోయారు. వాళ్లను పట్టుకునేందుకు రైతులు కూడా ప్రయత్నించారు కానీ.. ఫలితం లేకపోయిందిఅప్పటివరకు ఆ ముగ్గురు కూర్చున్న దగ్గరి సన్నివేశం చూసి.. రైతులకు గుండెలు కడుపులోకి జారిపోయాయి. అక్కడ ఆ ముగ్గురు చేసింది.. మీరనుకున్నట్టుగానే క్షుద్రపూజే. అచ్చంగా పొలిమేర సినిమాలో చేసినట్టుగానే.. పసుపు, కుంకుమ, గులాల్‌తో ముగ్గేసి.. అందులో నిమ్మకాయలు పెట్టి, కోడిని కూడా బలిచ్చారు. అవన్నీ చూసి రైతులు భయపడగా.. అక్కడున్న మరో ఐటమ్ చూసి ఆశ్చర్యం కలిగింది. అదే.. అమ్మాయి లోదుస్తులు. అక్కడ క్షుద్రపూజ చేస్తున్నారు అందులో అమ్మాయికి చెందిన లోదుస్తు లు ఉన్నాయంటే.. వాళ్లు ఎవరో యువతి మీద ఈ బ్లాక్ మ్యాజిక్ ప్రయోగిస్తున్నారని రైతులకు అర్థమైంది.గుండెలు గులాబ్ జాములయ్యే ఈ ఘటన.. జనగామ జిల్లాలోని పాలకుర్తి గ్రామ శివారు దర్ధపల్లి వాగులో చోటుచేసుకుంది. ఈ క్షుద్ర పూజల విషయం గ్రామంలో తెలియటంతో.. గ్రామస్తులు తీవ్ర భయాందోళనకు గురవుతున్నారు. అసలు ఆ క్షుద్రపూజలు చేసిన ముగ్గురు వ్యక్తులు ఎవరూ..? వాళ్లు ఏ అమ్మాయి మీద బ్లాక్ మ్యాజిక్ చేశారన్నది.. ఇప్పుడు సర్వత్రా చర్చనీయాంశంగా మారింది.ప్రపంచమంతా విజ్ఞానంతో అంతరిక్షంలోకి వెళుంటే.. మన వాళ్లు మాత్రం ఇప్పటికీ పసుపు, కుంకుము, నిమ్మకాయలు, నల్లకోడి, వెంట్రుకలు అంటూ క్షుద్రపూజలు, బ్లాక్ మ్యాజిక్ అంటూ ఇంకా అర్ధరాత్రులు భయపెట్టే విన్యాసాలు చేస్తూనే ఉన్నారు. వాటిని చూస్తూ జనాలు భయపడుతూనే ఉన్నారు. అందులోనూ.. ఈ తాజా ఘటనలో ఓ అమ్మాయికి చెందిన లోదుస్తులతో క్షుద్రపూజలు చేస్తున్నారంటే.. ఎంతకు దిగజారిపోయారన్నది అర్థం చేసుకోవచ్చు ముగ్గులు, నిమ్మకాయలు వేసి క్షుద్ర పూజలు చేయడం ఇటీవల ఎక్కడ బడితే అక్కడ దర్శనమిస్తున్నాయి. ఇదంతా ఓ పెద్ద మూఢ నమ్మకం అని వివరించనా.. కొంత మంది మాత్రం మూర్ఖంగా వ్యవహరిస్తూ.. ఇలాంటి పూజలు నిర్వహిస్తున్నారు. గుప్త నిధుల కోసం, ప్రత్యర్థులను నాశనం చేయడం కోసం క్షుద్రపూజలకు పాల్పడుతున్నారు కొందరు మూర్ఖులు.

## శ్రీ రేణుక ఎల్లమ్మ గుడి నిర్మాణానికి విరాళం అందజేత..

**టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొత్త కుర్మ శివకుమార్..**




**తుర్కయంజాల్,మార్చి 27(సూర్యరేఖ)** మున్సిపాలిటీ పరిధిలోని ఎస్సీ కాలనీలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీ రేణుక ఎల్లమ్మ గుడి నిర్మాణనికి టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, కొత్తకుర్మ శివకుమార్ తుర్కయంజాల్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు కొత్త కుర్మా మంగమ్మ, శివకుమార్ గురువారం గుడి నిర్మాణానికి విరాళం రూ.3.60 లక్షలు అందించారు.కొత్త కుర్మా శివకుమార్ మాట్లాడుతూ....మున్సిపాలిటీ ప్రజలందరూ ఆయురారోగ్యాలతో మంచిగా ఉండాలని శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి ఆశీస్సులు అందరిపై ఉండాలని ఆయన కోరారు.గుడి నిర్మాణానికి. ఎవరైనా దాతలు ఉంటే,ముందుకు వచ్చి ఈ ఆలయ నిర్మాణానికి సహకరించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, చెక్క మల్లయ్య,మైలారం బాబు,చెక్క బాల నరసింహ,చెక్క దయానంద్, బడవల్ల సుధాకర్,చెక్క కుమార్, మేతరి స్వామి,సేవాదళ్ వైస్ ప్రెసిడెంట్ మంకాల దాసు,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## మహనీయుల జయంతి ఘనంగా నిర్వహించాలి..

**ఉత్సవాల బ్రోచర్ ఆవిష్కరణ..**
**ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్**





**రాజేంద్రనగర్,మార్చి 27** రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలో ఏప్రిల్ 5,14వ తేదీలలో నిర్వహించే బాబు జగ్జీవన్ రామ్,డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలని ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్ ఉత్సవాల కమిటీ సభ్యులకు సూచించారు.గురువారం మైలార్ దేవ్ పల్లిలోని ఎమ్మెల్యే నివాసంలో మహనీయుల జయంతి ఉత్సవాలకు సంబంధించిన ఆహ్వాన ప్రతులను ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు ప్రభుత్వం తరపున చేసే అన్ని ఏర్పాట్లు జరిగే విధంగా చూస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో జయంతి ఉత్సవాల వ్యవస్థపాక అధ్యక్షులు పోయిల జీవన్ దాస్,ఎమ్ ఆర్ పిఎస్ జాతీయ నాయకులు వనం నర్సింహా మాదిగ,మాజీ కౌన్సిలర్ కోరని దయానంద్,వర్రి లలిత్ తులసిరామ్,మాజీ అధ్యక్షులు గోల్కొండ రాజ్ కుమార్,పంభాల రాజు, పలుగుచెరువు మహేష్,మంగళారం శ్రీనివాస్,దాసరి రమేష్,రగడంపల్లి శ్రావణ్,జాన్ పాల్,కె. చెన్నయ్య,గడ్డం సామెల్,నత్తి ధనుంజయ,గౌడుగు సంజీవ,ఆదిరాల రవి,జోగి శ్రీనివాస్, ఎడ్లకాడి చంద్ర శేఖర్,అసునూరి బాబురావు,గోల్కొండ యాదయ్య, బర్ల సుమన్,సికెందర్,పి.ప్రవీణ్ కుమార్, వెంకటరమణ,కవ్వగూడెం జనార్దన్, గౌతమ్,రమేష్, సురేష్,నర్సింగ్ రావు,మన్నె శేఖర్,ప్రసాద్, సంతోష్, నాగని ఆనంద్,విజయ్,శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

## 300 సాధ్యమే..

## లక్నో బ్యాటింగ్ ఆర్డర్ కూడా ప్రమాదకరమైందే

ఇండియన్ ప్రీమియర్ లీగ్ 2025లో తమ ఆరంభ మ్యాచ్‌లోనే సన్‌రైజర్స్ హైదరాబాద్ అదరగొట్టింది. విధ్వంసకర బ్యాటింగ్‌కు మారుపేరుగా మారిన ఈ జట్టు.. రాజస్తాన్ రాయల్స్‌పై 286 పరుగుల స్కోరు నమోదు చేసింది. ఇక తదుపరి మ్యాచ్‌లో భాగంగా గురువారం లక్నో సూపర్ జెయింట్స్‌తో రైజర్స్ తలపడనుంది. ఈ నేపథ్యంలో సొంతమైదానం ఉప్పల్ చెలరేగి ఆడే సన్‌రైజర్స్.. 300 పరుగుల మార్కును అందుకుంటుందా? అనే చర్చ జరుగుతోంది. ఈ విషయంపై సన్‌రైజర్స్ ఫాస్ట్ బౌలింగ్ కోచ్ జేమ్స్ ఫ్రాంక్లిన్ స్పందించాడు.


**300 సాధ్యమే..**

"ఇలా జరగదని.. నేను ఎన్నటికీ చెప్పను. ఈ సీజన్‌లో ఇప్పటికే రెండు మ్యాచ్‌లలో 230, 240 స్కోర్లు దాటాయి. కాబట్టి తాజా ఎడిషన్‌లో 300 పరుగుల మార్కు దాటినా ఆశ్చర్యపోనక్కర్లేదు. మా జట్టు ఈ స్కోరుకు దగ్గరగా వచ్చింది. కాబట్టి.. 300 స్కోరు అనే మాటను కొట్టిపారేయలేం" అని రైజర్స్- లక్నో మ్యాచ్‌కు ముందు ఫ్రాంక్లిన్ తన అభిప్రాయాన్ని వెల్లడించాడు.

**లక్నో బ్యాటింగ్ ఆర్డర్ కూడా ప్రమాదకరమైందే**

అదే విధంగా లక్నో సూపర్ జెయింట్స్ బ్యాటింగ్ ఆర్డర్ గురించి ప్రస్తావన రాగా... "ఎల్ఎస్‌జీ బ్యాటింగ్ విభాగం ప్రమాదకరమైనది.

# ఈ చిట్కాలను పాటిస్తే మీ కళ్లకు ఢోకా ఉండదు.. కంటి చూపు మెరుగు పడుతుంది..!



మనం ఆరోగ్యంగా ఉండాలంటే అన్ని రకాల పోషకాలు కలిగిన ఆహారాలను తీసుకోవాలి. అప్పుడే ఎలాంటి పోషకాహార లోపం రాకుండా ఉంటుంది. అన్ని అవయవాలు సక్రమంగా పనిచేస్తాయి. కానీ నేటి డిజిటల్ యుగంలో చాలా మంది కంటి చూపు సమస్య బారిన పడుతున్నారు. చిన్న వయస్సులో ఉన్నవారు కూడా కళ్లద్దాలను వాడుతున్నారు. పోషకాహార లోపం వల్లే ఈ సమస్య వస్తుందని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. కనుక కంటి చూపును మెరుగు పరిచే పోషకాహారాలను తినాల్సి ఉంటుంది. వాటిల్లో బ్రొకలి మొదటి స్థానంలో ఉంటుందని చెప్పవచ్చు. అలాగే కాలిఫ్లవర్, జామ పండ్లు, ఉసిరికాయలు, క్యారెట్లు వంటి ఆహారాల్లోనూ పోషకాలు అధికంగా ఉంటాయి. ఈ ఆహారాల్లో విటమిన్లు ఎ, సి, కెరోటిన్, లుటీన్ అనే పోషకాలు ఉంటాయి. ఇవి కంటి చూపును మెరుగు పరుస్తాయి. డిజిటల్ తెరలను చూడడంతోపాటు రోజంతా బయట ఎండలో తిరిగే వారి కళ్లు త్వరగా పొడిబారి పోతుంటాయి. దీంతో కళ్లు ఎరుపెక్కి దురదలు వస్తాయి. కళ్లు మంటలుగా కూడా ఉంటాయి. అలాంటి వారు కళ్లతో వస్తువులను సరిగ్గా చూసేందుకు కూడా కొన్ని సార్లు ఇబ్బంది పడుతుంటారు. అయితే ఈ సమస్యలు ఉన్నవారు నీళ్లను అధికంగా తాగాలి. రోజుకు కనీసం 6 నుంచి 8 గ్లాసుల నీళ్లను తాగితే శరీరంలోని ద్రవాలు సమతుల్యంలో ఉంటాయి. దీంతో కళ్లు పొడిబారకుండా చూసుకోవచ్చు. ఇక చాలా మంది నిత్యం ఏసీల్లో గడుపుతుంటారు. ఆఫీసుల్లో పనిచేస్తుంటారు కనుక ఏసీల్లో ఉంటారు. దీంతో అక్కడి వాతావరణం పొడిగా మారుతుంది. దీని వల్ల కూడా కళ్లు పొడిబారుతాయి. కనుక ఏసీల్లో ఎక్కువగా గడిపే వారు ఆ సమయాన్ని కాస్త తగ్గించుకుంటే మంచిది. లేదంటే దీర్ఘకాలికంగా కంటి చూపు విషయంలో సమస్యలు వచ్చే అవకాశాలు ఉంటాయి.

**ఏసీల్లో ఉండేవారు..**

అయితే ఏసీల్లో కచ్చితంగా ఉండాల్సిందే అనుకునే వారు రూమ్‌లో హ్యూమిడిఫైర్‌ను పెట్టుకోవాలి. ఇది వాతావరణంలో తేమను అలాగే ఉంచుతుంది. దీంతో కళ్లపై ప్రభావం పడదు. కళ్లు పొడిబారకుండా ఉంటాయి. ఇక కొందరు కళ్లు దురదగా ఉంటే తరచూ నలుపుతుంటారు. దీని వల్ల కళ్లపై తీవ్ర ప్రభావం పడుతుంది. ఇలాంటి సమస్య ఉన్నవారు తమకు సమీపంలో ఉన్న కళ్ల డాక్టర్‌ను సంప్రదించాలి. దీంతో వారు కళ్ల డ్రాప్స్ ఇస్తారు. వాటిని వాడితే ఈ సమస్య నుంచి బయట పడవచ్చు. అంతేకానీ కళ్లను నలపకూడదు. అలాగే దుమ్ము, ధూళి వాతావరణంలో ఉండే వారు, ద్విచక్ర వాహనాలపై ఎక్కువగా తిరిగే వారు కచ్చితంగా కళ్లకు రక్షణగా గ్లాసెస్‌ను ధరించాలి. వాహనాలపై వెళితే హెల్మెట్ ధరించాలి. దీని వల్ల కళ్లు కూడా సురక్షితంగా ఉంటాయి.

**20- 20-20 రూల్ పాటించాలి..**

మీరు రోజూ కంప్యూటర్లు, ఫోన్లను ఎక్కువగా వాడేవారు అయితే వాటి వాడకాన్ని వీలైనంత వరకు తగ్గించాలి. ఇలా చేస్తే కళ్లపై పడే అధిక భారం, ఒత్తిడి తగ్గుతాయి. కళ్లు రిలాక్స్ అవుతాయి. అలాగే కంప్యూటర్లపై ఎక్కువగా పనిచేసేవారు అదే పనిగా తెరను చూడకూడదు. 20 నిమిషాలకు ఒకసారి 20 సెకన్ల పాటు 20 అడుగుల దూరంలో ఉన్న ఏదైనా వస్తువును చూడాలి. ఇలా 20-20-20 రూల్‌ను పాటించాలి. దీంతో కళ్లు సురక్షితంగా ఉంటాయి. కంటి చూపు సమస్యలు రావు. ఇలా పలు సూచనలను పాటించడం వల్ల మీ కళ్లు ఎల్లప్పుడూ ఆరోగ్యంగా ఉంటాయి. అలాగే కంటి చూపు సమస్యలు తలెత్తవు.

# శనగలు, బెల్లం కలిపి తింటే శరీరంలో ఏం జరుగుతుందంటే



శనగలు బెల్లం.. కలిపి తింటే ఏమౌతుందో తెలియకుండానే మనం తరచూ తింటూనే ఉంటాం.. కానీ, ఇలాంటి ఫుడ్ కాంబినేషన్‌లో అద్భుతమైన ఆరోగ్య ప్రయోజనాలు దాగివున్నాయని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. వేయించిన శనగలు, బెల్లం కలిపి తినటం వల్ల శరీరానికి కావాల్సిన పోషక విలువ ఎన్ని ఉన్నాయో తెలిస్తే నిజంగా ఆశ్చర్యపోతారు. ప్రతి ఇంట్లోనూ బెల్లం, శనగలు తప్పనిసరిగా ఉండే ఆహార పదార్థాలు. బెల్లం, శనగలను కలిపినపుడు అది విటమిన్లు, ఖనిజాలతో నిండిన మంచి పౌష్టికాహారం అవుతుంది. వేయించిన శనగల్లో ప్రోటీన్స్ పుష్కలంగా ఉంటాయి. బెల్లం యాంటీ యాక్సిడెంట్లతో నిండి ఉంటుంది. బెల్లంలో జింక్, సెలీనియంలు ఎక్కువగా ఉంటాయి. వేయించిన శనగలు విటమిన్ బి6, విటమిన్ సి, ఫోలేట్, నియాసిన్, థియామిన్, రిబోఫ్లేవిన్, మాంగనీస్, ఐరన్ ఇలా ఎన్నో విటమిన్స్ ఉంటాయి. రక్తహీనత లేదా కడుపు సంబంధిత సమస్యలతో బాధపడుతున్న వారిని శనగలు, బెల్లం కలిపి తినాలని నిపుణులు చెబుతున్నారు. పప్పులో ఫైబర్ పుష్కలంగా ఉన్నప్పటికీ, ఇందులో పోషకాలు పుష్కలంగా ఉంటాయి. రెండింటినీ కలిపి తినడం మంచిది. ఇది శరీరంలోని ప్రతి బలహీనతను తొలగిస్తుంది. జీవక్రియను మెరుగుపరుస్తుంది. బెల్లం, వేయించిన శనగలు రెండూ జింక్‌తో నిండి ఉంటాయి, ఇది శరీరంలో 300 ఎంజైమ్‌లను యాక్టివేట్ చేస్తుంది. ఇది రోగనిరోధక శక్తిని పెంచుతుంది. శ్వాస సంబంధిత సమస్యలతో బాధపడేవారికి ఈ రెండు కలిపి తింటే మంచిది. వారు పడుకునే ముందు రాత్రి కొంచెం వేపిన శనగలు, బెల్లంలను పాలతో కలిపి తీసుకోవాలి. ఇది మీ ఊపిరితిత్తులను శుభ్రం చేయడానికి మరియు కాలుష్య సంబంధిత వ్యాధుల నుండి త్వరగా కోలుకోవడానికి సహాయపడుతుంది. బెల్లంలోని ఐరన్, శనగల్లోని ప్రోటీన్, రుతుస్రావం సమయంలో స్త్రీ రక్తం కోల్పోడానికి, తమను తాము తిరిగి శక్తివంతం చేసుకోవడానికి ఈ పోషకాలు రెండూ ముఖ్యమైనవి. దీనిలో ఉన్న పొటాషియం వాళ్ళ స్ట్రోక్, గుండెపోటు వంటి కార్డియాక్ సిస్టమ్ కు సంబంధించిన సమస్యలు రాకుండా సాయపడుతుంది. బరువు తగ్గాలనుకునే వారికి ఈ ఫుడ్ బెస్ట్ ఆప్షన్. బెల్లం,శనగలు కలిపి తినడం వల్ల మీ జీవక్రియను పెంచుతుంది. ఉబకాయంతో బాధపడేవారిలో బరువు తగ్గడానికి సాయపడుతుంది.

# నిద్రలో గురక పెడుతున్నారా..? ఈ చిట్కాలతో చెక్ పెట్టేయండి!



గురక చాలా సాధారణమైన సమస్య. ఇది బాధితున్నే కాకుండా ఇతరుల్ని కూడా ఇబ్బంది పెట్టే సమస్య. నిద్రలో గాలి పీల్చుకొంటున్నప్పుడు కొండనాలుకతో పాటు అంగిటిలోని మెత్తని భాగం కూడా అధిక ప్రకంపనలకు లోనైనప్పుడు గురక వస్తుంది. కొందరిలో ఇవి గాలి మార్గాలను పూర్తిగా లేదా అసంపూర్తిగా మూసివేసి నిద్రలేమికి కారణం అవుతుంది. గురకను చాలామంది పట్టించుకోరు. చూసేందుకు సాధారణంగా కనిపించే సమస్యే అయినా.. పక్కనున్న వారిని తీవ్రంగా ఇబ్బందులకు గురి చేస్తుంది. దాంతో వారంతా నిద్రపోయేందుకు ఇబ్బందిపడుతుంటారు. కానీ, వాస్తవానికి గురక అనేది తీవ్రమైన వైద్య సమస్య. ఇది అబ్‌స్ట్రక్టివ్ స్లీప్ అప్నియాకు సంకేతమని వైద్య నిపుణులు పేర్కొంటున్నారు. చాలా సందర్భాల్లో ఈ సమస్య అకాల మరణాలకు దారి తీస్తుంది. అమెరికన్ అకాడమీ ఆఫ్ స్లీప్ మెడిసిన్ ప్రకారం.. అబ్ స్ట్రక్టివ్ స్లీప్ అప్నియా హైబీపీ, గుండెజబ్బులు, స్ట్రోక్, టైప్-2 డయాబెటిస్, డిప్రెషన్‌తో పాటు ముందస్తు మరణాలకు దారి తీస్తుంది.
%ఔవఎవీణ% ప్రకారం.. ఎవరైనా పగటిపూట అధికంగా నిద్రపోయినా.. తరుచుగా లేదంటే.. భారీగా గురకపెడుతున్నట్లుగా గుర్తిస్తే.. వైద్య సహాయం అవసరం. ఎందుకంటే ఈ దశ గురక మిమ్మల్ని ప్రాణాంతక వ్యాధుల ప్రమాదంలో పడేస్తుంది. గురకను నివారించేందుకు పలు చిట్కాలున్నాయి. వీటితో సమస్యను నివారించుకోవచ్చు. వెనుకకు తిరిగి పడుకోవడం వల్ల నాలుక, గొంతులోని ఇతర కణజాలాల ద్వారా వాయుమార్గం అడ్డుకుంటుంది. కాబట్టి, పక్కకి తిరిగి పడుకోవడానికి ప్రయత్నించండి. ఇది శ్వాస ప్రక్రియను సులభతరం చేస్తుంది. ఫలితంగా గురక తగ్గుతుంది. రాత్రి పడుకునే ముందు భారీ భోజనం తినడం.. మద్యం సేవించడం వల్ల గొంతు కండరాలు సడలించబడతాయి. ఇది కూడా గురకకు కారణమవుతుంది. కాబట్టి నిద్రపోవడానికి కనీసం 3 గంటల ముందు భోజనం పూర్తి చేసుకోవడం మంచిది. ఇక మద్యానికి దూరంగా ఉండడం ఇంకా బెటర్. ఇక ధూమపానం గొంతు, శ్వాసనాళంలో వాపునకు కారణమవుతుంది. దాంతో గురకకు కారణమవుతుంది. అలాంటి పరిస్థితిలో.. ధూమపానం మానేయడం వల్ల గురక సమస్య తగ్గడమే కాకుండా మీ ఆరోగ్యానికి కూడా చాలా ప్రయోజనకరంగా ఉంటుంది. అధిక బరువు ఉన్నవారు కూడా గురక పెట్టే అవకాశం ఉంది. అలాంటి పరిస్థితిలో బరువు తగ్గడం వల్ల వాయుమార్గాలపై కొవ్వు ఒత్తిడి తగ్గుతుంది. శ్వాస తీసుకోవడం సులభం అవుతుంది.

# ప్రోటీన్ లోపంవల్ల తలెత్తే 6 అనారోగ్య సమస్యలు?




శరీరంలో సరైన మొత్తంలో ప్రోటీన్ చాలా అవసరం. అయితే, చాలా మంది ఆహారం ద్వారా తమ శరీరానికి కావాల్సినంత రోజువారీ ప్రోటీన్ ను పొందలేకపోతున్నారు. దీని కారణంగా, శరీరంలో అనేక రకాల సమస్యలు సంభవిస్తాయి. ఆరోగ్యకరమైన కండరాలు, కణాల కోసం ప్రోటీన్ ఎంతగానో ఉపయోగపడుతుంది. దీని లోపం వల్ల ఎలాంటి అనారోగ్య సమస్యలు వస్తాయనేది ఇప్పుడు తెలుసుకుందాం..
ఆరోగ్యంగా ఉండటానికి, ప్రతిరోజూ సరైన మొత్తంలో ప్రోటీన్ తీసుకోవడం చాలా ముఖ్యం.

**ప్రోటీన్ లోపం వల్ల కండరాలు బలహీనపడతాయి..**

అనేక జంతు, మొక్కల ఆధారిత ఉత్పత్తులు ప్రోటీన్ అద్భుతమైన వనరులు.
ప్రోటీన్ మన శరీరానికి అవసరమైన పోషకం, ఇది కండరాలు, ఎముకలు, చర్మం, జుట్టు, కణాల నిర్మాణంలో ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది. ఇది ఎంజైములు, హార్మోన్లు ఇతర శరీర విధులకు కూడా ఎంతో అవసరం. ప్రోటీన్ లోపం వల్ల శరీరంలో అనేక సమస్యలు వస్తాయి. అందువల్ల, ప్రతిరోజూ మీ ఆహారంలో సరైన మొత్తంలో ప్రోటీన్‌ను చేర్చుకోవాలి. తగినంత ప్రోటీన్ పొందలేక పోతే ప్రోటీన్ లోపం ఏర్పడుతుంది. తద్వారా పలురకాల అనారోగ్య సమస్యలను కలిగిస్తుంది.

**కండరాల బలహీనత, నొప్పి..**

కండరాలను నిర్మించడానికి, మరమ్మత్తు చేయడానికి ప్రోటీన్ చాలా అవసరం. దీని లోపం వల్ల కండరాలు బలహీనంగా మారతాయి, ఇది శారీరక అలసట, నొప్పి వంటి సమస్యలను కలిగిస్తుంది. తరచుగా అనారోగ్యానికి గురికావడం

రోగనిరోధక శక్తిని బలోపేతం చేయడానికి ప్రోటీన్ సహాయపడుతుంది. దాని లోపం కారణంగా, శరీరంలో వ్యాధులతో పోరాడే సామర్థ్యం బలహీనపడుతుంది, దీని కారణంగా మళ్లీ మళ్లీ అనారోగ్యానికి గురవ్వాల్సివస్తుంది.


**జుట్టు రాలడం,చర్మ సమస్యలు..**

ప్రోటీన్ లోపం వల్ల జుట్టు రాలడం, పొడిబారడం, బలహీనమైన గోర్లు సర్వసాధారణం. చర్మంపై దద్దుర్లు, వాపు , గాయం మానడంలో ఆలస్యం కూడా దాని లక్షణాలు కావచ్చు.



# యాక్షన్ థ్రిల్లర్‌గా మమ్ముట్టి 'బజూక' ట్రైలర్

మలయాళ మెగాస్టార్ మమ్ముట్టి చాలా రోజుల తర్వాత మళ్లీ కొత్త సినిమాతో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నాడు. ఆయన ప్రధాన పాత్రల్లో నటిస్తున్న తాజా చిత్రం 'బజూక' ఈ సినిమాకు దీనో డెన్నిస్ దర్శకత్వం వహిస్తుండగా.. థియేటర్ ఆఫ్ డ్రీమ్స్, వై నాట్ స్టూడియోస్ బ్యానర్లపై డేవిన్ కురియకోస్, జిను వి అబ్రహం, విక్రమ్ మెహ్రా, సిద్ధార్థ్ ఆనంద్ కుమార్ సంయుక్తంగా నిర్మిస్తున్నారు. గౌతమ్ వాసుదేవ్ మీనన్ ఇందులో కీలక పాత్రల్లో నటిస్తున్నాడు. యాక్షన్ థ్రిల్లర్‌గా రాబోతున్న ఈ చిత్రం ఏప్రిల్ 10న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సందర్భంగా మూవీ నుంచి ట్రైలర్‌ను విడుదల చేశారు మేకర్స్. ట్రైలర్‌ను చూస్తే ఇది సీరియల్ కిల్లర్‌ను ఛేధించే కథాంశంతో రాబోతున్నట్లు తెలుస్తుంది. ట్రైలర్‌లో మమ్ముట్టి స్టైలిష్ లుక్‌లో, తీవ్రమైన యాక్షన్ సన్నివేశాలతో కనిపించారు.





# వ్యాపారవేత్త కూతురితో ప్రభాస్ పెళ్లి?

టాలీవుడ్ యంగ్ రెబల్ స్టార్ పెళ్లి గురించి ఎప్పటి నుంచో చర్చ నడుస్తోంది. ఇప్పటికే ప్రభాస్ పెళ్లి గురించి చాలాసార్లు వార్తలొచ్చాయి. కానీ అవన్నీ కేవలం రూమర్స్‌గానే మిగిలిపోయాయి. కొన్ని నెలల గ్యాప్ తర్వాత మళ్లీ ప్రభాస్ పెళ్లి గురించి మొదలైంది. త్వరలోనే ఆయన ఓ ఇంటివాడు కాబోతున్నారని నెట్టింట తెగ వైరలవుతోంది. అంతేకాదు రెబల్ స్టార్ పెద్దమ్మ శ్యామలా దేవి అప్పుడే పెళ్లి పనులతో బిజీగా ఉన్నారని టాక్ వినిపిస్తోంది. దీంతో ప్రభాస్ అన్న పెళ్లి కోసం ఎంతోమంది ఫ్యాన్స్ ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. అయితే మరోసారి ప్రభాస్ పెళ్లి వార్తల నేపథ్యంలో తాజాగా ఆయన టీమ్ స్పందించింది. ప్రభాస్ మ్యారేజ్ గురించి వస్తున్న వార్తలన్నీ అవాస్తవాలేనని కొట్టి పారేశారు. ఓ బిజినెస్‌మెన్ కుమార్తెను పెళ్లి చేసుకోబోతున్నారంటూ వస్తున్న వార్తల్లో ఎలాంటి నిజం లేదని స్పష్టం చేశారు. ఈ వార్తలపై ఆయన టీమ్‌ను సంప్రదించగా.. ఎలాంటి ఊహగానాలు నమ్మవద్దని రెబల్ స్టార్ అభిమానులకు సూచించారు. గతంలో ప్రభాస్ పెళ్లి గురించిన వచ్చిన రూమర్స్ అందరి దృష్టిని ఆకర్షించాయి. అతను తన బాహుబలి నటి అనుష్క శెట్టితో రిలేషన్‌షిప్‌లో ఉన్నాడని చాలాసార్లు రూమర్స్ వినిపించాయి. ఆ తర్వాత ఈ వార్తలను నటీనటులిద్దరూ ఖండించారు. తాము మంచి స్నేహితులమని క్లారిటీ ఇచ్చారు. ఇక సినిమాల విషయానికొస్తే ప్రభాస్ ప్రస్తుతం దర్శకుడు మారుతీ దర్శకత్వంలో ది రాజా సాబ్ సినిమా చేస్తున్నాడు. ఈ సినిమా ఏప్రిల్ 10న థియేటర్లలో విడుదల కావాల్సి ఉండగా.. వాయిదా పడింది. ఆ తర్వాత దర్శకుడు హను రాఘవపూడి డైరెక్షన్‌లో ఫౌజీ, సందీప్ రెడ్డి వంగాతో స్పిరిట్, నాగ్ అశ్విన్ దర్శకత్వంలో కల్కి - 2, ప్రశాంత్ నీల్‌తో సలార్ 2: శౌర్యంగ పర్వం సినిమాలను చేయనున్నారు.ఖ



# లారెన్స్ బిష్ణోయ్ గ్యాంగ్ వార్నింగ్స్‌పై 'సల్మాన్ ఖాన్' రియాక్షన్

తనకు వస్తున్న హత్య బెదిరింపుల గురించి బాలీవుడ్ సూపర్ స్టార్ సల్మాన్ ఖాన్ స్పందించారు. తను నటించిన కొత్త సినిమా సికిందర్ ప్రమోషన్స్‌లో భాగంగా ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. కొంత కాలంగా లారెన్స్ బిష్ణోయ్ గ్యాంగ్ నుంచి చంపేస్తామని సల్మాన్‌కు బెదిరింపులు వస్తున్న విషయం తెలిసిందే. ఆయన ఇంటి ముందు వారు కాల్పులు కూడా జరిపారు. ఎదోరోజు ఆయనపై తప్పకుండా పగ తీర్చుకుంటామని వారు గట్టిగానే హెచ్చిరించారు. అయితే, తాజాగా ఈ బెదిరింపులపై సల్మాన్ స్పందించారు. సినిమా షూటింగ్స్ వల్ల ఎప్పుడూ కూడా సల్మాన్ చాలా ప్రయాణాలు చేస్తుంటారు. ఈ క్రమంలో ఆయనకు ప్రభుత్వం కూడా గట్టిగానే భద్రత కల్పించింది. లారెన్స్ బిష్ణోయ్ గ్యాంగ్ హెచ్చరికలపై ఆయన ఇలా స్పందించారు. 'నేను ఎక్కువగా దేవుడిని నమ్ముతాను. నా జీవితం ఆయన చేతుల్లోనే ఉంది. ఆయుష్షు ఎంత వరకు ఆ దేవుడు ఇచ్చాడో అంత వరకు మాత్రమే జీవిస్తాను. ఇదంతా దేవుడి ఇష్టం. గట్టి భద్రత కల్పించారు. ఒక్కోసారి ఇది కూడా పెను సవాలుగా అనిపిస్తుంది. ఏదేమైనా ఆందోళనగా ఉన్నప్పటికీ మన చేతిలో ఏమీ ఉండదు.' అని ఆయన అన్నారు. సల్మాన్ ఖాన్ ప్రధాన పాత్రలో సికిందర్ చిత్రాన్ని దర్శకుడు ఏఆర్ మురుగదాస్ తెరకెక్కించారు. రష్మిక మందన్న హీరోయిన్‌గా నటించింది. రంజాన్, ఉగాది సందర్భంగా మార్చి 30న థియేటర్స్‌లోకి రానుంది. 2023లో విడుదలైన 'టైగర్ 3' తర్వాత సల్మాన్ నటించిన సినిమా ఇదే కావడంతో ఆయన ఫ్యాన్స్ సికిందర్ కోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. లారెన్స్ బిష్ణోయ్ గ్యాంగ్ నుంచి బెదిరింపులు వస్తోన్న తరుణంలో సికిందర్ పబ్లిక్ ఈవెంట్స్‌లలో ఆయన పాల్గొనడం లేదు.

Ediited Printed & Published Mekkonda Premraj on behalf MPR publications and Printed RNI NO:TELTEL/ 2023/89546 Cell No.9397303326,